నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | గురువారం 26-12-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 129 | పేజీలు: 8 | వెల: రూ.1/-

అయోధ్యపై ఉగ్రవాద దాడికి కుట్ర!

– భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు

న్యూఢిల్లీ, డిసెంబర్25(ఆర్ఎన్ఎ) : నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ భారీ కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు చెప్తున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యపై భారీ ఉగ్రవాద దాడి చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం జైషే మహ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజహర్ పంపిన సందేశాలను అడ్డుకుని, పరిశీలించినపుడు దారుణమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. టెలిగ్రామ్ యాప్ ద్వారా ప్రసారమైన ఈ సందేశాలను నిఘా వర్గాలు పరిశీలించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఈ ఉగ్రవాద సంస్థ శ్రీరాముని జన్మభూమి అయిన అయోధ్యలో భీకర దాడులకు పన్నాగం పన్నుతున్నట్లు తెలుస్తోందని నిఘా వర్గాలు చెప్తున్నాయి. జైషే మహ్మద్ సహా ఉగ్రవాద సంస్థలు తమ ఉగ్రవాదులు, మద్దతుదారులకు సమాచారం ఇచ్చేందుకు, వారి నుంచి సమాచారం పొందేందుకు టెలిగ్రామ్ యాప్‌ను ఉపయోగిస్తాయి. అయోధ్యపై దాడికి కుట్ర జరుగుతోందనే సమాచారాన్ని నిఘా సంస్థలు సంబంధిత భద్రతా సంస్థలకు అందజేశాయి. అయోధ్యలో భద్రతను మరింత పెంచారు. భద్రతా సంస్థలు ఇప్పటికే రంగంలోకి దిగి, భారత దేశంలో జైషే మహ్మద్ నెట్‌వర్క్‌ను సునిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

అటల్ భూజల్ పథకాన్ని ప్రారంభించిన మోదీ

న్యూఢిల్లీలో అటల్ భూజల్ పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.. చిత్రంలో జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 25: భూగర్భ జలాలను పెంచేందుకు కేంద్రం కొత్త పథకాన్ని మొదలుపెట్టింది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు మీద అటల్ భూజల్ పథకాన్ని ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టును ఆయన దేశానికి అంకితం చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భూజల్ పథకం ద్వారా దేశంలో భూగర్భ జలాలను పెంచనున్నట్లు తెలిపారు. దీని కోసం సుమారు 6వేల కోట్లు ఖర్చుచేయనున్నారు. మాజీ ప్రధాని అటల్‌జీ 95వ బర్త్‌డే సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. దేశంలో భూగర్భ జలాల వల్ల సుమారు 65 శాతం వ్యవసాయం జరుగుతున్నట్లు మోదీ చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి లడాక్‌కు ఆ తర్వాత జమ్మూకశ్మీర్‌కు కనెక్ట్ చేసే రోహతంగ్ టన్నెల్‌ను అటల్ టన్నెల్‌గా పిలుస్తారు. 2020 నుంచి 2025 మధ్య కాలంలో భూజల్ పథకాన్ని అమలు చేయనున్నారు. గుజరాత్, హర్యానా, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, యూపీల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును చేపడుతారు. ఈ రాష్ట్రాల్లోని 78 జిల్లాల్లో ఉన్న 8350 గ్రామ పంచాయతీలకు స్కీమ్ వర్తిస్తుంది.

శబరిమలకు పోటెత్తిన అయ్యప్ప భక్తులు

తిరువనంతపురం,డిసెంబర్25 (ఆర్ఎన్ఎ): శబరిమల ఆలయానికి అయ్యప్ప భక్తులు పోటెత్తారు. వరుసగా భక్తులు తరలి రావడంతో దర్శనానికి గంటలతరబడి సమయం పడుతోంది. 26న సూర్యగ్రహణం, 27న మండల పూజ ముగుస్తుండడంతో శబరిమలకు భక్తుల రద్దీ పెరిగింది. అయ్యప్ప భక్తులు భారీగా తరలివస్తుండడంతో ఎరుమేలి నుంచి పంబాకు వెళ్లే మార్గంలో వాహనాల రద్దీ అధికమైంది. 55 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు 13 నుంచి 14 గంటల సమయం పడుతుంది. సన్నిధానం వద్ద భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఇక శబరిమల యాత్రకు వెళ్లిన 19 మంది అయ్యప్ప భక్తులు గుండెపోటుతో మరణించారు. పంబా వద్ద 15 మంది మృతి చెందగా, మరో నలుగురు కొట్టాయం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ట్రావెన్‌కోర్ బోర్డు ప్రకటించింది

ముందు మీ పార్టీలోఉన్న.. బీసీ నేతలకు విలువివ్వండి

- కాంగ్రెస్‌వి చిల్లర రాజకీయాలు..
- ఎన్నికల ముందే కాంగ్రెస్ ఓటమిని ఒప్పుకుంది

– మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, డిసెంబర్25(ఆంఎన్ఎ) : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యలపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. ముందు కాంగ్రెస్‌లోని బీసీ నేతలకు విలువివ్వడం నేర్చుకోవాలని కౌంటర్ ఇచ్చారు. బుధవారం తలసాని ఓ టీవీ ఛానెల్‌తో మాట్లాడారు.. మునిసిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందన్న కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. బీసీలకు అన్యాయం చేస్తోంది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. ముందు మీ పార్టీలోని బీసీ నాయకులకు విలువ ఇవ్వండని ఉత్తమ్‌ని ఉద్దేశించి తలసాని పేర్కొన్నారు. ఇప్పటికే బీసీలకు అన్యాయం జరుగుతుందని ఒక హోటల్‌లో ఉత్తమ్‌కు వ్యతిరేకంగా మీటింగ్ పెట్టారన్నారు. కాంగ్రెస్‌వి చిల్లర రాజీయాలని, ఎన్నికలకు ముందే కాంగ్రెస్ ఓటమిని ఒప్పుకుందన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో విజయం తమదేనని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిపై ప్రత్యేకంగా దృష్టిసారించారని, ఇప్పటికే పలు ప్రాజెక్టులు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. దీని వల్ల ప్రతీ ఇంటికి తాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీరు అందించటం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెరాస జెండా ఎగరడం ఖాయమని, రెండు, మూడు స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ

వాజ్‌పేయికి ఘనంగా నివాళి

అటల్ సమాధి వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని తదితరులు

దివంగత ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ జయంతని పురస్కరించుకుని అటల్ సమాధి వద్ద నివాళి

న్యూఢిల్లీ,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): భారత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి 95వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఉదయం రాష్ట్రపతి రామ్‌నాథ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి అగ్రనేత అద్వానీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు.. ఢిల్లీలోని అటల్ సమాధి వద్దకు చేరుకుని అక్కడ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. 1924, డిసెంబర్ 25న జన్మించిన వాజపేయి 2018, ఆగస్టు 16న తుదిశ్వాస విడిచారు.ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఏర్పాటు చేసిన వాజపేయి విగ్రహాన్ని ప్రధాని మోదీ ఇవాళ ఆవిష్కరించనున్నారు. 1991, 1996, 1998, 1999, 2004లో లక్నో నియోజకవర్గం నుంచి లోక్‌సభకు వాజపేయి ప్రాతినిధ్యం వహించారు. వాజపేయి విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో లక్నోలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

తెలంగాణలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు

మెదక్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): తెలంగాణలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి చర్చిల్లో భక్తులు పార్థనల్లో పాల్గొన్నారు. మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడకలను ఘనంగా నిర్వహించారు. మెదక్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో మంత్రి హరీష్‌రావు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కరీంనగర్ లుథర్, సీఎస్ఐ చర్చి, సికింద్రాబాద్ సెయింట్ మేరిస్ చర్చి, విజయవాడ గుణదల చర్చిలో జరుతున్న క్రిస్మస్ వేడుకల్లో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లాలోని సీఎస్ఐ చర్చిలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే దివాకర్ పాల్గొని.. భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. టాల మండలంలోని విజయనగరం సీఎస్ఐ చర్చిలో జరగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. ప్రజలు, భక్తులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కొత్తగుడెం సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వేలాదిగా భక్తులు పాల్గొంటున్నారు. అదేవిధంగా సరిహద్దులో జవాన్ల క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. జమ్ము కశ్మీర్ లో భారత జవాన్లు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ వీడియోను భారత ఆర్మి రిలీజ్ చేసింది. విపరీతమైన చలి, మంచు మధ్యలో సెలబ్రిట్ చేసుకుంటున్నారు. ఇందులో తెల్లని జాకెట్స్ వేసుకున్న సైనికులు జింగిల్ బెల్స్ పాడారు. మధ్యలో ఒకరు శాంతా క్లాజ్ వేసుకుని డ్యాన్స్ చేశారు.

సిద్ధిపేటలో రూ.40 లక్షలతో క్రిస్టియన్ భవన్

సిద్ధిపేట, డిసెంబర్ 25: సిద్ధిపేట పట్టణంలో ప్రసిద్ధి గాంచిన సీఎస్ఐ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున క్రైస్తవులంతా చర్చి వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా క్రిస్మస్ వేడుకల్లో జెడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మతో కలిసి మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. క్రైస్తవ మత పెద్దలు ఏసు క్రీస్తును కీర్తిస్తూ ఆరాధన మహోత్సవం, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సిద్ధిపేట క్రైస్తవుల కోరిక మేరకు సీఎస్ఐ చర్చి ఆవరణలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షలు నిధులు మంజూరు చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు హామీనిచ్చారు. క్రీస్తు దయతో రాష్ట్ర ప్రజలు మంచిగా ఉండాలని యేసు ప్రభువును కోరినట్లు, చెట్లు పెంచేందుకు, ప్లాస్టిక్ నిషేధంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సిద్ధిపేటలో రూ.40 లక్షలతో క్రిస్టియన్ భవన్ నిర్మిస్తున్నామని, భవన్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజని పేర్కొన్నారు.

ఆనందోత్సహాలతో ఈ పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. ఈ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం కానుకగా దుస్తులు పంపిణీ చేసిందని తెలిపారు. యేసు ప్రభు దీవెనలతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ పండుగను కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో వేడుకగా జరుపుకోవాలని కోరుకున్నారు. క్రీస్తు అందరికీ ప్రేమ, కరుణ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ శుభం కలగాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలో మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కమిటీ సభ్యులు సన్మానించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే పద్మాదేవేందరెడ్డి, సిద్దిపేట జడ్పీ చైర్మన్ రోజా శర్మ పాల్గొన్నారు

దేవుడు అందర్నీ ప్రేమిస్తూనే ఉన్నాడు: పోప్ ఫ్రాన్సిస్

హైదరాబాద్,డిసెంబర్ 25: దేవుడు ప్రతి ఒక్కర్నీ ప్రేమిస్తాడని పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత నీచమైన వారిని కూడా దేవుడు ప్రేమిస్తాడన్నారు. వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ బాసిల్లికాలో జరిగిన సామూహిక ప్రార్థన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వేలాది మందిని ఉద్దేశిస్తూ.. మీకు తప్పుడు భావాలు ఉండవచ్చు, అన్ని అంశాల్లో మీరు చాలా పొరపాట్లు చేసినా.. దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంటాడని పోప్ ఫ్రాన్సిస్ తెలిపారు. చర్చిల్లో లైంగిక వేధింపులకు పాల్పడ్డవారిని కూడా క్షమిస్తారన్న ఉద్దేశం పోప్ వ్యాఖ్యల్లో ఉన్నట్లు కొందరు పేర్కొన్నారు. సామూహిక ప్రార్థనల్లో పాల్గొనేందుకు వెనిజులా, ఇరాక్, ఉగాండా దేశాలకు చెందిన చిన్నపిల్లలు హాజరయ్యారు.

ఎన్టీఆర్ ట్రస్టుభవన్‌లో క్రిస్మస్ వేడుకలు

హైదరాబాద్, డిసెంబర్25(ఆర్ఎన్ఎ: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండేలా ఏసు ప్రభువు దీవించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. పార్టీ ప్రధాన కార్యాలయమైన ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం, గౌరవం ఇవ్వాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షి చారు. ప్రపంచ శాంతి కోసం ఏసు జన్మించాడని, అదే విశ్వాసంతో క్రైస్తవ సోదరులు వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

నాభర్తను నేనే చంపా.. నన్ను ఉరితీయండి

హోంమంత్రి సమక్షంలో ఇల్లాలు ప్రకటన

చండీఘడ్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): నా భర్తను చంపింది నేనే.. ఇందుకు నన్ను ఉరి తీయండి అని ఓ వితంతువు హర్యానా హోంమంత్రికి విజ్ఞప్తి చేసింది. హర్యానా హోంమంత్రి అనిల్ విజ్ ఇటీవలే జనతా దర్బార్ నిర్వహించారు. ఆ దర్బార్‌కు ఓ వితంతువు వచ్చి హోంమంత్రికి లేఖ అందజేసింది.

2017, జులై 15న అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ రోహతస్ సింగ్ అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడని వితంతువు లేఖలో పేర్కొంది. మద్యం మత్తులో తనను అసభ్యపదజాలంతో దూషించాడు. ఈ క్రమంలోనే అతను కింద పడిపోయాడు. వాంతులు కూడా చేసుకున్నాడు. ఆ తర్వాత బట్ట ముక్కను అతని నోట్లోకి కుక్కాను. ఆస్పత్రికి తీసుకెళ్లగా భర్త మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. భర్తను తానే హత్య చేశానని భార్య లేఖలో తెలిపింది. భర్తను హత్య చేసినందుకు తనకు ఉరిశిక్ష విధించండి అని వితంతువు హోంమంత్రికి విన్నవించింది. వితంతువు లేఖపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వితంతువును పోలీసులు అదుపులోకి తీసుకుని మహిళా పోలీసు స్టేషన్‌కు తరలించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని

ఆయుధ శక్తి మీద సత్యమే గెలుస్తుంది

– బౌద్ధ గురువు దలైలామా

పాట్నా, డిసెంబర్25(ఆర్ఎన్ఎ) : ఆయుధ శక్తిమీద సత్యమే గెలుస్తుందని బౌద్ధ గురువు దలైలామా అన్నారు. దలైలామా ప్రస్తుతం బీహార్‌లోని బుద్ధగయలో ఉన్నారు. జనవరి 6న జరిగే బోధిసత్వునికి సంబంధించిన కార్యక్రమంలో దాదాపు 50వేల మంది బౌద్ధులనుద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. ప్రస్తుతం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బౌద్ధ గురువు దలైలామా బుధవారం చైనానుద్దేశించి సందేశం ఇచ్చారు. మా వద్ద సత్యం ఉందని, కమ్యూనిస్టు చైనా వద్ద తుపాకులు, ఆయుధాలు ఉన్నాయన్నారు. కానీ దీర్ఘకాలంలో ఆయుధ శక్తి మీద సత్యమే గెలుస్తుందని అన్నారు. ప్రపంచంలోనే బౌద్ధులు ఎక్కువగా ఉన్న దేశాల్లో చైనా ఒకటని, అక్కడి బౌద్ధులు ఇప్పుడిప్పుడే నెమ్మదిగా తాము నమ్మే బౌద్ధమే నిజమైనదనే అభిప్రాయానికి వస్తున్నారని వ్యాఖ్యానించారు. దలైలామాను అనుసరించే చైనా బౌద్ధుల్లో అధిక శాతం మంది చైనా వెలుపలే ఉన్నారు. కాగా, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన దలైలామా 1959లో భారతదేశానికి శరణార్థిగా వచ్చారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని కొండ ప్రాంతమైన ధర్మశాలలో ఆయన నివాసముంటున్నారు. కానీ, చైనా మాత్రం దలైలామాను టిబెట్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న వ్యక్తిగా గుర్తిస్తోంది. మరోవైపు తదుపరి దలైలామా ఎవరనే విషయంలో సాంప్రదాయాన్ని కొనసాగించాలని చైనా పట్టుబడుతుండగా, టిబెట్లు మాత్రం చైనా చేస్తోన్న ఒత్తిడిని వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంపై దలైలామా స్పందిస్తూ.. తదుపరి దలైలామా ఎవరనే దానిపై బయట ఇప్పటికే చాలా చర్చ జరిగింది. ఈ విషయంపై అంత తొందర ఎందుకు? ఇప్పుడు నాకు 85 ఏళ్లయినా ఆరోగ్యంగానే ఉన్నాను కదా..అంటూ సమాధానమిచ్చారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత దలైలామాను కనుగొనడానికి నాలుగు సంవత్సరాలు పట్టింది.

మెట్రోలోనూ మంత్లీ పాస్ సౌకర్యం

వచ్చే నెలలో అందుబాటులోకి తెచ్చేలా కసరత్తు

హైదరాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ బస్సుల మాదిరిగానే మెట్రోలో కూడా నెలవారీ పాస్ సౌకర్యం కల్పించబోతున్నారు. ఇంతకాలం దీనికోసం కసరత్తు చేసిన అధికారుల నిర్ణయంతో ప్రయాణికులకు ఈ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ క్రమంలో... ఇక నెలవారీ మెట్రో పాస్‌లు విక్రయించనున్నారు.

ఇప్పటివరకు నగరంలో ఆర్టీసీ, ఎంఎంటీఎస్ మంత్లీ పాస్‌లు అమల్లో ఉన్నాయి. కాగా... నగర ప్రయాణాన్ని మరింత సులభతరం చేసిన మెట్రోరైలులో ఇప్పటివరకు ఎటువంటి పాస్‌లూ లేవు. మెట్రోరైలులో ప్రయాణించే వారిలో చాలా మంది మెట్రోమంత్లీపాస్‌తో పాటు కామన్‌కార్డును కోరుతున్నారు.

ఈ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు కొత్త సంవత్సరం జనవరి నుంచి మంత్లీ మెట్రోపాస్ సేవలను జారీ చేయాలని సంబంధిత అధికారులు నిర్ణయించారు. దీనికోసం ఎల్‌అండ్‌టీ మెట్రోరైల్ ఇప్పటికే సంబంధిత సన్నాహాలను పూర్తిచేసింది. మార్గదర్శకాలను కూడా తయారు చేసినట్లు అధికారి ఒకరు తెలిపారు. కాగా... మెట్రో రైల్ పాస్‌లను నిర్ణీత స్టేషన్ల మధ్య జారీ చేయనున్నారు.

ఉదాహరణకు మియాపూర్ నుంచి ఖైరతాబాద్ స్టేషన్ లేదా తార్నాక నుంచి హైటెక్ సిటీ మధ్య ప్రతిరోజు ప్రయాణించేవారు ఆ స్టేషన్ల మధ్య రాకపోకలకు మంత్లీపాస్ తీసుకునే వీలుంటుంది. ఇలా స్టేషన్ టూ స్టేషన్ పాస్‌లను జారీ చేయనున్నారు. ఇక కారిడార్-2 కు సంబంధించి జూబ్లీ బస్ స్టేషన్ నుంచి ఎంజీబీఎస్ లైను పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన వెంటనే పాస్ సౌకర్యాన్ని అమల్లోకి తేనున్నారు.

మరోవైపు కామన్ టికెట్‌ను కూడా త్వరలోనే అందుబాటులోకి తేవాలని అధికారులు భావిస్తున్నారు. దీనికి సంబంధించి దక్షిణ మధ్య రైల్వే, ఆర్టీసీ అధికారులతో చర్చించనున్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ సినిమా రంగమునందున
జనవంద్యను, మంచినటిని-"సావిత్రి"ని-నా
మినమున మరిమరి తలచుచు
ఘనవలుగ నాసుగిద నివాళి తన్నిరులుతన్ !!

(డిసెంబర్ 26 'సావిత్రి' పుణ్యతిథి..)

-రాధశ్రీ

కాశ్మీర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

న్యూఢిల్లీ,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు రావడంతో అక్కడ మెల్లగా భద్రతా బలగలను ఉపసంహరిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడంతో అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఇప్పుడు సద్దుమణగాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌కు పంపిన వివిధ కేంద్ర బలగాలను కేంద్రం ఉపసంహరించుకుంది. ఈ ఏడాది ఆగస్టు 5వ తేదీన ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేసింది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో 72 కేంద్ర కంపెనీల బలగాలను మోహరించారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తగ్గడంతో కేంద్ర బలగాలు వెనక్కి రావాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. ప్రతి కంపెనీకి 100 మంది బలగాల చొప్పున 7 వేల మంది బలగాలను జమ్మూకశ్మీర్‌లో మోహరించారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ బలగాలు వెనక్కి వచ్చాయి. సాధారణంగా జమ్మూకశ్మీర్‌లో 61 బెటాలియన్ల బలగాలు ఉంటాయి. ఈ బలగాలు ఉగ్రవాదుల ఏరివేత, శాంతి భద్రతల పర్యవేక్షణను చూస్తాయి.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామ సమీపంలో లారీని వెనక నుంచి ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు.

మహబూబ్ నగర్ జిల్లాలో.. ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురు దుర్మరణం

– మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు

మహబూబ్‌నగర్, డిసెంబర్25 (ఆర్ఎన్ఎ) : మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నస్రూల్లాబాద్ వద్ద లారీ, ఆటో ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. మృతుల్లో భార్యాభర్తలు, ఏడాది వయసున్న చిన్నారి, దంపతుల బంధువు ఉన్నారు. ఈ ఘటనలో మరో ముగ్గురికి గాయాలయ్యాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా, మరో ఇద్దరు ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించారు. లారీ జడ్చర్ల నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన లారీ పౌర సరఫరాల సరకులు రవాణా చేసే వాహనంగా గుర్తించారు. ఆటోకు వెనుక నుంచి లారీ ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే, ఏ కారణం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకుందనే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆటోను లారీ ఢీకొనడంతో ఆటో మొత్తం నుజ్జు నుజ్జయి పొలాల్లోకి దూసుకుపోయింది. ఇటీవల జడ్చర్ల సమీపంలోని కొత్తపల్లి వద్ద ఇలాంటి ఘటనే జరిగింది. ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో13 మంది మరణించారు. ఆ ఘటన మరవక ముందే అలాంటి మరో రోడ్డు ప్రమాదం జరగడం గమనార్హం. ఇదిలా ఉంటే మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ప్రమాద స్థలి, ఆస్పత్రి ప్రాంతమంతా విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పుస్తక సమీక్ష

బాల బాలికల్లో..నైతికతను పెంచే అక్షర సుమాలు!



లోగడ 'మబ్బుల పల్లకీ' బాల గేయ సంపుటి వెలువరించి బాల సాహిత్య సృజనకారుడిగా సాహితీ లోకానికి పరిచయమైన వరుకోలు లక్ష్మయ్యగారు.. ఆ తర్వాత ఛందోబద్ధ పద్య రచనను కూడా ప్రారంభించారు. 'లక్ష్మణ శతకం' 'మన ఊరు' పద్య సంపుటిని ప్రకటించారు. ఇప్పుడు మళ్లీ బాల బాలికలపై ఉన్న మక్కువతో 'నీతి పుష్పాలు' పేరుతో ఓ బాల గేయ సంపుటిని మనకు అందిస్తున్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన వరుకోలు లక్ష్మయ్యగారు రచనా వ్యాసంగాన్ని ప్రవృత్తిగా మలుచుకుని.. తెలుగు కవితా వైభవం వారిచే సహస్ర వాణి పద్యశ్రీ, పద్యరత్న, పద్య కంఠీరవ బిరుదులను సొంతం చేసుకున్నారు. "నీతి పుష్పాలు" బాల గేయ సంపుటిలోని గేయాలు బాలల సమగ్ర వికాసానికి వారి సర్వాంగీణ ఉన్నతికి దోహదపడే విధంగా తీర్చి దిద్దబడ్డాయి.

చిన్ననాటి నుంచే భజన పాటలు.. బ్రహ్మంగారి పాటలు, చిరుతల రామాయణం, జానపద గేయాలు.. దేశభక్తి గేయాలు పాడటమంటే అమితంగా ఇష్టపడే ఆయన చిన్న పిల్లల్లో చదువుతో పాటు సంస్కారాన్ని, నైతికతను పెంపొందించే లక్ష్యంతో 'నీతి పుష్పాల'ను రాశారు. చిన్నారులకు అవసరమయ్యే ప్రాథమికాంశాలను.. ఆట, పాట ద్వారా నేర్పేందుకు ఇందలి గేయాలకు రూపమిచ్చారు. ప్రతి గేయానికి ఓ చిత్రాన్ని జోడించి మరింత శోభను కూర్చారు.

తెలుగు భాష గొప్పదనాన్ని చాటి చెబుతూనే తెలుగు భాషతో పాటు.. పరభాషలు నేర్చుకొమ్మని మొదటి గేయంలోనే హితవు పలికారు.

"తల్లిభాష నేర్చుకుంటు
పరభాషలు నేర్చుకో
యప్పుడె యన్నింటికి
సమభావం కలుగును" అని రాశారు.

'గ్రంథాలయం' శీర్షికతో రాసిన గేయంలో..

"గ్రంథాలయ మెళ్లరా
గ్రంథాలను చదువురా
అందులోని సారాన్ని
ఆలోచించి పట్టురా" అంటూ హితవు పలికారు.

"చిన్ని చిన్ని మొక్కలం
చిగురించే రెమ్మలం
పుష్పించే పువ్వులం
పరిమళించే మల్లెలం" అంటూ చిట్టి పొట్టి పాటలతో బాలవాక్కు గేయాన్ని ప్రారంభించడం బాగుంది.

'జోరువాన' గేయంలో

"వానంటే వానరా
కుండపోత వానరా
ఎడతెరిపి లేకుండా
ఏకమై కురిసెరా!" అంటూ వానను వివరించారు. ఇక్కడ 'ఎడతెరిపి' అనే పదం పిల్లల స్థాయికి సరిపడదు కనుక 'ఆగకుండా' లేదా మరేదైనా సులభతరమైన పద ప్రయోగం చేస్తే బాగుండేది!

బాల సాహిత్యంతో మమేకమైన ఇతర బాల సాహిత్య సృజన కారులు కూడా పద బంధ ప్రయోగం చేసేటప్పుడు పిల్లల స్థాయికి సరిపడేలా ఔచిత్యం పాటించడం బాగుంటుంది. అయితే.. ప్రతిపదం అర్థం, భావం తెలవాల్సిన అవసరం లేదన్న వాదన కూడా ఉంది. బాల రామాయణ శ్లోకాలు.. సుమితి పద్యాలు చిన్నప్పుడే నేర్పించినప్పటికీ వాటిని ఉచ్చారణ కోసమే తప్ప భావం, తాత్పర్యం అంత ముఖ్యం కాదు. ఏది ఏమైనా బాల గేయాల్లో అలతి అలతి పదాల ప్రయోగం వల్ల పిల్లల్లో ఆసక్తి పెరుగుతుంది అర్థం చేసుకుంటారు. పాటించ ప్రయత్నిస్తారు.

"పుస్తకం" గేయంలో

"బాల బాలికల రారండి
బడికి చక్కగ వెళ్లండి
సంచిలో నుండి దీసి
రంగుల బొమ్మను చూడండి
రంజిలు హృదయం మీదండి"

ఇక్కడ 'రంజి'లు కూడా స్థాయికి మించిందే కదా!

'గాలిపటం' గేయాన్ని అలతి అలతి పదాలతో రాయడం బాగుంది.

"రంగు రంగుల గాలిపటం
నింగిలో ఎగిరె గాలిపటం
పక్షిగ నెగిరె గాలిపటం
బాలలు ఆడె గాలిపటం అంటూ చాలా బాగా రాశారు. ఇది బాలలు గానం చేయడానికి యోగ్యంగా ఉంది.

బాల గేయం హృద్యంగా ఉండాలి. గానం చేయడానికి వీలుండాలి. చిన్న పిల్లలు అభినయం చేయడానికే వీలుండాలి. ఈ లక్షణాలన్నీ పై గేయంలో ఉండటం విశేషం.

గేయాల రూపంలో చిన్నారులకు చెప్పే జాగ్రత్తల్లో కూడా పదబంధ ప్రయోగ ఔచిత్యాన్ని పాటిస్తూ కవి లక్ష్మయ్యగారు చాలా బాగా రాశారు.

'వానలో జాగ్రత్త' గేయంలో సరళంగా ఇలా అన్నారు.

జల్లు జల్లు వానలోన
చల్ల చల్ల నీటిలోన
పిల్లలు యాడవలదు
జలుబు మీకు వచ్చునండి" అంటూ రాశారు.

"చిన్ని చిన్ని బొమ్మలు
చిత్రమైన బొమ్మలు
బాలలంత ఆడుకునే
బంగారు బొమ్మలు" అంటూ "ఆట బొమ్మలు" గేయాన్ని అందంగా ఆవిష్కరించారు.

అలాగే దుంపలు, ఆకుకూరలు, పాలు, పక్షులు, రైతు, సైనికుడు, నూనెలు, జలం, గాలి, ఆటో, పానీయాలు, కోతి, ముంజులు, చిలుక, కాలాలు, పండ్లు, జాతర తదితర అంశాలపై కవి లక్ష్మయ్యగారు గేయాలను చక్కగా రాసి మెప్పించారు.

పిల్లల్లో చదువుతో పాటు సంస్కారం నేర్పేందుకు ఐకమత్యంగా జీవించడానికి, దేశభక్తిని ప్రబోధించడానికి లక్ష్మయ్యగారు ఇందలి గేయాలకు అక్షరాకృతినిచ్చారు. పిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సామాన్యమైన అంశాలపై అవగాహన కలిపించడానికి ఎంతో ఉపయుక్తమైన గ్రంథమిది. ప్రతి బడిలో ఉండదగింది.

ప్రతులకు: వరుకోలు లక్ష్మయ్య
గ్రా॥ గట్ల మల్యాల
మం॥ నంగునూర్, జిల్లా: సిద్దిపేట-502 280
వెల: 71/-
సెల్: 9704865816

-దాస్యం సేనాధిపతి
94405 25544

నిజామాబాద్ జిల్లాలోని ఏర్గట్ల మండలంలో గల తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన కవిత్వాన్ని "పాదార్చన" పేరుతో కవితా సంకలనాన్ని ప్రచురించామని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మగారు తెలిపారు. సాహిత్యంలో విద్యార్థులు ప్రోత్సహిస్తున్న పాఠశాల సిబ్బందికి అభినందనలు. ఈ వారం కవితా సంకలనంలోని కవితలు నేటినిజం పాఠకుల కోసం..

నాకు ఇష్టం మా అమ్మ

ఆప్యాయతకు
అనురాగానికి
అభిమానానికి
అంతులేని
హృదయరూపం మా అమ్మ
అందుకే
అమ్మంటే నాకిష్టం

-మానస, 9వ తరగతి

నాన్నే నా ధైర్యం

నువ్వంటే నాకిష్టం నాన్న
నీ ప్రేమంటే నాకిష్టం నాన్న
నేను పుట్టినప్పటి నుండి
నాకోసం ఎంతో శ్రమపడ్డావు
నాకు నడతను నేర్పి
మంచి మార్గము జూపి
నన్ను బడికి పంపే భాధ్యతను తీస్కున్నావు నాన్న
నా అలసటను తీర్చి
నవ్వుల కేరింతలలో నన్ను ముంచి
నాణ్యమైన ప్రేమని నాకు పంచావు నాన్న
నేను గెలిచినప్పుడు ఆనందపడి
ఓడినప్పుడు భుజం తట్టి నీవు నాకు ధైర్యాన్ని నేర్పావు
నువ్వే నాఅభయం నువ్వే నా దైర్యం నాన్న

-ఎం.డి. సమ్రీన్
9వ తరగతి

జీవిత ప్రధాతలు

నవమాసాలు మోసిన తల్లి నడకలు నేర్పిన తండ్రి
నీవే నా ప్రాణం రా బిడ్డాయని
నిండుగా పొంగిపోయే తల్లి
నీవే సర్వస్వంరా అని నినదించే తండ్రి
ఒకరు ప్రేమను అందిస్తే మరొకరు ప్రేరణ కలిగిస్తారు
నిత్యం మన జీవితానికి జీవం పోసే తల్లిదండ్రులే కదా
మన జీవిత ప్రధాతలు

-బి. చందమ్రోహన్
6వ తరగతి

మాతృ ప్రేమ

నడిచే కాళ్ళకి తెలుసు కదా
నడకను నేర్పించిందెవరో
అమ్మ మనసు ఎవరికి తెలుసు
ఏడ్చే కన్నీటి బొట్టుకే కదా
మనకేమి తెలుసు విడిచిపోతున్న బంధం ఏమిటో
చేయి జారుతున్న అమ్మ ప్రేమేమిటో
అందుకే
కొట్టుకునే గుండెకు అర్థం అమ్మ
మర్చిపోలేని బంధానికి అర్థం అమ్మ
మాతృ ప్రేమ మరువ లేనిది
మధురమైనది మనసంతానుండేది

-యస్.కె. సమీనా
9వ తరగతి

దేవత రూపం అమ్మ

మనం ఏడుస్తున్నప్పుడు
అమ్మ సంతోషించే క్షణం ఏదైనా ఉందంటే
అది మనం పుట్టిన క్షణం మాత్రమే
ఈ సృష్టిలో అందమైన పదం అమ్మ
అమ్మా అని పిలవడానికి భాష చాలడం లేదు
కాని చెప్పాలన్న ఆశ ఆగడం లేదు
నాకు మరో జన్మ అంటూ ఉంటే
నీకు అమ్మగా పుట్టాలని ఉంది
దేవుడు ప్రతిచోటా ఉండలేదు
అందుకే అమ్మను సృష్టించాడు
పదాలు తెలియని పెదవులకు
అమృతవాక్యం అమ్మ
ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ
అందుకే అమ్మ దేవత రూపం

-ఎన్. అక్షిత్
9వ తరగతి

మన బలం నాన్న

అమ్మ మనకు జన్మనిస్తుంది
నాన్న మనకు నడవడి నేర్పుతాడు
మనం తప్పటడుగులు వేస్తే
మన తప్పటడుగులను సరిచేసేవాడు నాన్న
మనం తప్పు దారిలో వెళ్తే
మనల్ని మంచి దారిలో నడిపించేవాడు నాన్న
నాన్న ప్రేమ పనసపండులా ఉంటుంది
మీద ముల్లుగా గుచ్చినా లోపల మెత్తగా ఉంటుంది
నాన్న అనురాగం ఆప్యాయత ప్రేమ మరువలేనిది
నాన్నే మనకు బలం మన జీవితానికి ఆయుధం
మన భవిష్యత్తు మార్గదర్శకుడు మన హీరో నాన్నే

-సలీం
9వ తరగతి

ప్రేమ బంధం

దెబ్బతగిలితే నోటినుండి వచ్చే మొదటి పదం అమ్మయే కదా
ప్రతీ పనికి అమ్మ కావాలి ప్రతి అవసరానికి అమ్మకావాలి
ఉదయం నుండి పడుకునే వరకు
అమ్మ అనే పదం అనంతముగా పలికే హృదయవాణి
తన గుండె చప్పుల్లను సైతం అమ్మమైపు తిప్పుకునే అమృతవాక్యం
అందుకే అది ప్రేమబంధమైనది

-యన్. శివాణి
7వ తరగతి

నాన్నకు ప్రేమతో

మొట్టమొదటిసారి
నేను ఈ భూమిపైకి రాగానే
నాకు బుడిబుడి అడుగులు నేర్పిస్తూ
నన్ను ఈ ప్రపంచానికి పరిచయం చేసాడు
నిరంతరం నా వెంట ఉంటూ
నన్ను అనుక్షణం రక్షిస్తూ
గురువులా నన్నెప్పుడూ ప్రేరేపిస్తూ
నీకోసమే నా జీవితం అంటూ
నా జీవితానికి వెలుగును అందించారు
ఇంత చేసిన నాన్నకోసం
నేనేం చేయగలను
నాలో ఉన్న ప్రేమను అక్షరాలుగా మార్చి
ఈ చిన్ని కవితను మీకు అంకితం చేస్తున్నాను
నాన్నకు ప్రేమతో

-ఎ. సాహితీ
10వ తరగతి

జీవన జ్యోతి

అమ్మనే ఈ జగతి కంత జీవన జ్యోతి
అమ్మనే జన్మనిచ్చే దేవత రీతి
అమ్మను మించిన దైవం లేదురా
అమ్మలోనే జగమంతా నిండెరా
అమ్మలేని లోకం చీకటితో సమానం
అందుకే అమ్మ జీవన జ్యోతి
అమ్మ ఒడి తొలగించు భీతి

-సి.హెచ్. శ్రీరామ్
7వ తరగతి

చిగురు కొమ్మ

అమ్మ నేను అన్నం తినకపోతే
చందమామను చూపించి గోరుముద్దలు తినిపించావు
నాకు అనారోగ్యం వస్తే నీవే వైద్యురాలివై వైద్యం చేసావు
నాకన్నా నాబుజ్జి అని నన్ను ఆడించావు అభిమానించావు
నేను గొడవపడితే నీవు నాయకురాలివై సమస్యలను తీర్చావు
నీవు తోటకెళ్ళి పనిచేస్తూ ఉంటే
తోటలో ఉన్న చిగురు కొమ్మలాగా
నిత్యం మా జీవనానికి చిగురించిన
వృక్షమై నీడలా యున్నావు
అందుకే అమ్మ నీవు నిత్యం చిగురు కొమ్మవే

-బి. నవదీప్
7వ తరగతి

అమ్మ ఒడి

అవును అమ్మ ఒడి నిజంగా వెచ్చదనమే
తన రక్తాన్ని ఇచ్చి మనకు జీవం పోసింది
జీవితాన్ని చూపెట్టింది
అమ్మ నవ్వు చిగురు కొమ్మలాగ ఉంటుంది
అమ్మ గర్భగుడి నుండి పురుడు పోసుకున్న
చిరునామే నేను
అందుకే అమ్మ ఒడి దేవుడి గుడి

-ఎం. సునీత
7వ తరగతి

నాన్నంటే ఇష్టమే

నాన్న నాకు నడక నేర్పాడు
మంచి నడత నేర్పాడు
నాన్న గురువులాంటోడు
గుడిలో దేవుడిలాంటోడు
నిత్యం తోడు నీడలా నిలిచి
అడుగులో అడుగై నిరంతరం వెలుగై
భవిష్యత్ అంధకారం కాకుండా
అజ్ఞాన తిమిరాన్ని తొలగించి ఆచార్యుడిలాగ ఆదరించే
నాన్నంటే నాకిష్టమే

-కృష్ణవేణి
7వ తరగతి

నాన్న

నేను గెలిచినప్పుడు సంతోషపడతాడు
నేను ఓడినప్పుడు భుజం తట్టి ధైర్యం చూపెడుతాడు
నువ్వు మళ్ళీ గెలుస్తావులే అని
అభయం మనకు చూపెడతాడు
ప్రతి విజయంలో మనకు తోడుంటాడు
బాదలో నైనా నేనున్నానని
భరోసా నిచ్చే శక్తి నాన్న

-యం.డి. సమీర్
8వ తరగతి

ప్రత్యక్ష దైవాలు

ప్రత్యక్ష దైవాలు చూడాలంటే
ప్రేమానురాగాలు కావాలంటే
ఆనందాన్ని అందుకోవాలంటే
అంతటా ఒకటై కలగలసినది అమ్మ
అమ్మకు సమానంగా ఆనందంగా ఉంచుతాడు
నడకలు నేర్పిన నడకదాత కమ్మనైన కరుణదాత
మన నాన్నే

-యస్.కె. సమ్రీన్
7వ తరగతి

అభిమానమే అమ్మ

అవును అమ్మంటే అభిమానం
అమ్మలో మొదటి అక్షరం అభిమానమైతే
రెండవ అక్షరం మమకారం
నిరంతరం అభిమానాన్ని పంచి
అవమానాలు దిగమింగి
అంతులేని ఆప్యాయతలను
అనురాగాలను అమృతంలాగా పంచిపెట్టే
మా అమ్మంటే నాకు అభిమానమే

-ఎ. గ్రీష్మ
7వ తరగతి

ప్రేమ దేవత అమ్మ

అందరి ప్రేమకన్నా అమ్మ ప్రేమ గొప్పనైనది
అమ్మలేని నాడు జన్మలేదురా
అమ్మ ప్రేమే మనకు జీవితంరా
అమ్మ గర్భంలో మనను మోసిందిరా
అమ్మ ప్రేమతో ఆడుకోకురా
దెబ్బతగిలితే అరిచే పదం అమ్మేరా
అమ్మ కనబడే దేవతరా

-బి. శిరీష
8వ తరగతి

అమ్మ నా ప్రాణం

అమ్మ కడుపులో పిండం లాగా మారి
నెలనెలకు ఎదుగుతూ
కడుపులో తన్నినా తన కొడుకే యని తట్టుకునే అమ్మ
నవమాసాలు మోసి నాకు జన్మనిచ్చి
నన్ను పెంచింది అమ్మ
నా దైవం నా లోకం మా అమ్మ
అందుకే అమ్మే నా ప్రాణం అమ్మే నా జీవితం

-బి. అభినయ్
7వ తరగతి

నాన్న గురువు

నాన్న నవమాసములు మోయకున్నా
తన భుజములపై ఎత్తుకొని బుద్ధిని నేర్పుతారు
మోకాళ్ళపై కూర్చో బెట్టుకొని
మొత్తం ప్రపంచాన్నే చూపెడతారు
గుర్రంలాగా మారి కొడుకుని వీపుపై కూర్చో బెట్టుకొని
మంచి గుణములను నేర్పుతాడు
అందుకే నాన్న గురువే

-బి. మందాకిని
7వ తరగతి

మధురమైన అమ్మ

ప్రొద్దున్నే లేస్తే కనబడతావు
దేవతగా నా ఎదురు నిలబడతావు
నాకు నడక నేర్పావు కావలసినవి ఇచ్చావు
రాత్రి కలలో వచ్చి తీయని కలలను పంచి ఇచ్చావు
ప్రేమ అభిమానం చూపావు ప్రతిమాటకి విలువ చెప్పావు
సంస్కృతిని సభ్యతను నేర్పావు
ఆనందాన్ని చూపెట్టావు
అందుకే నీవు మధురమైన మకరందానివి
మధుర జ్ఞాపకానివి

-రాము
7వ తరగతి

తొలినేస్తం అమ్మ

మన సృష్టికి జీవం పోసింది అమ్మ
ప్రేమకు ప్రతిరూపం అమ్మ
మనకు ధైర్యాన్ని చెప్పేది అమ్మ
మన ఆకలి తీర్చేది అమ్మ
మనం జన్మించినప్పుడు
జోల పాడింది కూడా అమ్మ
మన మంచికోసం దిగులుపడేది అమ్మ
ఏడిస్తే ఓదార్చేది అమ్మ
నా గెలుపుకు మూలకారణం అమ్మ
అందుకే అమ్మ తొలినేస్తం
అమ్మ ఆదరించే హస్తం

-నస్రీన్
10వ తరగతి

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
గురువారం 26-12-2019 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 హైదరాబాద్ 3

నమ్మలేని నిజాలు

ఉన్నవాళ్ళకే పట్టం
అత్తరు కంపు
తప్పిన ఉరి
ఋజువు కాని నేరం
నగ్న నేరం
రాగం విరాగం
కర్ణ కఠోర తాళం
కొత్త బాణీలు
బంగారు రాష్ట్రం
పేదలకు బహుదూరం
నీరైన కల
ఉప గ్రహాలు
నేరాలకు దేగకన్ను
జ్ఞాన విజయం
గుంపుల దారి

- రేడియమ్
9291527757

నిజాయి

చీమల కష్టార్జితమే
నాగుబాము పుట్టలు!
పొదుపు డబ్బులతోనిండె
ఆస్పత్రి పొట్టలు!
గింజొక్కటి లేకుండా
ఖాళి అయ్యే కాగులు!
ఆస్తులన్ని అమ్ముకుంటు
చస్తున్నరు రోగులు!

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245



ఈనెల 19న 'బతుకు పోరు' నవల ఆవిష్కరణలో రమణ వెలమకన్ని, డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆవిష్కర్త ఆచార్య కొలకలూరి ఇనాక్, రచయిత బి.యస్. రాములు, కళాజనార్థన మూర్తి, బైసదేవదాసు, శ్రీమతి ఉష, శశిబాల.
● బి.యస్.రాములు దంపతులను సత్కరిస్తున్న అతిథులు.

'బతుకు పోరు' తెలంగాణ నవల ఆవిష్కరణ

తెలంగాణ సామాజిక జీవన చరిత్రను, సజీవ వాస్తవ తెలంగాణ బతుకు చిత్రాన్ని, తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల్ని అక్షరబద్ధం చేసిన రచయిత బి.యస్.రాములు అభినందనీయుడని పక్తలు అన్నారు. ప్రముఖ సాహితీవేత్త బి.యస్.రాములు రచించిన బతుకుపోరు తెలంగాణ నవల 4వ ముద్రణ ఆవిష్కరణ సభ శ్రీ త్యాగరాయ గానసభలో ఈ నెల 19న గురువారం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య కొలకలూరి ఇనాక్ నవలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లడుతూ రాములు తాను బాల్యంలో ఎదుర్కొన్న సమస్యలు బీడీ కార్మికుల వ్యథలు, కష్టాలు, వారి వాస్తవిక జీవితాన్ని తన నవలలో ఆవిష్కరించారన్నారు. సభలో పాల్గొన్న బిసీ కమిషన్ సభ్యులు డా॥ వకుళాభరణం కృష్ణమోహనరావు మాట్లాడుతూ రాములు చిన్నతనం నుంచి పేదరికం, కష్టాలు అనుభవించి అనుభవ పూర్వకంగా బతుకుపోరును రచించారన్నారు. నవలలో తెలంగాణ ప్రాంతీయ మాండలికం ఎక్కువగా వాడారని ఇది అసలైన సజీవమైన నవలగా అభివర్ణించారు. సభలో కళా జనార్థనమూర్తి, బైస దేవదాసు, మల్లాది ఉష, శశిబాల తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ కవి,విమర్శకుడు రమణా వెలమకన్ని పుస్తక సమీక్ష చేశారు.

జ్ఞాన సరస్వతి

ఇవాళ అందరూ
నేను పైకొచ్చానంటున్నారు
నా ప్రవర్తనను ప్రశంసిస్తున్నారు
అలవాట్లను మెచ్చుకుంటున్నారు
అయితే ఈ గౌరవమంతా
మా అమ్మకే.

చిన్నప్పుడు
దూడను లాక్కపోయినట్టు
బడికి తీసికెళ్లింది.
పెన్ను ఎలా పట్టుకోవాలో
చెయ్యి పట్టుకొని నేర్పింది.
నా నీలాల కన్నుల్లోని నీరధులను
దోసిట్లో వొడిసిపట్టింది.

నా క్రాఫు దువ్వుతూ బుగ్గలు తీస్తూ
సౌందర్యాన్ని రుచి చూపింది,
పాటలు ఎలా వినాలో
సంగీతాభిరుచిని మేల్కొల్పింది.

అబద్ధాలు చెప్పవద్దంది
కష్టాల్లో ఉన్నవారికి సాయపడాలంది
ఎవరి తెరువూ పోవద్దంది.
కాని ఓరోజు
ఓ దుష్టుడు ఎదురైతే
వాడి దవడ పగులగొట్టాను.
ఇది ఆమె చెప్పలేదు గాని
ఆమె చెప్పిన సూక్తుల్లోని
అంతరార్థమిదే

చదువుకోకున్నా
జ్ఞాన సరస్వతి మా అమ్మ
ఇవాళటి నా జీవనగతి.
ఆ అమ్మ
కొడుకుని మాత్రమే కనలేదు
ఓ మనిషిని కన్నది.

-డా॥ ఎన్. గోపి
సెల్:9391028496

సుస్వరజలపాతం గోరటి వెంకన్న

పల్లె కన్నీటిని జీరాడే గొంతుతో తనదైన శైలిలో ఆవిష్కరించిన ఆ వాగ్గేయకారుడు లక్షలాది అభిమానులను సంపాదించుకున్నారు.

వలస బతుకుల వెతలను, మట్టి మనుషుల కతలను గొంతెత్తి వినిపించారు. కలం నుండి ధిక్కారాన్ని, గళం నుండి నిరసనను సమర్థవంతంగా వినిపించి, ఉద్యమానికి వేగుచుక్కగా నిలిచారు. పాటకు తగినట్టు అంతెత్తున ఎగిరేప్పుడు తరంగ సౌందర్యాన్ని నింపుకున్న ఆయన కిందికి దూకేటప్పుడు శిఖరంపై నుండి కిందికి ఉరికే సుస్వరజలపాతంగా భాసిస్తారు. సాగర అలలను మైమరిపించే ఆ కళాసాగరం, ధూంధాం వేదికల నుండి ప్రవహించిన ఆ గేయ మాధుర్యం గోరటి వెంకన్న. ఇంట్లో కళల పట్ల ఉండే అమితమైన అభిమానం ఆయనను కళలవైపు నడిపించింది. ఉపాధ్యాయుడి మార్గదర్శనం ఆయనలో సైద్ధాంతిక భావజాలాన్ని ఏర్పరిచింది.

నాగర్‌కర్నూలు జిల్లా తెలకపల్లి మండలం గౌరారం గ్రామంలో 1963 ఏప్రిల్ 4న నర్సింహ, ఈరమ్మ దంపతులకు గోరటి వెంకన్న జన్మించారు. తండ్రి నర్సింహ యక్షగాన కళాకారుడు. ఏకసంథాగ్రాహిగా ఆయనను చెప్పుకునేవారు. పది యక్షగానాలతో పాటు ఐదు శతకాలను, వందకు పైగా జానపద గేయాలను అలవోకగా వినిపించేవారు. తల్లి ఈరమ్మ మంగళహారతుల పాటలు పాడేవారు. ఆయన తల్లిదండ్రులు మామూలు సంభాషణల్లోనూ సామెతలను, పద్యాలను, పాటలను మిళితం చేసి చెప్పేవారట. చిన్నప్పుడే గ్రామంలో వినిపించే ప్రతి శబ్దంలోనూ ఆయనకు పాటే వినిపించేది. మోట కొట్టే చప్పుడు, జారే నీళ్ల శబ్దం, ఎద్దుల గిట్టల సవ్వడి - ఇవన్నీ ఆయనలో శాబ్దిక సంగీత పరిజ్ఞానాన్ని ఏర్పరచాయి. తెలవారుతూనే యోగి కీర్తనలు, భజనలు ఆ గ్రామంలో వినిపించడంతో పాటు రోజంతా బాల సంతులు, బుడబుక్కల పాటలు, వీధి భాగవతాలు - ఇలా ఏదో ఒక జానపద కళా రవళి ఆ గ్రామంలో ఎప్పుడూ వినబడేదట. దాంతో ఆయనకు చిన్నతనంలోనే పాటతో అనుబంధం ఏర్పడింది.

మూడో తరగతి వరకు స్వగ్రామం గౌరారంలో వెంకన్న విద్యాభ్యాసం చేశారు. ఆ ఊరి దగ్గరున్న దుందుభి వాగు వల్ల మనుషుల రాకపోకలు కష్టం కావడం వల్ల ఆ తర్వాత రఘుపతి పేటలో హాస్టల్లో ఉండి పదో తరగతి వరకు చదువుకున్నారు. ఆ పాఠశాలలో వెంకటరెడ్డి అనే ఉపాధ్యాయుడు గోరటి వెంకన్నలోని సృజనాత్మక చైతన్యాన్ని గుర్తించారు. వామపక్ష భావజాలంపై అవగాహన కల్పించడంతో పాటు కొన్ని పాటల పుస్తకాలను అందజేసి, పాడమని ప్రోత్సహించారు. ఆ ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో పాడడంతో పాటు అనేక పాటలు రాశారు వెంకన్న. అలా తొమ్మిదో తరగతిలోనే పాటలతో కళారంగ ప్రవేశం చేశారు వెంకన్న. కమ్యూనిస్టు ఉద్యమాల ప్రభావంతో ఆయన రాసిన ఆ తొలిదశ పాటలను జననాట్యమండలి కార్యక్రమాల్లో విరివిగా ఉపయోగించుకున్నారు. పాఠశాల దశలోనే రంగస్థలంపై మోజుతో నాటకాల్లో పాల్గన్నారు. రఘుపతి పేటలోనే వడ్ల వెంకటయ్య ప్రభావంతో పాటలు ఎలా పాడాలో నేర్చుకున్నారు. పాఠశాల దశలోనే పాటలతో పాటు కీర్తనలు, పద్యాలు రాశారు.

ప్రముఖ కవి, గాయకుడు గోరెటి వెంకన్నకు 'కబీర్ సమ్మాన్' అవార్డు దక్కింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం వివిధ భాషలకు చెందిన సాహితీవేత్తలకు ఏటా ఈ పురస్కారాన్ని ఇచ్చిగౌరవిస్తుంది. ఇందులో భాగంగానే ఈ యేడాదికి గోరెటి వెంకన్నను అవార్డుకుఎంపిక

కల్వకుర్తిలో ఇంటర్మీడియట్ చదివే సమయంలో కవిత్వ రచనను కూడా ప్రారంభించారు వెంకన్న. అప్పటికే పాటలను విస్తృతంగా పాడడం అలవాటైంది. దాంతో పాటే విద్యార్థి ఉద్యమాల్లోనూ చురుకైన పాత్ర పోషించారు. జడ్చర్లలో డా.బూర్గుల రామకృష్ణారావు కళాశాల నుండి 1985లో డిగ్రీ పట్టా పొందారు. అదే ఏడాది హైదరాబాదులోని సారస్వత పరిషత్తులో ఎం.ఏ.లో చేరారు. కానీ ఆ తర్వాతి ఏడాదే ఉద్యోగం రావడంతో స్నాతకోత్తర విద్యను మధ్యలోనే ఆపేశారు.

ఆ విధంగా పేదల కష్టాలను పాట రూపంలో ఆవిష్కరించడాన్ని బాల్యం నుండి కొనసాగించారు వెంకన్న. "రాజ్య హింస పెరుగుతున్నాదో.. " అంటూ వెంకన్న రాసిన పాట ప్రముఖ సినీ దర్శకులు ఎన్.శంకర్‌ను అమితంగా ఆకర్షించింది. దాంతో వెంకన్న కోసం ఆయన అన్వేషించి, చివరికి పట్టుకోగలిగారు. శంకర్ ప్రోత్సాహంతో మిత్రుడు సాహూ ఇచ్చిన ట్యూన్‌తో వెంకన్న రాసిన 'జై బోలో జైబోలో అమరవీరులకు జై బోలో' పాట తెలుగు ప్రాంతమంతటా మారుమోగింది. అనంతరం 'కుబుసం' చలనచిత్రం కోసం ఆయన రాసిన 'పల్లె కన్నీరు పెడుతోంది' పాట వెంకన్నకు మంచిపేరు తెచ్చిపెట్టింది. 'బతుకమ్మ', 'మైసమ్మ ఐ.పి.ఎస్.', 'దొరసాని', 'సంత', 'మల్లేశం', 'నేనే.. సరోజ', 'మార్కెట్‌లో ప్రజాస్వామ్యం', 'ఎన్‌కౌంటర్', 'శ్రీరాములయ్య', 'పీపుల్స్ వార్' తదితర చిత్రాలకు ఆయన పాటల రచయితగా పనిచేశారు. యాబైకి పైగా చిత్రాల కోసం సుమారు 80 పాటలను ఆయన రచించారు. 'బతుకమ్మ', 'ధూం ధాం', 'బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్' మొదలైన సినిమాల్లో ఆయన నటించారు.

ఒక ప్రముఖ టెలివిజన్ ఛానల్‌లో నిర్వహించిన 'రేలా రే రేలా', 'సూపర్ సింగర్' కార్యక్రమాలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. మరో ప్రముఖ ఛానల్ కోసం రాయలసీమ ఫ్యాక్షనిజంపై ఆయన రాసిన పాటకు ఎంతో మంచి పేరు వచ్చింది. 'ఏకనాదం', రేల పూతలు', 'అల సెంద్రవంక' అనే పాటల సంకలనాలను వెలువరించారు గోరటి వెంకన్న.

ఉత్తమ సృజనశీలిగా ప్రజల్లో పేరు పొందిన గోరటి వెంకన్న అనేక గుర్తింపులు అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2006 సంవత్సరంలో సాహిత్యంలో హంస పురస్కారాన్ని స్వీకరించారు. ఆయన రాసిన 'రేల పూతలు' పాటల సంకలనం 2007లో తెలుగు విశ్వవిద్యాలయ ఉత్తమ సంపుటి పురస్కారం పొందింది. అదే ఏట అధికార భాషాసంఘ పురస్కారాన్ని కూడా స్వీకరించారు వెంకన్న. సంత్ రవిదాస్ ట్రస్టు వారు గండ పెండేరంతో పాటు కవిరాజ బిరుదాన్ని కూడా 2008లో అందజేశారు.

కోదాడలోని స్పృహ సాహితీ సంస్థ 2009లో గోరటి వెంకన్నకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. ప్రసిద్ధ కన్నడ కవి లంకేష్ స్మారక సంస్థ ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డును వెంకన్నకు ప్రదానం చేసింది. 2005లో సదాశివ పురస్కారాన్ని, 2012లో గుడిహాళం రఘునాథం పురస్కారాన్ని స్వీకరించారు వెంకన్న. అమెరికాలోని 'ఆటా', లండన్‌లోని 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్' సంస్థలు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశాయి. 2002లో విశాలాంధ్ర విజ్ఞాన సమితి పురస్కారాన్ని పొందారు. ఆయన రాసిన 'అలసెంద్రవంక' పాటల పుస్తకానికి కరీంనగర్‌లోని సాహితీ గౌతమి సంస్థ గంధ్ర హనుమంతరావు స్మారక సాహితీ పురస్కారాన్ని అందజేసింది. 2015లో 'బొవెరా' అవార్డును, అదే ఏట సినీ కమలం అవార్డును అందుకున్నారు. అదే ఏట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాన్ని అందజేసింది. సుప్రసిద్ధ సాహితీవేత్త కాళోజీనారాయణరావు పేరిట తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక అవార్డును 2016లో స్వీకరించారు. చెరువుపై ఆయన రాసిన పాటలకు తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పురస్కారాన్ని అందజేసింది. గోరటి వెంకన్న రచనలను వివిధ పాఠ్యపుస్తకాల్లోనూ చేర్చారు. ఆయన రాసిన 'పల్లె కన్నీరు పెడుతుంది' పాటను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సార్వత్రిక పాఠశాల సిలబస్‌లో చేర్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ డిగ్రీ సిలబస్‌లోనూ, పలు ఇతర విశ్వవిద్యాలయాల సిలబస్‌లోనూ ఆయన రచనలకు స్థానం కల్పించారు.

గోరటి వెంకన్న సాహిత్య కృషిపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. మౌలానా అబుల్ కలాం ఉర్దూ విశ్వవిద్యాలయం, 'ఇఫ్లూ', ఉస్మానియా మొదలైన విశ్వవిద్యాలయాల్లో ఆయన సాహిత్య కృషిపై జరిగిన పరిశోధనలకు ఎం.ఫిల్., పిహెచ్.డి. పట్టాలను అందజేశారు. దక్షిణాఫ్రికా, అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కువైట్, సింగపూర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్య టించి, తెలుగు పాటను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లారు వెంకన్న.

పల్లె ప్రేమికుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా పీడిత జనాన్ని తన పాటలతో చైతన్య పరిచే గోరటి వెంకన్న పదునైన పాట ఆబాల గోపాలాన్ని అలరిస్తూనే ఉంటుంది.



- డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు
9441046839

ధ్వంస ధ్వని

అలను తాకి ఆలకించు
అపురూప నాదాలు
ధరణినాస్వాదించు
దాగి వుంది మమత
అందలాన్ని ఆహ్వానించు
అందించును పులకరింత
అగ్నినారాధించు
యజ్ఞమై మేల్కొలుపు
గాలి ని శ్వాసించు
గాంధార్వమై పలుకు
ప్రకృతిలో వనరులన్నీ
పరహితమే కోరు
మానవుడికేమయింది
ఇంత దగాకోరు !
హద్దులు దాటిపోయె
అత్యాశా వికారాలకు
అవధులు కూలిపోయె
పంచభూత ప్రాకారాలకు
ఏ మతం నేర్పుతుంది
అంతులేని అనురాగం
'ధ్వంస ధ్వనే' నేడు
'హంసధ్వని' రాగం
మనిషి జన్మే నీది!
మరి మానవత్వమేదీ ?

-మాయకుంట్ల నారాయణరెడ్డి
9989686603

నీవు చేసిన పనినే
నీవు చెయ్యనేలేదని
అబద్ధమాడుతున్నావంటే
నీవు చేసిన పని- 'తప్పు' అని
నీవూ అంగీకరిస్తున్నావని అర్థం.
అంతేగాక, ఇవతలి వారిని
అగౌరవపరస్తున్నావనీ గూఢార్థం.
మరో కోణంలో వీళ్లకి
భయపడుతున్నావనీ దాని మూలాన
అవమానపరుస్తున్నావనీ లోలోపలి భావం.
అంతిమంగా నీలో ప్రేమ
అసలేలేదని అంతరార్థం.

-మునిమడుగుల ఫిలాసఫీ

ఆహ్వానం
దక్కన్ సాహిత్య సభ
DECCAN SAHITYA SABHA



పెన్నా శివరామకృష్ణ
రచించిన
'ఎన్.గోపి కవితా తత్త్వ వివేచన'
విమర్శ గ్రంథం ఆవిష్కరణ
2 జనవరి, 2020 గురువారం రోజున, సాయంత్రం 5 గం. లకు,
ఎన్.బి.టి హాల్, ఎ.ఎమ్.ఎస్ క్యాంపస్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్
ముఖ్య అతిథి, ఆవిష్కర్త
డా. కె.వి. రమణాచారి ఐ.ఎ.ఎస్ (విశ్రాంత)
తెలంగాణ ప్రభుత్వ సలహాదారు
అధ్యక్షులు
డా. పత్తిపాక మోహన్
కార్యక్రమాధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా
కృతి స్వీకర్త
శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్
విశ్రాంత ఐ.ఎఫ్.ఎస్ అధికారి
గ్రంథావలోకనం
డా. ఎస్. రఘు
అధ్యక్షులు, తెలుగుశాఖ, కోఠి మహిళా కళాశాల, ఉ. వి

నిజాయి!

గాయం మామూలే హృదయానికి-
పలుకుల ములుకులు గుచ్చినప్పుడల్లా.
చంకనెత్తుకుంటే నెత్తినెక్కు-
నక్కజిత్తులన్ని తప్పక అణగద్రొక్కు.
కాలం ఇంద్రజాలం-
అది సుఖ దుఃఖాలకు ఆలవాలం.
గుప్పిటి కడలి గుండె-
ఉప్పెనై రెప్పలు దాటె వెతలగంగ.
చితులు దాటుకొని నీతో-
నాస్మృతులు నీ అంతరాత్మగా దిగంతాలకు.
విధికి ఎదురీదే రైతు-
వీధిపాలవకపోతేనే పాలన.
ఏ 'దిశ' కో ఈబేల-
ఒంటరితనమే వెంటరాగా.
బెలూనై తేలిపోతా-
బాల్యం ఆటల చోటుకి పిలిచినప్పుడల్లా.
మనసుకు ముసుగులేస్తాం-
మేకపోతు గాంభీర్యంతో కోతలుకోస్తూ.
కన్నీరెప్పుడూ ఉప్పగానే-
అవి ఆనందభాష్పాలై పెల్లుబికినా.
బుట్టలో పడేస్తుంది డబ్బు-
శాంతిని చెత్తబుట్ట పాల్జేసే, వీడని మబ్బు.
ఉన్నదంతా ఊడ్చుక పాయే-
పందెం తంతే,అంతేమరి.

-డా॥గొల్లపెల్లి రాంకిషన్
9849693324.

కవుల అంతరంగం నుండి జాలువారిన...

దేశభక్తి భావ తరంగాలు...!

తమ హృదయ సాగరాన సవ్వడి చేసే దేశభక్తి భావ తరంగాలను అక్షరాల్లో బంధించి.. భావి తరాలకు అందించాలన్న సత్సంకల్పంతో వివిధ కవులు రాసిన కవితలతో కవయిత్రి, స్వర్ణపుష్పం మాస పత్రిక సంపాదకులు డా॥ మంగళ మక్కపాటి "స్మరిద్దాం ఈ వేళ" పేరుతో దేశభక్తి గేయ కవితా సంకలనాన్ని వెలువరించారు. అణువణువున దేశభక్తిని పుణికి పుచ్చుకున్న డా॥ మంగళ మక్కపాటిగారి సంపాదకత్వంలో వెలువడిన ఈ గ్రంథంలో ఆయా కవులు.. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావన కల్పించేందుకు.. ఇందులోని గేయాలకు అక్షరాకృతినిచ్చారు. సుందర సస్యశ్యామలమైన మన భారతదేశం విశ్వానికే ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తూ కవులు అక్షర కుసుమాలతో భరతమాత పాదాలను అభిషేకించారు. దేశం పట్ల శ్రద్ధాభక్తులు కలిగించడమే ధ్యేయంగా ఇందలి రచనను కవులందరు కొనసాగించారు.

సదా నీ ధ్యాసలో.. నీ సేవలో అనే భావన మనందరిలో కలిగించేందుకు డా॥ మంగళగారు చేసిన కృషి అభినందనీయం.

దేశభక్తి అంటే ఏడాదికి రెండుస్తారు జండా వందనం చేయడం మాత్రమే కాదు.. ఎంతో మంది త్యాగం వల్ల సమకూరిన స్వాతంత్ర్యాన్ని శాంతియుతమైన వాతావరణంలో మనందరం అనుభవించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అవినీతి, అభద్రత అనలే లేని భారతావని నిర్మించాలన్న బలమైన ఆకాంక్షతో ఇందలి గేయాలకు ఆయా కవులు అక్షరాకృతినిచ్చారు.

అవనిలోన అందమైన లోగిలి భరతావని అంటూ **గల్లామాధవి రాస్తే..** మనదేశ గొప్పదనాన్ని ప్రస్తుతిస్తూ **సత్య నీలిమ** తమ కవితను కొనసాగించారు. జయము జయము భరతమాత అంటూ **కుడికాల "సరోజనార్థిన్" పంశీధర్** నినదిస్తే.. మన సంస్కృతీ సంప్రదాయాలను కొనియాడుతూ **అట్లూరి వెంకటరమణ** తమ భావాలను మనతో పంచుకున్నారు.

బాధ్యయుత పౌరులుగా మెలగాలని **ఉండవల్లి సుజాతమూర్తి** కాంక్షిస్తే.. స్వేచ్ఛాభారతిని కోరుకుంటూ **బత్తులూరి నాగబ్రహ్మచారి** రాశారు. కవి **అమరకుల** తమ కవిత ద్వారా దేహమంతా దేశభక్తిని నింపుకొమ్మని హితవు పలికారు.

నేడు స్వాతంత్ర్యపు చెరసాలలో బందీలమై చిక్కి పోయామని **పాలకుర్తి నాగజ్యోతి** అభిప్రాయపడ్డారు. గాంధీతాతపై ఓ గేయం రాసి **తాండ్ర చిరంజీవి** మెప్పించారు. **డా॥ ఎన్.వి.ఎన్.చారి** నమో నమో భారతీ.. సుమధుర సుమహారతి అంటూ అక్షరహారతి పట్టారు. సృష్టికి మూలం నవ్యభారతం అంటూ "ఆది ప్రణవనాదం" గేయాన్ని **డా॥ మంగళ** తీర్చిదిద్దారు. దేశ సౌభాగ్యమే మన ధ్యేయమని చాటుతూ విజయ కేతనం ఎగురుతోందని **మూర్తి శ్రీదేవి** అంటే.. **అవేరా** ముప్పన్నెల జెండాను తమ గేయంలో అందంగా ఆవిష్కరించారు. భరతమాతకు ముద్దు బిడ్డలం అంటూ భారతమాతకు **విద్వాన్ కోట శ్రీరామచంద్రమూర్తి** వందనాలు సమర్పించారు. భారతజాతి పౌరులమంటూ.. **మద్దిరాల సత్యనారాయణరెడ్డి** స్వాభిమానాన్ని చాటుకున్నారు. ఇది పవిత్ర భారత దేశమంటూ **ఉమాదేవి ఇల్లెందుల** తమ కవితను ప్రారంభించారు.

నీ త్యాగ జీవితం అనితర సాధ్యం అంటూ గాంధీజీవి స్మరిస్తూ **పుల్లా రామాంజనేయులు** రాస్తే.. జెండా వైశిష్ట్యాన్ని **అభిరామ్** తమ కవిత ద్వారా చాటిచెప్పారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను మరువవద్దని **శ్రీదేవి సురేష్ కుసుమంచి** హితవు పలికారు. జీవన విధానంలో భారతదేశాన్ని అనుసరించాల్సిందే ఈ జగతి అని **అతామె రసూల్** తేల్చిచెప్పారు. కార్గిల్ వీరులను స్మరిస్తూ.. **ఏ. సత్యరాజేశ్** రాస్తే.. వీర జవానులకు జోహార్లు సమర్పిస్తూ **రంగరాఘవ** రాశారు. నా భారతం.. పుణ్యచరితం అంటూ **మాధవీలత** కవితను రాస్తే.. **పార్వతి సత్యనారాయణ చందు** తమ కవిత



ద్వారా అమరుల త్యాగాలను స్మరించారు. నా దేశం చాంగుభళా అంటూ కీర్తిస్తూ **'సస్యశ్రీ'** రాస్తే.. జాతీయ గీతం మనందరిలో ఐక్యతను పెంచిందని **'శాలిని'** పేర్కొన్నారు. **సింగిరెడ్డి మన్మంతరెడ్డి** ముప్పన్నెల జెండాను తమ గేయంలో ఆవిష్కరిస్తే 'ఇది నా దేశం" అంటూ **జనశ్రీ కుడికాల జనార్దన్** తమ గేయాన్ని ప్రారంభించారు. అందరి అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం కావాలని **అరుణజ్యోతి** ఆకాంక్షించారు.

తుమ్మవరపు వెంకటసాయి సుచిత్ర జగజ్జేత భారతి అంటూ నినదిస్తే.. ఆకాశం పిక్కటిల్లేలా.. భరతమాతకు జై కొట్టండని **నర్రా ప్రవీణ్‌రెడ్డి** పిలుపునిచ్చారు. దేశభక్తి గుండెలనిండా ఆనాడు.. దేశభక్తి పెదవులపై మాటలే ఈనాడు అంటూ **వేంకటకృష్ణ ప్రగడ** రాస్తే.. వీర సైనికుల సాహసాలను కీర్తిస్తూ **పెద్దోజు నరేశ్** తమ కవితను తీర్చిదిద్దారు. ఎగరాలోయ్ ఎగరాలి.. స్వాతంత్ర్యపు జెండా ఎగరాలని **పున్న విజయలక్ష్మి** స్వాభిమానాన్ని చాటి చెప్పారు. ఆనందాల నా లోగిలి నా భారతి అంటూ **నాయిని** కవిత రాస్తే.. మన ముప్పన్నెల జెండాను త్యాగధనుల కేతనంగా **కిలపక్తి దాలినాయుడు** అభివర్ణించారు.

చెరుకు మహేశ్వర శర్మ అందరం దేశభక్తి గల విజ్ఞులమవ్వాలని పిలుపునిస్తే.. మనజెండా గురించి తమ కవితలో నిక్షిప్తం చేశారు. ఇలా పైవారితో పాటు.. **ఐలయ్య, గొట్టుముక్కుల గోవిందు, జైహింద్, డా॥ సమ్మెట విజయ, వినీల దుర్గ, సాగర్ల సత్తయ్య, వై.కె. సంధ్యశర్మ, రావూరి వనజ, మధుకర్ వైద్యుల, సముద్రాల శ్రీదేవి, సింగరాజు శ్రీనివాసరావు, ఎం. విష్ణు, సాయిభరత్, గాలి లలిత ప్రవల్లిక, తులసి వెంకటరమణాచార్యులు, జె. లింగమూర్తి, వాణిగొర్తి, దొంతర బోయిన దైవాధీనం, బాటసారిజి, దారల విజయకుమారి, దేవివనిత, గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, మన్నె (పిన్నక) లలిత, టి. సుధారాణి, శీలా జయచంద్ర, గోగులపాటి కృష్ణమోహన్, ఉప్పరి తిరుమలేష్, కొప్పోలు యాదయ్య, ప్రభాశాస్త్రి జోశ్యుల, బొల్లినేని, రాచమళ్ళ దేవయ్య, కుమారి పూజితారావు మక్కపాటి, అభిలాష, జె.లింగమూర్తి, కె. చింతాలక్ష్మీ నారాయణ, వి. సునంద, యలమర్తి అనూరాధ, జయవాసు ఆంగోతు, ఎం.డి. అబ్దుల్ రషీద్, ఉప్పలపద్మ, భానుశ్రీ కొత్వాల్, వినీల దుర్గ, తిరునగరి శరత్‌చంద్ర, అయిత అనిత, లలితారెడ్డి, నన్నపురాజు విజయశ్రీ, మావిశ్రీ మాణిక్యం, జంపని శ్రీనివాసమూర్తి, డా॥ ఎ. రామలింగయ్య, ఎం. రామదాస్, ఎ. ప్రభాకరాచారి, రామారత్నమాల, రానాశ్రీ పి. సాంబశివరావు, పి.వి.ఎల్. సుజాత, నాగమంజరి గుమ్మారి, ఎం. ప్రమోద్ కుమార్, నాగమోహన్ కుమార్ శర్మ, జి. శ్రీను, జి.ఎస్. రామకృష్ణ, ఆర్. చెన్నయ్య, పి. లక్ష్మీరాజం, లీలారెడ్డి, గంజి భాగ్యలక్ష్మి, జి. శాంతారెడ్డి** తదితరులు రాసిన కవితలు ఈ సంకలనానికి నిండు శోభను కూర్చాయి.

దేశభక్తిని ప్రబోధించే గొప్ప సంకల్పంతో ఈ సంకలనాన్ని తీర్చిదిద్దిన సంపాదకురాలు డా॥ మంగళ మక్కపాటి గారికి అభినందనలు తెలుపుదాం.

హృదయభారతి ప్రచురణకర్తలకు కృతజ్ఞతలు తెలుపుదాం. ఇందులోని చాలా కవితల్లో కనీస ప్రమాణాలు పాటించక పోయినప్పటికీ.. కవిత్వాంశ కొరవడినప్పటికీ.. ఆయా కవులు ప్రకటించిన దేశభక్తిని ప్రశంసించి తీరుతాం.

కొత్తగా కలం పట్టినవారు ఇంతటితో ఆపకుండా.. రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తారని ఆశిద్దాం. పాత వారందరు మరింత బలమైన కవిత్వాన్ని అందించగలరని విశ్వసిద్దాం.

ప్రతులకు: హృదయభారతి
చారిటబుల్ ట్రస్ట్, 3-10-21/సి
గోఖ్లేనగర్, రామంతాపూర్
హైదరాబాద్-13.వెల: 100/-
సెల్: 9666545202

-దాస్యం సేనాధిపతి
94405 25544

మద్యాన్ని మానండి ఆరోగ్యంగా జీవించండి

మద్యమనే మహమ్మారిబారిన పడొద్దు
ఆ మాయావి ఊబిలో దిగొద్దు
పరిచయానితో ఆరంభమై, ఆపై
వదలిపెట్టని పిశాచి అది, రుచిలేని అశుచది.

తీసుకున్నప్పుడు తెలియనిది
తర్వాత దాని గుణము తెల్పేది
వేర్వేరు రూపాల్లో కోకల్లలుగా ఊరించి
వేలవేల జీవితాన్ని బలిగొన్న-మందేనిప్పు అది.

మనిషిని రాక్షసుడ్ని చేసి
మనిషి పతనానికి నాంది పలికేది
బహు ప్రమాదకారి అది
మనిషి మాన, ప్రాణాలను హరించే
హాలాహలము
మనిషిని నిలువునామ్రింగే గరళము.

మద్యానికి అలవాటు పడినవారి
జీవితము అధోపాతాళమే
నివారణే లేని పెద్ద రోగమే

విషము చిమ్మిన పాము విషముకైనా
విరుగడ వుంటుందేమో, మద్యమనే
విషమునకు విరుగుడు వుండదు.

మద్యమునకు అలవడిన వారి
కుటుంబాలలో రేగేను కలతలు
చెలరేగేను అనుమానపు అగ్నిశిఖలు
బందువులు, మిత్రులు, సోదరులు
చివరకు తల్లి, భార్య కూడా బాధితులై
అసహ్యాయించుకొనే నికృష్ట జీవితము

మద్యము తీసుకొనేవారి జీవితము
మద్యపాన సేవనము వల్ల
కరిగిపోవును ఆస్తులు-కర్పూరమువలె
చెదరిపోవును మంచితనము-గాలివానవలె.
వెడలిపోవును అందరు ఒంటరిని చేసి
తరిగిపోవును ఆయువు-ఆరిపోతున్న దీపమువలె

మానవ సమాజములో మార్పుకోసం
ఆరోగ్యంగా, హార్థికంగా చేర్పుకోసం
రండి, కల్సిరండి-మద్యపాన నిషేధంపై
సమరం సాగిద్దాం-మద్యాన్ని మాన్పించి
మనుష్యులందర్ని ఆరోగ్యంగా వుంచేందుకు
ముందడుగు వేద్దాం-వేయిద్దాం.

- విశ్వనాథ నరసింహం
సెల్: 9490971589

ఆడపిల్ల అంతరాత్మ

అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే
స్వాతంత్రమన్నాడు మహాత్మా
ఎప్పుడొస్తుంది స్వాతంత్ర్యం
అని ప్రశ్నిస్తుంది ఆడపిల్ల అంతరాత్మా ?

మంచితనాన్ని మానభంగం చేసారు
మానవత్వాన్ని కాల్చి బూడిద చేశారు
భారతీయులందరూ నా సహోదరులు
అనలేని అనైతికం
ఆడదిలో అమ్మను చూడలేని మూర్ఖత్వం

ఆకాశంలో చుక్కలా మెరవాలనుంది
కానీ కోర్కెల బడబాగ్నిలో
మసి చేసి, నుసిచేసి, చుక్కల్లో కలిపేస్తున్నారు
ప్రకృతిలో ఓ ఆకృతినై మురవాలనుంది
కానీ ఆధిపత్యం నీడల్లో రక్కేసి తొక్కేసి
పంచ భూతాల్లో కలిపేస్తున్నారు !

మృగత్వం వెర్రి తలలు వేస్తుంది
మధత్వం విర్రవీగుతుంది.
కామాంధుల వేటుకు సభ్య సమాజం
సిగ్గు పడుతోంది.
అవయవాల పోటుకు అమృతనం ఏడుస్తుంది,
ఎంత కాలం
ఈ ఆరని మంటల ఆడతనం జ్వాలలు
ఎంత కాలం
ఓరిమి సహించే నారీ జన్మం బలులు
మారాలి ఈ అమానుషత్వపు స్వార్థం
వినిపించాలి మనిషితత్వపు స్వేచ్ఛా గీతం
వనితలకు ఓదార్పునిచ్చే రాతలు వద్దు
జీవితాలకు భరోసానిచ్చే చేతలే ముద్దు

.-సముద్రాల శ్రీదేవి
9949837743

పుస్తక సమీక్షలు

తుషార బిందువులు...



ప్రకృతినే ఆరాధ్యదైవంగా భావిస్తూ.. ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర స్వామిఆరిని తమ ఇలవేలుపుగా కొలుస్తూ.. మనసున తలచిన వెంటనే.. ఆ భగవంతునిపై కవితలల్లుతూ తమ భక్తి శ్రద్ధలను ప్రదర్శించుకుంటున్న కవయిత్రి శ్రీమతి పత్తిపాటి రూపలతగారు **'తుషార బిందువులు'** పేరుతో ఓ పుస్తకాన్ని వెలువరించారు. తెలుగు భాషను కాపాడుకోవాలన్న సంకల్పం బలంగా ఉన్న ఆమె కవిత్వ సృజనలో ఆనందంగా మునకలు వేయడం అభినందనీయం. అంతర్జాల "నేటి కవిత" సమూహంలో కవిత్వంతో పాటు సమీక్షలు చేస్తున్న ఆమె తమ మానస సరోవరంలో ఆవిర్భవించే ప్రతి కవిసుమాన్ని శ్రీవారికి సమర్పించే సుగుణాన్ని సొంతం చేసుకోవడం అభినందనీయం. కవిత్వ సృజనకే పరిమితం కాకుండా ప్రకృతిని అమితంగా ప్రేమించే రూపలతగారు ప్రకృతి కన్యను తలచుకుంటూ ముందుకు సాగుతూ.. అంతరంగంలో సవ్వడి చేసే ఆలోచనలను అక్షరాల్లో బంధించడం విశేషం! అందమైన ముఖ చిత్రంతో ముసాత్తబై వచ్చిన 'తుషార బిందువులు' పుస్తకంలో.. రూపలతగారి ఆధ్యాత్మిక చింతనను ఉత్తమ వ్యక్తిత్వాన్ని ఉన్నతమైన భావాలను చూస్తాం. రూపలతగారి జీవిత భాగస్వామి పి. మురళి, ప్రియ పుత్రిక పి. చందనల సహకారంతో రచనా వ్యాసంగంలో తమ సృజనాత్మక ప్రతిభను చాటుకుంటున్న ఆమె పుణ్యక్షేత్రమైన తిరుపతికి చెందినవారు. చిన్నప్పటి నుంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పెరిగిన రూపలతగారు ఏడుకొండల వేంకటస్వామి యొక్క వైశిష్ట్యాన్ని తిరుమల తిరుపతి పవిత్రతను.. గొప్పదనాన్ని విభిన్నమైన కోణాల్లో ఈ పుస్తకం ఆవిష్కరించారు. అంతేగాక శివునిపై, శ్రీకృష్ణునిపై రచనలను ఇందులో పొందుపరిచారు. గ్రంథం చివరన వచన కవితలకు కూడా చోటు కల్పించారు. ఈ పుస్తకంలో.. పద్మావతి అమ్మవారిని పారన లోచనిగా, కన్నుల్లో అమృతాన్ని కురిపించే అమృతవల్లిగా, కోనేటి రాయుడు మెచ్చిన ఓ ముగ్ధ మోహనాంగిగా చిత్రించిన తీరు బాగుంది. పాలకడలిలో ఉద్భవించిన పరమపావని శ్రీ మహాలక్ష్మిని భక్తులను బ్రోచేటి కనక మహాలక్ష్మిగా, సిరిసంపదల నొసగే శ్రీదేవిగా, కరుణించి బ్రోచేటి సౌందర్య లక్ష్మిగా ఆవిష్కరించారు. కొండలలో కొలువైన కోనేటి రాయునికి నీరాజనం సమర్పించారు. తిరుమల గిరులలో తన రూపమును చూపించే శ్రీ వైకుంఠవాసుని ప్రాశస్త్యాన్ని వివరించారు. ఏడుకొండల నడుమ వున్న హరివాసాన్ని.. బ్రహ్మీ ముహూర్తాన సుప్రభాత గీతాలాపన, తదితర అంశాలతో తిరుమల వైభవాన్ని అక్షరాల్లో ఆవిష్కరించారు. స్వామి వారికి సంబంధించి.. తిరుమల.. తిరుపతికి సంబంధించిన అనేక విషయాలను ఈ పుస్తకంలో నిక్షిప్తం చేశారు. రూపలతగారు స్వామివారిని తమ అక్షర సుమాలతో అభిషేకించారు. స్వామివారి వైదుర్యాల ధగధగలను, శ్రావణ, మార్గశిర మాసాల్లో.. తిరుమల అందాలను అందంగా తమ రచనల్లో చిత్రించారు. అందమైన శేషాద్రి పర్వతాలు మహిమాన్వితమైన మహాద్వారం.. శ్రీహరి హృదయ నివాసినిగా శ్రీ మహాలక్ష్మిని అద్భుతంగా ఆవిష్కరించారు. చక్రస్థానం, సూర్యప్రభ, గరుడవాహనం, వీణాపాణి, బ్రహ్మోత్సవం, మహా సంప్రోక్షణం వంటి అంశాలను ఈ పుస్తకంలో రేఖామాత్రంగా పొందుపరిచారు. ఇంకా శ్రీ కృష్ణుని గురించి, బృందావనం గురించి, రాధాకృష్ణుల గురించి, వివరించారు. మోహన రాగం, గోదా కళ్యాణం, కృష్ణరూపం, శ్రీరంగం, శ్రీరంగ నాధస్వామి, శ్రీ రంగ నాయక, గోదాదేవి, కృష్ణుని తత్వము- విష్ణురూపం.. గోపికలు వంటి శీర్షికలతో చక్కని సమాచారాన్ని ఈ పుస్తకంలో నిక్షిప్తం చేయడంలో రూపలత గారు సఫలీకృతులైనారు.

గోదాదేవి అంతరం.. మార్గశిర మాసవ్రతం వంటి అంశాలు.. శరధృతువు లో వచ్చే.. శరన్నరాత్రి సంబరాలను చక్కగా ప్రస్తావించారు. పై వాటితో పాటు.. సర్వ మంగళ స్వరూపుడగు శివుడుపై రాసిన అంశాల్లో.. భోళాశంకరున్ని, శివతాండవాన్ని, లింగోద్భవాన్ని, కాశీ పుణ్యక్షేత్ర వైభవాన్ని, జ్యోతిర్లింగాల వైశిష్ట్యాన్ని, ఇలా ఆది అంతం లేని శంకరుని మహిమ లను అక్షరాల్లో ఆవిష్కృతం చేశారు.

ప్రణవనాదంగా భాసిల్లే ఓంకారం, దశావతారాలు, కలియుగం కల్కి అవతారం, వంటి అంశాలను రూపలత గారు ఈ పుస్తకంలో చేర్చి నిండుదనాన్ని కూర్చారు.

మంచి తనముతో అన్నీ సాధించగల మన్న గొప్ప సందేశంతో రూపలతగారు తమ రచనను కొనసాగించారు.

వచన చేసే మనిషి బ్రతుకు తాత్మాలి కంగా హంసతూలికా తల్పం అయిన్నపటికీ.. అది ఎప్పటికైనా కింద పడేయటం తథ్యం అని తేల్చి చెప్పారు. ప్రేమాభిమానాలు.. ఆత్మీయ, అనురాగం, కలిగిన సమాజాన్ని కాంక్షిస్తూ తమ భావాలను మనతో పంచుకున్న రూపలతగారికి శుభాకాంక్షలు తెలుపుదాం. ఇంకా ఆధ్యాత్మిక సంబంధ రచనలేకాక.. ఇందులో అర్థాంగి, స్వార్థం మనస్సులోతుల్లో, నాన్న, బ్రతుకు చిత్రం, పల్లె లేచింది, తొలకరి, మనసు చప్పుళ్ళు, జీవిత సాగరం, వెన్నెల బాధ, గమ్యం, అమ్మాయి, మలయ సమీరం, జీవన సరళి, అమ్మ, యువతా మేలుకో, తదితర శీర్షికలతో సమాజికాంశాల కవితల్ని కూడా పొందుపరిచారు.

ఇలా అవీ, ఇవీ, అన్నీ అన్న చందంవోలే ఆధ్యాత్మిక రచనలను.. సామాజికాంశ రచనలను ఇందులో పొందుపరిచారు.

అయితే ఆధ్యాత్మిక రచనలను ఓ వరుస క్రమంలో పొందుపరిస్తే బాగుండేదని పాఠకులకు అనిపించినప్పటికీ.. ఆమె కవర్ పేజీ వెనుక పేర్కొన్నట్లు.. తన మనసున తలచిన వెంటనే భగవంతునిపై కవితలు రాశారని మనం గ్రహిద్దాం..

మున్ముందు నిర్ణీత సాహితీ ప్రక్రియలో తమ సృజనను చాటుకుంటారని ఆశిద్దాం. ఇలా రెండు మూడు ప్రక్రియలు ఒకే పుస్తకంలో పొందుపరచరని విశ్వసిద్దాం.

ప్రతులకు: శ్రీమతి పత్తిపాటి రూపలత
తిరుపతి. వెల: అమూల్యం
సెల్: 7981869041

-దాస్యం సేనాధిపతి
94405 25544

మార్పు ఇంకెన్నాళ్ళు

ముక్కుపచ్చలారని వయసులో
చిన్నారులను చిదిమివేసి అత్యాచారానికి
వేటాడే పశుతత్వం ఇంకెన్నాళ్లు?
కాపాడే మానవత్వం కనిపించెదెప్పుడు?
నడిబొడ్డున నయవంచనతో పోకిరీలు
రోడ్లపైన విచ్చలవిడిగా విహరిస్తు
కళాశాలల్లో కామాంధుల తాకిడి ఇంకెన్నాళ్లు ?
శిక్షించే మానవత్వం కాన వచ్చేదెప్పుడు?

అరణ్యంలోని మృగాల్లా వేటాడుతూ
పట్టపగలే బహిరంగంగా సాటి
మనుషుల్ని హత్య చేసే దుర్మార్గుల
దుశ్చర్యలు ఇంకెన్నాళ్లు?
రక్షించే మానవత్వం కాన వచ్చేదెప్పుడు?

బాల్యంలో పాఠ్యాంశాలు చదవాల్సిన
వయసులో రెక్కలు ముదరని చేతులతో
పనులు చేయించే దౌర్భాగ్యం ఇంకెన్నాళ్ళు
కరుణించే మానవత్వం కాన వచ్చేదెప్పుడు?

ధనవంతులను దోపిడీ చేయడానికి
సంబంధాలను విడదీస్తూ
హింసించే కీచకత్వం ఇంకెన్నాళ్ళు?
కాపాడే మానవత్వం కాన వచ్చేదెప్పుడు?

-కమ్మరి శ్రీనివాస చారి
9177324124

వాడే...వీడు

చేతిలోని పుస్తకంలోని
అక్షరాలను చదవడంలేదు వాడిపుడు

అందులో దాగిన
అంతు బట్టని అంతర్ రహస్యాన్ని
వెదుకుతుంటాడు

వాడి కళ్ళముందు కనబడే
అమ్మను సైతం లెక్కచేయడు

ఆమెలో దాగిన ఆడతనాన్ని
నికృష్టపు కళ్ళతో అణువణువు తడుముతుంటాడు
వాడి పక్కన నడిచే ఏ ఆడదైనా వాడికి పర్వాలేదు

వాడికి కావలసిందల్లా
కామంతో రగిలే కోరికలను
తీర్చుకునేందుకే రోజుల తరబడి ఆరాటపడుతున్నాడు
చేతిలో గంటలకొద్ది ఒదిగిపోయేసొల్లు
సోదులు చెప్పె సెల్లుంటే చాలు

వొళ్ళు మరచిపోయి
అశ్లీల చిత్రాల మీద
రోజంతా అలసట లేకుండా కళ్ళతుకేస్తాడు

వాడు వీడనే
తేడాలేదిపుడు 'మగ'
అనే మాట వినపడగానే
ఆలస్యం చేయకుండా
అనుమానించాల్సిన
అవసరం వచ్చేసింది

అవసరం కొద్ది
ఆడవాళ్ళకు తోడుండే
వాడు మంచోడో
కాదో అనే ఫలితాన్ని
క్షణాల్లో తేల్చే లేజర్
ఎక్స్ రేలు కనిపెట్టాలి!!

-జవేరియా
9849931255

శారదాంబ శతకము...

పాలమూరు మహిళా సాహితి సమితి అధ్యక్షురాలు శ్రీమతి రావూరి వనజగారు వృత్తిరీత్యా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలు... రచనా వ్యాసంగాన్ని ప్రవృత్తిగా మలచుకున్నారు. తెలుగు సాహితీ పీఠము వారి ఆధ్వర్యంలో వనజగారు డా॥ నలవోలు నరసింహారెడ్డి గారి ద్వారా తెలుగు లో ఛందోబద్ధ పద్య రచన గురించి తెలుసుకు న్నారు. అనతి కాలంలోనే.. ఆట వెలదిలో ఓ పద్య కావాన్ని 'శారదాంబ శతకం' పేరుతో సాహితీ లోకానికి అందించడం అభినందనీయం. దేవీ శతకాల పరిధిలో వచ్చే విధంగా వనజగారు శారదాంబ శతకం వెలువరించినప్పటికీ.. శారదాంబను కొలుస్తూ రాసిన భక్తి శతకం కాదు.. సామాజికాంశాలకు కూడా చోటు కల్పించారు. దైవభక్తితో పాటు దేశ భక్తిని పెద్దల ఎడ తల్లిదండ్రుల యెడ శ్రద్ధాభక్తులు కలిగి ఉండే విధంగా ఇందలి పద్యాలను రచించారు. మాతృభాష యొక్క ఔన్నత్యాన్ని, అన్నదాత యొక్క గొప్పదనాన్ని, ప్రకృతి సంపద యొక్క అవసరాన్ని నొక్కి చెబుతూ తమ భావాలను ఆటవెలదుల ద్వారా మనతో పంచుకున్నారు. ఇందలి పద్యాలు చక్కని సందేశాలతో పాటు.. మంచి నీతిని మోసుకొచ్చాయి. ఆత్మయే పరమాత్మ అనీ.. జీవారాధనమే శివారాధనమనే భారతీయ

తత్వాన్ని చక్కగా తమ పద్యాల్లో ప్రతిబింబం పజేశారు. సరళత్వానికి పెద్దపీట వేస్తూ రచించిన ఇందలి పద్యాలు సామాజిక చైతన్యానికి.. నైతికతను పెంపొందించడానికి.. అందరినీ సదాచార సంపన్నులుగా మలచడానికి ఉపయోగ పడతాయి!

'సకల కళల రాణి శారదాంబ' మకుటంతో వనజగారు తొలుత విఘ్నేశ్వరున్ని, ఆ తర్వాత సరస్వతీ అమ్మవారిని తలుచుకుని తమ పద్యాలకు శ్రీకారం చుట్టారు. అటుపిమ్మట.. అమ్మా నాన్న గురువుల పట్ల భక్తి ప్రపత్తులను చాటుకుంటూ.. రచనను కొనసాగించారు. స్వర్గీయ డా॥ కపిలవాయి లింగమూర్తిగారి ఆశీస్సులను పుష్కలంగా అందుకున్న వనజగారు.. నలవోలు నరసింహారెడ్డిగారి మార్గ దర్శనంలో ఛందోబద్ధ పద్యాల రచనలకు ఉపక్రమించారు.

"పుడమి, కన్నతల్లి పూజ్యనీయులు గదా!
వారికన్న గొప్ప వారలెవరు?
ధరణిలోన వారుదైవ సమానులు
సకల కళల రాణి శారదాంబ" అంటూ పుడమి మరియు కన్నతల్లి పట్ల కవయిత్రి తమ గౌరవ భావాన్ని చాటుకున్నారు.

"విద్య జాడనేడు పెద్ద వ్యాపారమై
సంఘమందు వెలిసె స్వార్థముగను
సంఘ హితము గోరు చదువులవసరమ్ము
సకల కళల రాణి శారదాంబ! అంటూ విద్య వ్యాపారంగా మారిందని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. స్వార్థం విడనాడి.. సమాజహితం కోరే చదువులను ఆకాంక్షించారు.

"రైతన్నను ఉన్నతంగా చిత్రిస్తూ రాసిన పద్యంలో..
హృదయమందు బాధ పదిలముగను దాచి
బువ్వ బెట్టునట్టి బుద్ధిజీవి
కర్షకుండె యిలను కారుణ్య మూర్తియౌ
సకల కళలరాణి శారదాంబ" అని రాయడం బాగుంది.

"చక్కనైన భాష చిక్కనౌ మన భాష
తేనెలూరు భాష తెలుగు భాష
మధురమైన భాష మమత నేర్పిన భాష
సకల కళల రాణి శారదాంబ" అంటూ తెలుగుభాష యొక్క మాధుర్యాన్ని తెలియ జెప్పారు.

'పగను బెంచుకోకు ప్రక్క వారల తోడ" అంటూ మరో పద్యం ద్వారా హితవు పలికారు.

శారదాంబ కృపను కాంక్షించి వనజగారు రాసిన ఇందలి పద్యాలు బాగున్నాయి. అమ్మవారి కృపతో మరిన్ని రచనలు వనజగారి కలం నుండి జాలువారాలని కోరుకుందాం.

అముద్రితాలుగా వున్న ఆమె రచనలు.. "పువ్వులు" (ముక్తపద గ్రస్త కవితా సంపుటి) మరియు రాలిన ముత్యాలు (కవితా సంపుటి) త్వరలో వెలుగుచూడాలని ఆశిద్దాం.

ప్రతులకు: రావూరి వనజ
ఇ.నెం. 7-4-40/సి వేంకటేశ్వర కాలనీ
మహబూబ్‌నగర్-509 001.
వెల: 30/-
సెల్: 9848898515

-దాస్యం సేనాధిపతి
94405 25544

నవ భారతం

నల్లధనమే ఇరుసుగా ఇంధన వనరై
రాజకీయ రథాలు రాజ్యమేలుతున్న వేళ
ఆ అవినీతి చెద పురుగులు లేనిది ఎక్కడ??
స్వచ్ఛరితులని ఏంచడం అంటే
గొంగట్లో తింటూ వెంట్రుకలేరే
వృధా ప్రయాసే కదా నేడు..!!

కాసుల రాజకీయాలకు పునాదులు పడి
ప్రజా ధన కైంకర్యం చేసేందుకు
ఊడలు దిరిగిన ధనస్వామ్యం
అనామిక బాండ్ల గర్భాలు మోస్తూ
అవినీతి కవలలను ప్రసవిస్తుంటే
ప్రజాస్వామ్య తరువులను
అవినీతి చెదపురుగులు

మొదలంట తొలుస్తూ నీతిని కుప్పకూలుస్తుంటే
శీల వర్తన పారదర్శకత
విజ్ఞత రాజకీయం విలసిల్లీ
నల్లధన చెద పురుగులపై
ఉక్కుపాదం మోపే శుభతరుణం ఇదే..

-అరుణ కీర్తిపతాక
9395147443

మధుర క్ష"ణాల" కవితా మాల

బాల్యంలోనే గడిచిపోయినవి ఎన్నో మధురక్షణాలు
మమతానురాగాలే మనిషికి పెట్టని ఆభరణాలు
మనిషి జీవితంలో ఉన్నాయి అనేక కోణాలు
సమాజం ఇంతగా మారడానికి ఎన్నో కారణాలు
పచ్చని పంటలే పల్లెలకు పచ్చని తోరణాలు
గ్రామాలన్నీ చెదిరి ఏర్పడ్డవే ఈ పట్టణాలు
మార్గదర్శకాలుగా మనకు ఉన్నాయి ఎన్నో పురాణాలు
మనుషుల మధ్య పగతో చెలరేగుతున్నాయి రణాలు
ఎవరికి వారే సృష్టించు కుంటున్నారు స్వయంగా మరణాలు
పంతాలకు వెళ్ళి తీసుకుంటున్నారు ప్రాణాలు
మనుషుల మధ్య సాగుతున్నాయి ఈర్ష్యాద్వేషాల బాణాలు
తెంచుకుంటే తెగేవికావు అనుబంధపు ఋణాలు
ఎక్కడ చూసినా మత్తును పెంచే మద్యపు దుకాణాలు
నంజుకుంటున్నారు మత్తులో నెత్తుటి పొంగణాలు
మనిషిని మృగాన్ని చేస్తున్నాయి ఈ వ్యసనాలు
పూర్వం సుఖంగా జీవించేవారు
ఉన్ననూ నాల్గుఅణాలు ధనముకై
స్వంత ఇంట్

పుస్తక

వర్ణనాత్మక "వెన్నెల పక్షులు"



వెన్నెల ఎంత సుందరంగా ఉన్నా పక్షులు విహరించవు. ప్రకృతి ఎంత భీభత్సంగా ఉన్నా అవే పక్షులు విహరించక మానవు. కానీ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గారు తమ కవిత్వం ద్వారా ఏదైనా సాధ్యమేనని నిరూపించారు. ఆ నిరూపణకు నిర్మలమైన అనువాదాన్ని చేసి రాజ్యశ్రీ మనకు అందించారు. సంతోషం. అసలు మనకు మనం ఏవేవో ఆలోచించి, కవిత్వం రాకున్నా ఏదో నాలుగు వాక్యాలు రాసి, అది ఖచ్చితంగా కవిత్వమేనని వాదించి కృత్రిమంగా గెలిచేకన్నా మహనీయుల వాక్యాలను అనువదిస్తే చాలు తెలియని వారు ఎందరో తెలుసుకుని సంతోషపడతారు. తెలుగు సాహిత్యానికి కొత్త వన్నెలు దిద్దినట్లు అవుతారు. రాజ్యశ్రీ ఇదివరలోనే తమదైన శైలిలో కవిత్వాలు నానీలు, రెక్కలు, వ్యంజకాలు, ముక్తికాలు, మినీ కవిత్వం లాంటివి ప్రక్రియలు అనేకం రచించారు. ఇవి గాకుండా ఆధ్యాత్మిక రచనలు, ఆంగ్లం, హిందీ, కన్నడ భాషల్లో కూడా రచనలు చేసారు. కేతవరపు ఫౌండేషన్‌ను స్థాపించి ఎందరో కళాకారుల్ని ప్రోత్సహిస్తున్నారు. ఒక కవి జీవిత కాలం కష్టపడి రచించినా రాని బిరుదులు, పురస్కారాలు వీరిని వరించాయంటే మనం అర్థం చేసుకోవచ్చు వీరి రచనా శైలి ఎంత గొప్పదో..వీటన్నింటికీ తోడు ఈరోజు ఇలా కొత్త వొరవడికి శ్రీకారం చుట్టడం అభినం దనీయం.

కవిత్వం అనువాదం జరగాలి. ఇతర భాషల్లోని కవిత్వం, సాహిత్యం ఏదయినా అనువాదం జరిగితేనే ఏ ప్రాంతాల్లో వ్యక్తి ఆలోచనలు ఎలా ఉన్నాయనే విషయం బోధపడుతుంది. ముఖ్యంగా మహాకవుల కవిత్వం అనువాదం అంటే ఇక వేరే చెప్పాలా?

చాలాసార్లు మనం ఇంట్లో ఉపయోగించే పదాన్ని ఎంత చక్కగా చెప్పారో చూడండి

"రుచిగా లేదని/ భోజనానికి వంక పెట్టకు/ ఎందుకంటే / నీకు ఆకలి లేదు"

"మనం ప్రపంచాన్ని/ తప్పుగా అర్థం చేసుకుని/ అది మనల్ని/ మోసం చేసిందని/ భావిస్తాం"

"పవిత్రత" అనే సంపద/ అవధులు లేని/ అభిమానం నుండి / జనిస్తుంది"

"ఓ చిరుగడ్డీ!/ నీ పాదాలు చాలా చిన్నవి/ కానీ ఈ భూమిని నీ కాళ్ళకింద/ తొక్కిపెట్టావు"

"నా రోజు సమాప్తమయింది/ ఒడ్డుకు చేరిన/ నావలాగా ఉన్నాను/ అలల సంగీతం/ వింటూ"

"దేవుడు / లేకపోతే / ప్రపంచమంతా/ ఒకే "మతం"...

ఇలాంటివి ఎన్నో వెన్నెల్లో నక్షత్రాల్లా మినుకు మినుకు మంటూ, హృదయానికి ఎంతో కాంతిని ప్రసరింప చేస్తున్నాయి. ఏ ఒక్క కవితనూ సరిలేదు అనలేము. దాదాపుగా అన్ని కవిత్వాలలో చమక్కులున్నాయి. ఏ కవితైనా మనోసంద్రాన్ని ఈదినట్లుండాలి లేదా ప్రకృతి అందాల్ని పరవశంతో కళ్ళముందు చిత్రీకరించినట్లు ఉండాలి. వర్ణనతో పాటుగా జీవిత సారాంశాన్ని తెలియజెప్పే ఈ అనువాదం నిజంగా హర్షణీయం. మరిన్ని అనువాదాలు రాజ్యశ్రీ గారు చేయాలని ఆశిస్తూ అభినందనలు..

ప్రతులకు: కె. రాజ్యశ్రీ
వెల:101/-, పేజీలు: 64
సెల్: 85001 21990

ప్రశ్నించే ప్రవాహం "తెలివాహ"



ఒక బాధను వ్యక్తీకరించడానికి ఒక కవిత్వం సరిపోదు. ఒకానొక ఆనందక్షణాన్ని పంచుకోవడానికి ఒక్క కథ సరిపోదు. ఆలోచనలు విస్తరించినంత మాత్రాన ఒక విషయాన్ని ఒక చోట ఉంచలేము. చూసే చూపు విశాలమైనంత మాత్రాన విశ్వమంతా ఒక్కసారి కలియజూడలేము. చరిత్ర మొత్తం చదివినంతమాత్రాన చరిత్రలో చోటు పొందలేము. అయినా మనం మనమే. మన ఆరాటం మనదే. ఏదయినా సాధించాలనే ఆరాటం. ఏదో ఒకటి పొందాలనే పోరాటం అంతే తప్ప పొందేదయినా, సాధించేదయినా మనకు ఎంతమేరకో అదే దక్కుతుందనే విషయం చాలా మందికి తెలుసు. అయినా తపన ఆగదు. అలా ఆగని తనానికి గల రూపమే మనిషి. ఒక కావ్యం అవతరించింది అంటే దాని వెనుక ఎంతటి ఆవేదన దాగుందో తెలుసుకోవాలి. కానీ ఏ ఒక్క వాక్యం ఎవరికీ చెందదు. కానీ చదివే ప్రతి ఒక్కరూ తమకే చెందిందేమో అనిపిస్తుంది. అదే కవిత్వ విశిష్టత. జీవితం బహుముఖీనమైనది. ప్రకృతి మహా సౌందర్యమై నది. రెంటినీ జతకలిపి రచించేదే కవిత్వం. ఆవేదన కావచ్చు. ఆనందం కావచ్చు రెండూ ఒకే మూసలో ఇమిడిపోయేవే...

తెలివాహ అంటే తెల్లగా ప్రవహించేది. గోదావరికి మొదట్లో ఈ పేరే ఉండేది. ఈ కవి తన భావాల్ని వ్యక్తీకరించే తీరును ఈ 'తెలివాహ'లో సరిపోల్చుకోవడం జరిగింది. ఈ కావ్యం నాలుగు ఉపశీర్షికలతో రూపొందింది. ప్రారంభం, ప్రవాహం, ప్రశస్తి నాల్గవది పునరుజ్జీవనం. నదిలాగే ఈ కావ్యం చిన్నగా మొదలై ఉధృతంగా ప్రవహించి ప్రశస్తి పొంది జీవనం దగ్గర ఆగింది అంతే! ఈ కావ్యంలో అన్నీ స్వగతాలే... పరిస్థితుల్ని ఏంచేసినా,ఎంతగా మార్చాలని ప్రయత్నించినా ఏమాత్రం మార్పురాని సమాజానికి సూటిగా సంధించిన ప్రశ్నలే.. అన్నట్లుగా ఉంది.

సృష్టిలో జరిగే వింత మార్పులు రాత్రి , పగలు. పగలు ఎక్కడ ఏం జరుగుతోందో కనీసం వినబడుతుంది. కానీ రాత్రి అంటే చీకటిలో జరిగే వింతలు, విడ్డూరాలు, అసాంఘిక కార్యకలాపాలు ఎంతమంది కనిపెడతారు? కానీ కవి కనిపెట్టగలడు అంటే ఊహించగలడు, అంచనావేయగలడు అన్నదానికి నిదర్శనంగా కవి దామెర రాములు కవిత్వం సాగుతుంది. ఒకచోట అంటారు **"నేను ఆరాదిస్తాను/ నా నిఘా దేగ కన్నులా తీక్షణంగా ఉంటుంది/ ప్రజల బాధల పల్లవిని/ నా చెవులు సున్నితంగా వినగలుగుతాయి/ సుప్త ప్రపంచంలో/ లుప్తమవుతున్న మానవతా విలువలపట్ల/ నేను తీవ్రంగా స్పందిస్తాను/ మనిషిని మనిషిగా గౌరవించని/ అమర్యాదస్తుల్ని అనాగరిక వేధవల్ని/ నేను ఏనాడూ ఉపేక్షించేది లేదు/ నా నయనాల సైగలతో/ వాళ్ళ గర్వం మొనతు ంచుతాను/ హద్దుల్లేని విద్వేష కుట్రల్ని భగ్నం చేస్తాను"** అంటూ కులాల పట్ల జరుగుతున్న అన్యాయాల్ని, మతాల మౌఢ్యాల్ని, అమాయకులకు జరుగుతున్న అన్యాయాల్ని, రైతులకు జరుగుతున్న మోసాల్ని అన్నింటినీ తీసివేయడానికి నేనొక్కడిని చాలనే రీతిలో సాగిన దీర్ఘ కవిత ఇది. ఓ 'తెలివాహ' నదిని వర్ణించిన తీరు, ఆ సౌందర్యాన్ని వర్ణించిన తీరు, సమాజ వికారాల్ని తెలియజేసే విధానంలో సరికొత్తదనం ఉంది.

ప్రతులకు: దామెర రాములు
వెల:40/-, పేజీలు:40
సెల్: 98664 22494

మిత్ర వాక్యం

ఈ వాడిపోతున్న మొక్కకు
ఇన్ని నీళ్ళు పోయే
అది రేపు చెట్టై
నీకు పండ్లనిస్తుంది

ఆ డొక్క మాడుతున్న కుక్కకు
అంత అన్నంపెట్టు
అది నీకు నమ్మిన బంటై
నిన్ననుసరిస్తుంది

ఈ రాళ్ళనూ రప్పల్నీ తొలగించి
ఓ దారివేయ్
అది జనానికి రహదారై
నీ పేరును నిలబెడుతుంది
ఆ తిరిగే కుర్రాళ్ళను చేరదీసి
ఓ బడిలో వేయ్
వారు భావి పౌరులై
నిన్ను ప్రాతస్సతో స్మరిస్తారు
ఈ నేలపై జన్మించినందుకు
ఇంత మంచి పనిచేయ్
అది రేపటి చరిత్రలో
నీకు స్థానం కల్పిస్తుంది.

– డా॥ తిరునగరి
సెల్: 93924 65475

నిబ్బర "శిఖరం"....

నీ జీవితం పచ్చగా పండినప్పుడు
దూర "బంధుత్వాలు" చిక్కనవుతాయి
స్నేహ "ఆలింగనాలు" చక్కనవుతాయి
మౌన గొంతుకలు...
ముఖస్తుతి "కీర్తన"ల వల్లిస్తాయి
దూరపు జాడలు...
అనుబంధాల "నీడ"లౌతాయి
అపరిచిత ఆస్తిత్వాలు
ఆత్మీయ "లత"లై అల్లుకుపోతాయి
మొత్తంగా....
నీకు ఎర్ర "తివాచీ"స్వాగతాలు
విధి వక్రించి...
నీ బతుకు "చెరువు" ఎండిందా!
వికృత "గుణాలు" నిద్రలేస్తాయి
నిజ "స్వరూపాలు" ప్రత్యక్షమౌతాయి
వేధింపుల "కుంపట్లు" రగులుతాయి
చులకనతనాలు చుట్టుముడతాయి
స్వార్థ "జీవాలు" నిష్క్రమిస్తాయి
అవకాశవాద "పక్షులు"ఎగిరిపోతాయి
ఏకంగా....
నీకు ఏకాకితనపు "ఎదురు" కొలుపులు
ఇక్కడ బతుకంటే....
పచ్చిక మీద సాగే "నడక" కాదు
పల్లెర్ల బాటన దుఖఃపోత
పూల "తేరు" మీద కమ్మని పాట కాదు
ఎడారిలో "చెమ్మ"కై వెతుకులాట
పట్టుపానుపు మీద కునుకుతీత కాదు
కష్టాల కన్నీటి "ఏటికి" ఎదురీత
అందుకే! బతుకు
ఏపుగా పండినా...
ఏడారై ఎండినా ....
గగనపు విశాలత్వమై సాగాలి
ఎంతెత్తుకు ఎదిగినా...

–కోడిగూటి తిరుపతి
9573929493

తీరిక

పక్కకి తిరిగి చూడ్డానికి
ఎక్కడే మవుతుందో గమనించడానికి
వాళ్ళు వీళ్ళు చెప్పింది వినడానికి
వాళ్ళ నుంచి వీళ్ళ నుంచి నేర్చుకోవడానికి

ఏనాటి సూక్తుల్నో వల్లె వేయడానికి
ఏ తరం నీతుల్నో ఆచరించడానికి
ఎప్పటికో జయ అయ్యే పుణ్యాన్ని ఆర్జించడానికి
ఏ లోకపు స్వర్గాన్నో 'రిజర్వు' చేసుకోవడానికి

ఎవరి కష్టమో తీర్చడానికి
ఎవరెవరి గురించో ఆలోచించడానికి
వెనక్కి తిరిగి చరిత్రని పరిశీలించడానికి
పెద్దల్ని, పిల్లల్ని పర్యవేక్షించడానికి

ఇంటా.. బయటా.. ఇక్కడా.. అక్కడా..
ఎక్కడుంది.. ఎవరికుంది తీరిక?
నిజానికి
పరుగులో మా స్థానం తెలుసుకోవడానికి
మా సమయాన్ని పూర్తిగా ఆనందించడానికి
'నెట్' నుంచి క్షణమైనా దృష్టి మరల్చడానికి
మాదైన 'సెల్' లోకం నుంచి
బయటికి రావడానికి
ఎక్కడుంది.. ఎవరికుంది తీరిక?
తీరిక చేసుకోవాలన్న కోరిక?

– యస్.కాశింబి
సెల్: 90522 16044

వర్థమానం!

సమత కనుమరుగవుతోంది
మమత మసిబారిపోతోంది
మానవతా నీవెక్కడ?
మహిలో నీ జాడెక్కడ?
పరుగులు పెడుతున్న కాలం వెంట
మనిషి పయనమవుతున్నాడే తప్ప
ప్రగతి దారులను చేరాలన్న
ఆలోచననే సన్నగిల్లిపోతోంది
ఆదిమ కాలం నుండి
ఆణఅనిక కాలం వరకు
రాతి యుగం నుండి
రాకెట్టు యుగం వరకు
అడుగడుగునా ఘన చరిత్రనే కానీ
వర్థమాన చరిత్రకే
ఇది భారతావని శాపమో..
పరితాపమో
ఇది సుకృతమో.. దుష్కృత్యమో
ఈ పరిణామాలకూ
పగ్గాలు వేయకపోతే
రేపటి భవితవ్యం చిగురించునా?
భరతమాత పులకించునా?!

– సుప్పని సత్యనారాయణ
సెల్: 9492626910

నవ(2020) వత్సరం

పాతదనాన్ని మరిపిస్తున్నా
కొత్తదనాన్ని రప్పిస్తున్నా
గాంధీతీరాన్ని ఒప్పిస్తున్నా
నవతరాన్ని ప్రోత్సహిస్తా
అంటుంది ఈ 2020వ వత్సరం!

గులాబీ పువ్వులు రెక్కలు విప్పి
మానవ హృదయాలు వికసించి
మనసులు కలుసుకొనుటకు
అడుగిడు తానంటుంది, ఈ
2020వ నవ సంవత్సరం!!

కాళేశ్వరం కాలువలు ప్రవహించాలని
రైతన్నల కష్టాలు తొలగిపోవాలని
తెలంగాణ సుభిక్షంగా ఉండాలని
ద్వేషాగ్నులు, దుష్టులు ఆరిపోవాలని
మానవ మమతలు పాలలా పొంగాలని
సభ్య సమాజానికి మంచి జరగాలని
ఆహ్వానం అందుకొని
వస్తున్నానంటుంది, ఈ
2020వ నూతన సంవత్సరం!!

– డా॥ కర్నాటి లింగయ్య
సెల్: 9515298610

హేమంతంలో

కరిగిపోతోంది కరిగిపోతోంది కాలం
సెగతగిలిన మంచు గడ్డలా!
క్షణాలు, రోజులు అద్దం మీద ఆవాల్లా
పరుగులు పెడుతున్నాయి.
మొన్నామధ్య కోయిల కొత్తగా కూసింది
వసంతం వచ్చిందని గుర్తుచేసింది
ఓ పక్కన జోరుగా వానలోస్తున్నా!
ముంచి ముంపు చేస్తున్నా! ఆపలేదు తన పాట
మెల్లమెల్లగా ఊరు తడితుడుచుకుంది
తెలుగు భూమిపై కొత్తగా వినిపించే
హేమంత ఋతురాగం వినిపించటానికి
క్రౌంచము సిద్ధమయ్యింది
అదే కొత్త హేమంతానికి సీమంతం..
అది ఒక చల్లని హేమంతపు పున్నమి రాతిరి
రాతి తిన్నెపై తిన్నగా కదలక
కూచుందో వన్నెల వయారి
చెలికత్తెలు కొప్పున తురిమిన
పూ పరిమళాలు, పూసిన కస్తూరి
చందనాలు, జవ్వాది సుగంధాలు
ఆమెను కదిలించటం లేదు.

జలజల పారే సెలయేరులాంటి వీణా రావములు,
మంద్ర మంద్రముగా ధ్వనించే వేణుగానములు
ఆమెను కదిలించటం లేదు
ఆమె దృష్టంతా కొద్దికాలంలో
జరగబోయే వివాహ వేడుకల గురించే
స్వచ్ఛమైన భావాలతో మదురోహలతో
తేలియాడుతున్నదామె
ఆ చల్లదనం, ఆ తీయదనం, అట్టే నిలవలేదు
ఇంతలో నలుగురు నరరూప రాక్షసులు
కర్కశమయిన చూపులు
క్షణకాలం.. కలియచూసే సరికి
దశ 'దిశ'లు విస్తరించిన అమానుషపు అగ్ని కీలలు
భూలోకంలో యమలోకాన్ని తేరిపారచూసింది
క్షణం క్షణం నరకం
అప్పుడే.. అప్పుడే
ఆమె చిన్నారి జీవిత కవ్యానికి ఆభరి చుక్క పెట్టబడింది
ఆ అగ్ని శిఖలతో చలి కాచుకుంది పిశాచబృందం!!
ఇదేనా దిశా నిర్దేశం???

– డి. పంకజ మల్లిక్
9866065462

నిరుద్యోగం

ఆకలియే మతం
ఆక్రందనలే ప్రార్థన
మెతుకు రాలిస్తే దైవం
క్షుద నిండితే పండగ
ఆకలే జీవిత ఇంధనం
నిరుద్యోగం నిరక్షరాస్యం
అందుకు అదనం
ఆర్థిక అసమానత్వమా?
ప్రకృతి విధించిన పరీక్షా?
గెలుపోటములు ముఖ్యమా?
మానవత్వ హృదయం మృగ్యమా?



– మానస్ కృష్ణకాంత్
సెల్: 9491928384

రాజ్యమేలుతున్న

సత్యాలకూ,
విలువలకూ
సమాధులు కడుతూ
నేడు–అంతటా
రాజ్య మేలుతూన్న 'వాదాలు'
రెండే రెండు!
ఒకటి– అవకాశవాదం!
రెండవది మనకు అనుకూలమైన దాన్నే



– రఘువర్మ
9290093933

దహించుకుపోతున్న 'దగ్ధ పల్లవుల పాట'



సమాజ పరంగా జరుగుతున్న దోషాలను, లోపాలను, ఆవేదనతో ఎలుగత్తి ప్రశ్నించే మరో దీర్ఘకవిత ఇది. దగ్ధపల్లవుల పాట అనే పేరులోనే ఎంతో ఆవేదన ఉంది మరోవైపు ఆవేశం ఉంది. తప్పదు ఒకచోట అన్యాయం జరుగుతుంటే న్యాయం చేసేదెవరు? ఒకచోట అసత్య ప్రచారం జరుగుతుంటే దాన్ని తప్పు అని చెప్పేవారు ఎవరు? మరోచోట నమ్మకద్రోహం జరిగితే నమ్మేవారెవరు? అవమానం జరిగితే అర్థం చేసుకునేవారెవరు? నిరాదరణకు నోచుకుంటే ఆదరించేవారెవరు? దు:ఖం ఆగకుండా వస్తుంటే కనీసం వినేవారెవరు? ఓదార్చేవారెవరు? ఎవరూ ఉండరు. లేనివాడిది శరీరం కాదు. ఆకలి కాదు. అన్యాయం అసలే కాదు అనే తీరులో సాగుతున్నాయి నేటి జీవితాలు. ఒక విధంగా సమాజం అంటే మనమే. వ్యక్తుల సమూహంలో నువ్వు ఉన్నావు. నేను ఉన్నాను. మన మధ్య ఎందుకిన్ని సంఘటనలు, సంఘర్షణలు? అని ఆలోచించేవారెవరు? సమాజంలోకి అడుగు పెడితే చాలు మళ్ళీ ఆ అడుగు ఇంటిగుమ్మంలో పడేదాకా భయమే.. అపనమ్మకమే. అనుమానమే. ఏం చేయాలి? ఏం చేయాలి? అనే ప్రశ్నలు నిరంతరం మనచుట్టూ వైఫైలా తిరుగుతూనే ఉన్నాయి. కాకుంటే డబ్బు, పరపతి ఉంటే చాలు లేని న్యాయం నడుచుకుంటూ ఇంటికే వచ్చేస్తోంది. ఇవన్నీ చూస్తూ వదిలేసేవారు అనేకమంది ఉంటే వాటిపై పోరాటం చేసేవాడు కవి. నిలదీసి ప్రశ్నించేవాడు ఖచ్చితంగా కవే అని తెలిపే దీర్ఘకవిత ఇది.

పదం దగ్ధమవుతుంటే వాక్యాలన్నీ స్వాంతనపరచాలని పోరాడే కవిత్వం ఇది. **"నువ్వు మమ్మల్ని కావాలనుకుంటే / మేమూ నీవు కావాలనుకుంటాం/ నీవు మమ్మల్ని వద్దనుకుంటే/ మేమూ నీవు అక్కర్లేదనుకుంటాం/ మా దారి మేం చూసుకుంటాం/ మా సుఖాలు మేం వెదుక్కుంటాం"** అనే నిర్లిప్తత, **కొన్ని నిద్రరాత్రుల్ని బహిష్కరించుకున్నాక/ రహస్యాల్ని తిలకంలా దిద్దుకున్న రోజులు/ ఎటో తప్పిపోయాయని గ్రహించుకున్నాక/ ఆరడుగుల దేహాన్ని చీల్చి/ మౌనంగా ప్రార్థించుకుంటూ కూర్చున్నాక/ జీవితం ఎంత నరకప్రాయమో/ కాలం ఎంత కఠోర శిక్షో!"** అనే తాత్వికత, **ఒక నక్షత్రం రాలినంత మాత్రాన /ఆకాశం చిన్నబోదు కదా!/ ఒక పువ్వు వాడినంత మాత్రాన/ బృందావనం బోసిపోదు/ చీడపట్టిన కొమ్మను నరికేయాలి/ రసిపట్టిన పుండును చిదిమేయాలి/ జీవన సూరతం ఒకటే /చీలిన పాయను నది పట్టించుకోదు/ వాడిన పువ్వుపై తుమ్మెద వాలదు"** అనే విముఖత, **"ఓ దేశ సభస్తుపై వెలిగే / సూర్యచంద్రులు ఉపాధ్యాయులు/ ఉపాధ్యాయుడంటే ఓ మమతల కోవెల/ మండుటెదారిలో పున్నమి వెన్నెల"** అనే వాస్తవికత కలగలిపిన హృదయవేదనకు అక్షర రూపం ఏటూరు నాగేంద్రరావు గారి దీర్ఘకవిత దగ్ధ పల్లవుల పాట.

ఒక రాయి ఎన్ని ఉలి దెబ్బలు తింటే భగవంతుని రూపం పొందుతుందో తెలియని వారు లేరు. కానీ భగవంతుడికే రూపాన్నిచ్చిన ఆ శిల్పి ఎన్ని రోజులు పస్తులున్నాడో అనే విషయం మాత్రం ఎవరికీ తెలియదు. తప్పదు. ఇది రంగుల లోకం. మనది అంధ మనస్తత్వం.

ప్రతులకు: ఏటూరి నాగేంద్రరావు ఫోన్: 89198 51069

చక్కని అనుభూతిని కలిగించే "ఇప్పుడు వీస్తున్న గాలి"



నేలను తవ్వితే నీటి వూట వచ్చినట్లు, గుండెను తాకితే చక్కని కవిత్వం రాక ఏమవుతుంది?

సరళమైన భాషతో చక్కని అనుభూతిని నింపుతున్న కవిత్వం ఇది. వీరి భావాలలో స్పష్టత ఉంది. అనవసరమైన బరువైన పదాల జోలికి పోకుండా రచించి పాఠకుడిని తనతో నడిపించాడు అనవచ్చు. నిజానికి ఇలా రచించడానికి ఎంతో సాధన అవసరం. సామాజికత వస్తువైన వీరి కవితల్లో నేలను నమ్ముకున్న రైతు ఆవేదన నుంచి, ప్రజల్ని మాయమాటలతో మోసం చేస్తున్న రాజకీయ నాయకులు ఉన్నారు. కొన్ని చోట్ల సున్నితంగా చెప్పడానికి ప్రయత్నించారు. మరికొన్నిచోట్ల కరువుగా కూడా చెప్పారు. పాలకులపై మండిపడ్డారు కూడా. భావితరాలను కాలరాచే హక్కు మనకెక్కడిది అంటూ నిలదీసారు కూడా.. ఉదాహరణకు "నిలువెత్తు చెమట చుక్కను/ మనువాడిన / మట్టిపూల చెట్టుకు/ ఒక్కటేమిటి/ ప్రతి రాత్రీ నిషిద్ధ రాత్రే...కళ్ళు తెరవని/ పైరు శిశువులు/ పొలాలకు పాలు తాపడం మీదే/ తన ధ్యాసంతా... (అలికిడి) **"పగబట్టిన కాలం/పంట దొంగిలించిందని/ కనిపెంచుకున్న కరువు/ పరువు బజారు కీడ్చిందని/ మండుతున్న గుండెల్ని/ ఆకుపచ్చని జెండాల్ని చేసి/ పొలాల పొలిమేరల్లో/ తప్పక ఎగురవేస్తాడు"**(ఊరిదిగులు) **"కాలాల్నే జయించిన/ ఊళ్ళ ముఖాలమీద/ ఉదయించే/ అగ్నిశిఖలు బ్రద్దలై/ మాతృగర్భంమీద వాలుతున్న/ దళారీగద్దల్ని/ తరిమేయక తప్పదు/ ఇప్పుడు గుట్టల్ని కాదు/ పాలకుల పాపాల పుట్టల్ని/ పగలేయాల్సి ఉంది"**(గుట్ట) **"మృగాలకు/ మూగజీవాలకు/ పాలుతాపి/ చెట్లకూ,చేలకు/ తలంటుపోసి/నేలపాదాలు కడిగి/ బీడు పొలాలను తడిమి/ సకల జీవజలానికి/ తావునిచ్చి, సాదినవర్చిన/ తల్లిగారిల్లు"**(చెరువు తల్లి) వంటి సమస్యలకు తాజా పరిష్కారం తమదైన శైలిలో ఈ కవి అందించారు. కొండి మల్లారెడ్డి తమ రచనలో సందర్భాన్ని వీడలేదు. ఒకప్పటి తెలంగాణ తాలూకు కలలు, కలల తాలూకు ఉద్యమం, ఘర్షణ వాతావరణం, అస్తిత్వం, ఆవేదనతో నిండివున్న గుండె దారులు, అరమరికలు లేని తెలంగాణాతనం వంటి విషయాలపై ఏకంగా అక్షరాలతో ఎక్కుపెట్టారనే చెప్పాలి. ముఖ్యంగా ఈ సంపుటిలో తెలంగాణ స్వరూపం వుంది. తడి వుంది. ఆవేదన ఉంది. నిజాన్ని నిర్భయంగా నిలదీయాలనే తపన ఉంది. ఆవేశం ఉంది. నవ్వు ముఖం ఎరుగని రైతును తలవని వారు లేరనే చెప్పాలి. రైతును కాపాడండి అనని వారే లేరు. ఒక్కోసారి అనిపిస్తుంది. మందు తాగి చనిపోయేటంత ధైర్యంలో సగం ధైర్యం పోరాటంలో ఉంటే అంతా చక్కబడేది కదా అని. కానీ మనిషి నిరాశలోనే గూడు కట్టుకుని ఉండే క్రిమి లాంటివాడు. చనిపోతేనే అన్నింటికీ పరిష్కారం దొరకుతుంది అనుకునేటప్పుడు తమకారణంగా తమనే నమ్ముకున్న భార్యాబిడ్డలు ఏమవుతారనేది ఆలోచిస్తే బావుంటుంది కదా అనిపించక మానదు. **"మనోడైతేనేం/ పరాయివాడైతే నేమి/ తడిలేని వాళ్ళు పాలకులైన ఈ లోకంలో"(అద్భుతమైన మాట)..?** కవికి అభినందనలు..

ప్రతులకు: కొండి మల్లారెడ్డి
ఫోన్: 9441905525
వెల: 110/-,పేజీలు:139

సమీక్షకులు –శైలజామిత్ర
9290900879

ఇంకా.. ఎన్నో

అక్కడ మనుష్యులు–
పొద్దుతిరుగుడు పూలల్లే
తలెత్తుకుని తిరిగే వాళ్ళు.. నిలిచేవాళ్లు
మట్టి పిలుపును అందుకుని
నేల గిన్నెలతో మొలకల వరాలను
కొలిచేవాళ్లు.. ఎదిగేవాళ్లు!

అక్కడ ఇళ్ళు–
స్వేచ్ఛను శ్వాసిస్తున్న ఆశల గూళ్ళు
మానవ సంబంధాలను
నింపుకున్న చలువ పందిళ్ళు
నాటి పనితనాన్ని మిగుల్చుకున్న..వెన్నెల లోగిళ్లు!

అక్కడ నీళ్ళు–
సెలయేరు పాడిన జానపదాలు
వానజల్లుల్లోని..రుచులు
ఊరు దాహాన్ని తీర్చే
తల్లి ప్రేమల మధురిమలు..!

అక్కడ ఇంకా–
భూమి కందిన విజయాలు
పచ్చదనాల కానుకలను పండించి
అందరికి పంచిన దృశ్యాలు
ఆవందాల వేదికలపై
జానపదుల బృందగానాలు
వివిధ వృత్తుల మొనగాళ్ళు
తమ ప్రతిభలతో.. సృష్టించిన
బంగారు పంటలు.. దేశ సంపదలు
ఇంకా ఎన్నో.. ఎన్నెన్నో!

ఇప్పుడు–
భూసేకరణాలు. సమీకరణాలు
లెక్కల, చిక్కుల మధ్య
అభివృద్ధిని.. ఆవురావురమనే ఆకలిగా చేసుకొని
పదండి వెనక్కు.. అనే ఆచరణలతో
ఒకతంతుకు మార్కెట్ వేదిక.. సిద్ధమయింది..!

ఇప్పుడక్కడ–
మనుష్యులు.. వలస పక్షులు
పాడిపంటలు.. ఆడకత్తెరలో పోకచెక్కలు
నాగలి హక్కులు.. కూలుతున్న పేకమేడలు
ఇళ్ళు.. కరుగుతున్న మైనపు బొమ్మలు
నీళ్ళు.. ఎండమావులు
ఇంకా ఎన్నో ఎన్నెన్నో..!

– బి. గోవర్ధన రావు
సెల్: 9441968930

మాతృభాషను కాపాడుకుందాం! స్వాభిమానం చాటుకుందాం!!

ఆహ్వానం

కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో

ప్రపంచ తెలుగు రచయితల సంఘం

ఆధ్వర్యంలో

ప్రపంచ తెలుగు రచయితల సంఘం

4వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

2019 డిసెంబరు 27, 28, 29 శుక్ర, శని, ఆదివారాలలో

కొమర్రాజు లక్ష్మణరావు సభాప్రాంగణం

పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం, సిద్ధార్థ నగర్, మొగల్రాజపురం, విజయవాడ

4వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

కొమర్రాజు లక్ష్మణరావు సభాప్రాంగణం

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

కార్యక్రమం

27 డిసెంబర్, 2019 శుక్రవారం ఉదయం 10 గంటలకు

ప్రారంభ సభ

సభాధ్యక్షులు : **డా. మండలి బుద్ధప్రసాద్**

మహాసభల ప్రారంభకులు : **చంద్రశేఖర కంబార,** అధ్యక్షులు, సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ

జ్యోతి ప్రకాశనం : **శ్రీమతి శివరాజు సుబ్బులక్ష్మి,** ప్రసిద్ధ రచయిత్రి, బెంగుళూరు

ముఖ్య అతిథులు :
అచార్య కొలకలూరి ఇనాక్, పద్మశ్రీ మరియు మూర్తిదేవీ పురస్కారాల గ్రహీత
శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి, పద్మశ్రీ పురస్కార గ్రహీత
శ్రీ తుర్లపాటి కుటుంబరావు, పద్మశ్రీ పురస్కార గ్రహీత
శ్రీ యండ్లపల్లి వెంకటేశ్వరరావు, పద్మశ్రీ పురస్కార గ్రహీత, 'రైతునేస్తం' సంపాదకుడు
శ్రీ కె. శివారెడ్డి, సరస్వతీ సమ్మాన్ పురస్కార గ్రహీత
అచార్య వెన్నలగంటి నారాయణ రావు, అంతర్జాతీయ తెలుగు సాహిత్య విమర్శకులు, అమెరికా
డా. కె వి రమణాచారి, తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు,
అచార్య డేనియల్ నెగర్డ్, తెలుగు భాషా సంస్కృతులపై విశేష పరిశోధనలు చేస్తున్న ఫ్రెంచి ఆచార్యుడు
డా. కె. శ్రీనివాసరావు, కార్యదర్శి, సాహిత్య అకాడెమి, న్యూఢిల్లీ
శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, సినీగేయరచయిత, తెలుగు వేదికవి
శ్రీ సంజీవ నరసింహా అప్పుడూ, మారిషస్
శ్రీ మన్నం వెంకట రాయుడు, మనసు ఫౌండేషన్
శ్రీ అప్పాజోశ్యుల సత్యనారాయణ, అజో-విభో-కందాళం ఫౌండేషన్(AVKF)
శ్రీ యం. భూపాల్ రెడ్డి IRS, డిప్యూటీ కమిషనర్, జిఎస్‌టి కాల్‌సెంటర్, విజయవాడ
శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు, అధ్యక్షులు, సిద్ధార్థ అకాడెమీ, విజయవాడ

మహాసభల సందర్భంగా వెలువరిస్తున్న 'ప్రపంచతెలుగు' పరిశోధనాగ్రంథ ఆవిష్కర్త
డా. కె. ఐ. వరప్రసాద రెడ్డి, శాంతా బయోటెక్నిక్స్ అధినేత

మహాసభల ప్రత్యేక సంచిక 'తెఱచు ప్రపంచం' ఆవిష్కర్త
శ్రీ వేమూరి బలరామ్, సంపాదకులు స్వాతి సచిత్ర వారపత్రిక

ప్రాంగణం : **శ్రీమతి ఆకునూరి శారద** (అమెరికా)
స్వాగత ప్రసంగం : **శ్రీ గుత్తికొండ సుబ్బారావు**
లక్ష్య ప్రస్తావన : **డా. జి. వి. పూర్ణచందు**

---

27 డిసెంబరు, 2019 శుక్రవారం మధ్యాహ్నం నుండి
గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక పైన జరిగే కార్యక్రమాలు

మధ్యాహ్నం 12-00 గంటలకు

జరిగే తెలుగు ప్రతినిధుల సదస్సు

సభాధ్యక్షులు : **శ్రీ ప్రసాద్ తోటకూర** 'ఆనా' పూర్వాధ్యక్షులు, తెలుగుభాషాభిమాని, అమెరికా

అతిథులు:
శ్రీ రాఘవేంద్ర ప్రసాద్, అమెరికా
శ్రీ కూచిభొట్ల ఆనంద్, సిలికాన్ వ్యాలీ
శ్రీ వేమన సతీష్, 'ఆనా' అమెరికా
శ్రీ పరమేశ్ భీమిరెడ్డి, ATA, అమెరికా
శ్రీ భువనేష్ బుజాలా, ATA, అమెరికా
డా. అచ్యుతుని కుమార్ రావు, మలేసియా
శ్రీ ఎక్కా వెంకట్, అమెరికా
శ్రీ కొంచాడ మల్లికేశ్వర రావు, ఆస్ట్రేలియా
డా॥ చెన్నుపాటి నగేష్, ఇంగ్లండ్
శ్రీ నారాయణ స్వామి, మారిషస్
శ్రీ పరుచూరి శ్రీనివాస్, జర్మనీ
శ్రీ పేరి వెంకట రమణ, సింగపూర్
శ్రీ మురళీ అహోబిలపర్యుల, అమెరికా
శ్రీ రాజేంద్రబాబు జొన్నాదుల, అమెరికా
శ్రీమతి స్నేహలత కాకుల నాగభైరవ, అమెరికా
శ్రీమతి కోమలి విజయలక్ష్మి, అమెరికా
శ్రీమతి వేములపల్లి స్మిత, అమెరికా
డా॥ శారద ఆకునూరి, అమెరికా
డా॥ వేలూరి రవి, అమెరికా

సమన్వయ కర్త :
శ్రీ కిలారు ముద్దుకృష్ణ, TNI (అమెరికా) వెబ్ మేగజైన్ సంపాదకులు

నిర్వహణ సహకారం:
శ్రీ పేర్లి దాసు, గన్నవరం,
డా. కొమాండూరి కృష్ణ, విజయవాడ,
శ్రీమతి ఉరిమళ్ల సునంద, ఖమ్మం,
డా. వి. సీతాలక్ష్మి, విశాఖపట్టణం

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

27 డిసెంబర్ 2019 శుక్రవారం మధ్యాహ్నం 2-00 గంటలకు

"చమత్కార చతుర్ముఖ వారాయణం"

శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

27 డిసెంబర్ 2019 శుక్రవారం సాయంత్రం 3-00 గంటలకు

ఎనుకుదురాట (అచ్చతెలుగు అష్టావధానం)

అవధాని: 'కుదురాటగండ' **డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్**

అడుగరులు:
1 **డా. ఘాళిపాళ రామకృష్ణ,** విజయవాడ (నుడిపెట్టు : దత్తపది)
2 **డా. వెలిదండ్ల నాగమంగాదేవి,** విజయవాడ (నుడిచిక్కు : సమస్య)
3 **డా. వి. ఎజ్రాశాస్త్రి,** రామచంద్రాపురం (కొత్తనుడి : వర్ణన)
4 **శ్రీమతి బులుసు సరోజినీదేవి,** విశాఖపట్టం (ప్రాసుడి : పురాణం)
5 **డా. సాధనాల వెంకటస్వామినాయుడు,** (వడిరెడి : ఆశువు)
6 **డా. కానుకొల్లు బాలకృష్ణ,** (వ్రాకట్టు : నిషిద్ధాక్షరి)
7 **శ్రీ వలివేటి శివరామకృష్ణ,** (వ్రాపెట్టు :న్యస్తాక్షరి)
8 **శ్రీ మహమ్మద్ రఫీ (ఈచేమన),** విజయనగరం, (నుడికొట్టు : అప్రస్తుతప్రసంగం)

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

27 డిసెంబర్ 2019 శుక్రవారం సాయంత్రం 5-00 గంటలకు

మహాసభల ప్రత్యేక కవిసమ్మేళనం

సభాధ్యక్షులు: **శ్రీ వెన్నెలకంటి** సినీగేయరచయిత
ఆత్మీయ అతిథులు: **శ్రీ రసరాజు,** సినీ గేయరచయిత,
శ్రీ వద్దేపల్లి కృష్ణ, సినీ గేయరచయిత,
శ్రీ వీణాపాణి, సంగీత దర్శకులు

పాల్గొను కవులు :
శ్రీమతి మందరపు హైమవతి, విజయవాడ
డా. రాధేయ, అనంతపురం
డా. నిడమర్రి నిర్మలాదేవి, హైదరాబాద్
శ్రీమతి పాటిబండ్ల రజని, విజయవాడ
శ్రీ దుఖ్ఖలదాసు, నిమకొండ
డా. కేతవరపు రాజ్యశ్రీ, హైదరాబాదు
శ్రీమతి అల్లూరి గౌరీలక్ష్మి, విజయవాడ
డా. ఎం. వి. జె. భవనేశ్వర రావు, అనకాపల్లి
శ్రీనారంశెట్టి ఉమామహేశ్వరరావు, శ్రీకాకుళం
డా. కాకుమాను భూలక్ష్మి, గుంటూరు
కుమారి నిఖిల, విజయవాడ
శ్రీమతి చెల్లపిళ్ల శ్యామల, విజయనగరం
శ్రీమతి తాటికోల పద్మావతి, గుంటూరు
శ్రీ సజ్జన లక్ష్మీనారాయణ, కరీంనగర్
శ్రీమతి ఎం. డి. లక్ష్మి, బెంగళూరు
డా. చిలకా అనిత, గుంటూరు
డా. జూటూరు షరీఫ్ నార్నాల, అనంతపురం
శ్రీ సవ్వప్పగారి ఈరన్న, కర్నూలు
డా. ఎం. నాగేశ్వరరావు హైదరాబాదు
అచార్య శ్రీదేవి, తిరుపతి
శ్రీ డి. వెంకట బాలసుబ్రహ్మణ్యం, ఏలూరు
డా. ఎం. బి. డి. శ్యామల, తాడిపర్రు
శ్రీ ఎమ్. ఆర్. వి. సత్యనారాయణ మూర్తి, పెనుగొండ
శ్రీ అజ్జీరు వీరభద్రయ్య, జగ్గయ్యపేట
డా. వి. నరసన్నపి, కాకినాడ
శ్రీ అరసవల్లి కృష్ణ, విజయవాడ
శ్రీ అవనిగడ్డ సూర్యప్రకాష్, విజయవాడ
శ్రీ కిలపర్తి దాలినాయుడు, శ్రీకాకుళం
శ్రీ కెంగారా మోహన్, కర్నూలు
శ్రీ తాడిమాల భాస్కరరావు, తణుకు
శ్రీ నెల్లుట్ల శ్రీనివాసులు, చెన్నై
శ్రీ పి లక్ష్మణరావు, విజయనగరం
శ్రీ నున్న అంజారావు, ఏలూరు
శ్రీ బొడ్డు మహేందర్, మంచిర్యాల
శ్రీ వల్లభాపురం జనార్దన, మెహబూబ్ నగర్
శ్రీమతి పెమ్మిలి హైమవతి, హైదరాబాద్
శ్రీమతి మంథా భానుమతి, హైదరాబాద్

నిర్వహణ సహకారం:
శ్రీ సరికొండ నరసింహరాజు, జగ్గయ్యపేట
శ్రీమతి మోహిత, హైదరాబాద్
కుమారి మాదిరాజు బిందు వెంకట దత్తశ్రీ, ఉయ్యూరు,
శ్రీ ఉమర్ షరీఫ్, హిందూపురం

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక:

27 డిసెంబర్ 2019 శుక్రవారం సాయంత్రం 7-00 గంటలకు

జీవిత సభ్యులు మరియు ప్రతినిధుల కవిసమ్మేళనం

కార్యక్రమ నిర్వాహకులు :
శ్రీమతి భమిడిపాటి బాలాత్రిపురసుంది, విజయవాడ
శ్రీమతి పుట్టి నాగలక్ష్మి, విజయవాడ
డా. కొట్టారి సుధాక్ష్మి రమణమ్మ, విశాఖపట్నం
శ్రీమతి ఎ.వి.కె సుజాత, గుంటూరు
శ్రీమతి గుడిపూడి రాధికారాణి, మచిలీపట్టణం
శ్రీ మట్టా కోటేశ్వర రావు, హైదరాబాద్
శ్రీ శిభా అకాష్, నూజివీడు
డా. కొమందూరి కుమార్, కర్నూలు
డా. కప్పగంతుల మధుసూదన్, మార్కాపురం
శ్రీ మిడతాని సురేష్ కుమార్, వదలి
శ్రీమతి కోహూరి పుష్పాదేవి, విజయవాడ
శ్రీమతి మున్నంగి రాహేలు, ఒంగోలు
డా. కె. కరుణశ్రీ, నెల్లూరు
శ్రీమతి గంజి భాగ్యలక్ష్మి, ఖమ్మం
శ్రీమతి కోనేరు కల్పన, విజయవాడ
శ్రీమతి ములుగు లక్ష్మీమైథిలి, నెల్లూరు
డా. పెద్దేటి యోహాన్, దుగ్గిరాల
శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, ఒంగోలు
డా. కె. పద్మజ, అమలాపురం
శ్రీమతి పాలపర్తి జ్యోతిష్మతి, అర్జంకి
శ్రీమతి సింహాద్రి పద్మ, అవనిగడ్డ

27డిసెంబరు, 2019 శుక్రవారం మధ్యాహ్నం నుండి
సురవరం ప్రతాపరెడ్డి భాషాపరిశోధనా వేదిక పైన జరిగే సదస్సులు

మధ్యాహ్నం 2-00 గంటలకు

తెలుగు భాషాపరిశోధక ప్రతినిధుల సదస్సు

అధ్యక్షులు: **అచార్య టి. గౌరీశంకర్,** పూర్వరిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం
ముఖ్య అతిథి: **అచార్య వెల్చేరు నారాయణ రావు,** అమెరికా
అతిథులు: **అచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ,** పూర్వ ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం
అచార్య గుజ్జర్లమూడి కృపాచారి, ఉపకులపతి దేశీయ సాంస్కృతిక విశ్వవిద్యాలయం
అచార్య యస్ భక్తవత్సల రెడ్డి, పూర్వ పీఠాధిపతి, జానపద గిరిజన విజ్ఞాన పీఠం, తెలుగు విశ్వవిద్యాలయం.

సమన్వయ కర్త:
అచార్య వెలుదండ నిత్యానందరావు, హైదరాబాద్

పాల్గొనువారు :
అచార్య ఎస్. రంగారావు, పుదుచ్చేరి
డా. జె సత్యవాణి, కుప్పం
డా. సి హెచ్ సావిత్రి, తమిళ విశ్వవిద్యాలయం, తంజావూరు
శ్రీమతి అమృతవల్లి అవధాని, ప్రొద్దుటూరు
శ్రీమతి జోశ్యుల ప్రభాశాస్త్రి, మైసూరు
డా॥ ఎం.వి.ఎస్. సత్యనారాయణ, ఏలూరు
డా॥ ఎం.వి.జె. భవనేశ్వరరావు, అనకాపల్లి
డా॥ కె. భానూనాయక్, నరసరావు పేట
డా॥ మేనావత్ రామదాసు, హైదరాబాద్
డా॥ మేకల రాజు, భాణిపాలెం
డా॥ వెలుపోలు నాగరాజ్యలక్ష్మి
డా॥ వై. శ్రీలత, హైదరాబాద్
శ్రీ శ్రీను కేతావత్, హైదరాబాద్
డా॥ సి. హెచ్. బాబావలీ రావు, హైదరాబాద్
డా॥ పి. శ్రీనివాసులు, కర్నూలు
డా॥ నూనె అంకమ్మరావు, ఒంగోలు
డా॥ పి. టి. జి. రంగాచార్యులు, శ్రీరంగపురం
డా॥ సిగిరి సుధారాణి, హైదరాబాద్
శ్రీ గన్ను కృష్ణమూర్తి, కామారెడ్డి
డా॥ అసిలేటి నాగరాజు, హైదరాబాద్
డా॥ మంగళగిరి ప్రసాదరావు, విశాఖపట్టణం

నిర్వహణా సహకారం :
శ్రీ చింతపల్లి వెంకటనారాయణ, కైకలూరు
శ్రీ జె. శాయిరాంప్రసాద్, విజయవాడ
శ్రీ కంతేటి భోజరంగరాజు, విజయవాడ
శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, మచిలీపట్టణం

సురవరం ప్రతాపరెడ్డి భాషా పరిశోధనా వేదిక

27డిసెంబరు, 2019 శుక్రవారం సాయంత్రం 4-00కు

సాహితీరంగ ప్రతినిధుల సదస్సు

సభాధ్యక్షులు: **శ్రీ విహారి**

అతిథులు : **శ్రీ పెద్దింటి అశోక్‌కుమార్,** సిరిసిల్ల
అచార్య బూదాటి వెంకటేశ్వర్లు, వారణాశి
అచార్య మన్నవ సత్యనారాయణ, దుగ్గిరాల
శ్రీ సుధామ, హైదరాబాద్

సమన్వయకర్త :
డా. గుమ్మా సాంబశివరావు

పాల్గొనువారు :
శ్రీ గంభం యాజ్ఞవల్క్య శర్మ నరసరావుపేట
డా. అద్దేపల్లి విద్యావతి దేవి, తాడేపల్లిగూడెం
శ్రీ గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు, ఏలూరు
డా. కందిమళ్ల సాంబశివరావు, చిలకలూరిపేట
డా. కరసల శ్రీనివాస రావు, ఎచ్చెర్ల
డా. కూర్మాచలం శంకరస్వామి, హైదరాబాదు
డా. కె. విజయభాను, నూజివీడు
డా. కొండెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కనిగిరి
డా. చెన్నాప్రగడ వి. యస్. యస్. శర్మ
డా. వి. త్రివేణి, నిజామాబాద్
డా. వి. సీతాలక్ష్మి, విశాఖపట్టణం
డా. వెలుపోలు నాగరాజ్యలక్ష్మి, గుంటూరు
డా. ఎన్.ఆర్.ఎస్. కొల్లూరి, అమలాపురం
శ్రీ ఎస్. ఆర్. పృథ్వి, రామచేంద్రవరం
శ్రీ కె. కె. రఘునందన్, విజయనగరం
శ్రీ కె. బి. కృష్ణ, కాకినాడ
డా. దన్నన అప్పలనాయుడు, విజయనగరం
శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావు
శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు, శ్రీకాకుళం
శ్రీ ముక్కాల కూర్మారావు, ఒడిసా
శ్రీ శిరంశెట్టి కాంతారావు, హైదరాబాద్
డా. ఎం. అన్వర్ హుస్సేన్, కర్నూల్
డా. వెలుపోలు నాగరాజ్యలక్ష్మి, గుంటూరు

నిర్వహణ సహకారం :
శ్రీ సాధన నరసింహాచార్యులు
శ్రీకుర్రా ప్రసాదబాబు, ఒంగోలు
డా. సి. చెన్నకేశవులు, విజయవాడ
శ్రీ గుండాల నరేంద్రబాబు, నెల్లూరు

సురవరం ప్రతాపరెడ్డి భాషా పరిశోధన వేదిక

27 డిసెంబరు, 2019 శుక్రవారం సాయంత్రం 6-00 కు

తెలుగు బోధనారంగ ప్రతినిధుల సదస్సు

సభాధ్యక్షులు: **డా. రావి రంగారావు,** గుంటూరు

అతిథులు : **అచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి,** అనంతపురం
శ్రీ చేగొండి వీర వెంకట సత్యనారాయణమూర్తి, తణుకు

సమన్వయ కర్త: **డా. గుడిసేవ విష్ణుప్రసాద్**

పాల్గొనువారు :
శ్రీ కొల్లి నాగేశ్వర రావు, జి కొండూరు
అచార్య షేక్ మస్తాన్, గుంటూరు
డా॥ ఎం. సి. దాస్, విజయవాడ
డా॥ వీరం సుందరరావు జంగొల్లు
డా॥ అడుసుమిల్లి శ్రీనివాసరావు, విజయవాడ
డా॥ ఇమ్మడిశెట్టి చక్రపాణి, అనకాపల్లి
డా॥ మద్దాల ఆంథోనీ, విజయవాడ
డా॥ గూటం స్వామి, రాజమహేంద్రవరం
డా॥ టి సత్యనారాయణ, రాజమహేంద్రవరం
డా॥ దేవరపల్లి ప్రభుదాస్, గుంటూరు
డా॥ నాగభైరవ ఆదినారాయణ, ఒంగోలు
డా॥ పరవస్తు ఫణిశయన సూరి, విశాఖపట్నం
డా॥ పి. వి. సుబ్బారావు, చిలకలూరి పేట
డా॥ బి. లలితానంద ప్రసాద్, దుగ్గిరాల
డా॥ మానాన మునిరత్నం, తిరువళ్ళూరు
డా॥ వి. శాంతారాం, నర్సీపట్నం
డా॥ పూసల రజనీ గంగాధర్, హైదరాబాద్
డా॥ వెన్నా వల్లభరావు, విజయవాడ
డా॥ కె. విజయభాను, నూజివీడు
డా॥ జోశ్యుల కృష్ణబాబు, రాచంచర్లాపురం
డా॥ ఆర్.ఎల్. కామేశ్వర రావు, హైదరాబాదు
డా॥ ఆలా రవీంద్రనాథ్ చౌదరి, మేచర్ల

నిర్వహణ సహకారం :
శ్రీ కె.వి.ఎల్.ఎన్. శర్మ, విజయవాడ
శ్రీమతి పొట్లూరి పద్మావతీశర్మ, విజయవాడ,
శ్రీ ఎస్ కె డి ప్రసాద రావు, నూజివీడు
శ్రీ బందా వెంకట రామారావు, విజయవాడ

---

28 డిసెంబరు 2019 శనివారం ఉదయం నుండి
గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక పైన జరిగే కార్యక్రమాలు

28 డిసెంబరు 2019 శనివారం ఉదయం 9-00 కి

రాజకీయరంగ ప్రతినిధుల సదస్సు

అధ్యక్షులు: **డా. సర్రెడ్డి తులసిరెడ్డి,** పూర్వపు రాజ్యసభ సభ్యులు

అతిథులు :
శ్రీ పల్లె రఘునాథరెడ్డి, మాజీమంత్రివర్యులు
శ్రీ పైడికొండల మాణిక్యాలరావు, మాజీమంత్రివర్యులు
శ్రీ దొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ మంత్రివర్యులు, శాసనమండలి సభ్యులు
శ్రీ అలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రివర్యులు
శ్రీ మాధవ్, శాసనమండలిసభ్యులు
శ్రీ పర్వాని అశోక్‌బాబు, శాసనమండలి సభ్యులు
శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, శాసనమండలి సభ్యులు
శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు, శాసనమండలి సభ్యులు
శ్రీ ఎ. ఎస్. రామకృష్ణ, శాసనమండలి సభ్యులు
శ్రీ చిగురుపాటి వరప్రసాద్, పూర్వపు శాసనమండలిసభ్యులు
శ్రీ బలూపురం వెంకయ్య, పూర్వపు శాసనమండలిసభ్యులు
శ్రీ వి. వి. కృష్ణారావు, సమతాపార్టీ పూర్వపు అధ్యక్షులు
శ్రీ కె సుబ్బరాజు, పూర్వపు శాసనసభ్యులు
శ్రీ పాటూరి రామయ్య, పూర్వపు శాసనసభ్యులు
శ్రీ వామరాజు సత్యమూర్తి, బి జె పి, ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి

నిర్వహణ సహకారం:
శ్రీమతి యస్ వాణీ ప్రభాకరి, తణుకు,
శ్రీ రేపాక రఘునందన్, తిరువూరు,
శ్రీ బేకుమళ్ళ వెంకటప్పయ్య, విజయవాడ

డా. యశోద పూర్ణచంద్రరావు, విజయవాడ

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28-12-2019 శనివారం ఉదయం 11-00కు

పాలనారంగ ప్రతినిధుల సదస్సు

సభాధ్యక్షులు: **శ్రీ మేడిశెట్టి తిరుమలకుమార్ IRS** (విశ్రాంత)
ముఖ్య అతిథి : **శ్రీ కె అరవిందరావు IPS** (విశ్రాంత)

సమన్వయ కర్త : **శ్రీ యస్ ముత్తేశ్వరరావు** IAS (విశ్రాంత)

పాల్గొనువారు :
డా. వి.బి. రమణమూర్తి IFS, అమరావతి
శ్రీ ఎన్. కృష్ణకుమార్ IRS (విశ్రాంత), బెంగళూరు
శ్రీ బి. రమేష్ IRS (విశ్రాంత), విజయవాడ
శ్రీ సత్యానందం IRS (విశ్రాంత), విజయవాడ
శ్రీ దుగ్గిరాల సత్యనారాయణరెడ్డి, జిల్లాజడ్జి(విశ్రాంత)
శ్రీ వెల్లంకొండ చలపతి సూరి, మేజిస్ట్రేట్ (విశ్రాంత)
ఆచార్య కె. యాదగిరి, పూర్వసంచాలకులు, తెలుగుఅకాడమి
డా. లంకా వెంకటేశ్వర్లు, రిజిస్ట్రార్, ఏలూరు
శ్రీ అంగత వరప్రసాదరావు, సంచాలకులు, భూగర్భ జలం మరియు జలగణన శాఖ
శ్రీ పెరుగు రామకృష్ణ, జి.యస్. టి. ఆఫీసర్, సేల్స్‌టాక్స్, నెల్లూరు
శ్రీ మొగిలిచెండు సురేష్, అరుష పక్షి సంరాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, కడప
శ్రీమతి కె. అనూరాధ, మందలదాధికారిణి
శ్రీ వేమలపల్లి కేశవరావు, ఎ.డి.ఎం. టెలికాం (విశ్రాంత)
శ్రీ నూరుబాషా రహంతుల్లా, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, (విశ్రాంత)
శ్రీ టి. శోభనాద్రి, చీఫ్ ఇంజనీర్ (విశ్రాంత)
శ్రీ అక్కినేని భవానీప్రసాద్, (విశ్రాంత అధికారి
శ్రీ చీకోలు సుందరయ్య, (విశ్రాంత అధికారి)
శ్రీ కె. గౌరినాయుడు, విశ్రాంత అధికారి

నిర్వహణ సహకారం:
శ్రీ అర్. హెచ్. వి. ప్రసాద్, విజయవాడ
శ్రీ విష్ణుభొట్ల రామకృష్ణ, విజయవాడ
శ్రీ నాగాస్త్ర, ఏలూరు
శ్రీ ఈమని శేషయ్య, నూజివీడు

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28-12-2019 శనివారం మధ్యాహ్నం 1-00కు

సంగీత సనాతనం

డా. మీగడ రామలింగస్వామి

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక
28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 2-00గంటలకు ప్రదర్శనా ప్రసంగం

"తెలుగు వారి ఆలయ నృత్యరీతులు"

ప్రముఖ నృత్య దర్శకులు డా. సప్తా దుర్గాప్రసాద్

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక పై

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 2-30కు

తెలుగు భాషోద్యమ గీతాలు

'రంగం' ప్రజా సాంస్కృతిక వేదిక శ్రీ రాజేష్ బృందం
గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

* * *

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 3-00 గంటలకు

"కావ్యాలలో తెలుగు సొగసు" గాన ప్రసంగం
శ్రీ పాలగుమ్మి రాజగోపాల్

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 3-30కు

"ప్రపంచతెలుగు"

ధ్వన్యనుకరణ మరియు టాకింగ్ దాల్ ప్రదర్శన **శ్రీ సిల్విస్టర్**

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 4-30కు

తెలుగుతల్లి వైభవం కదంబ కార్యక్రమం

శ్రీమతి చివుకుల శ్రీలక్ష్మి, విజయనగరం, **శ్రీమతి భోగరాజు సూర్యలక్ష్మి,** విజయనగరం **శ్రీమతి కొంకేపూడి అనూరాధ,** విజయనగరం, **శ్రీమతి గుమ్మా నాగమంజరి,** శృంగవరపుకోట, **శ్రీమతి రావాడ కృష్ణకుమారి,** సాలూరు, **శ్రీమతి బేకుమళ్ల విజయలలిత,** పూసపాటిరేగ పాల్గొంటారు.

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 5-00కు

"పలకరిస్తే పద్యం" డా. రాధశ్రీ

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 5-30కు

"యువత-తెలుగుభవిత" ప్రత్యేకప్రసంగం
శ్రీ అనంతశ్రీరామ్ సినీగేయరచయిత

* * *

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 6-00కు

"పారిజాతాపహరణంలో సత్యాకృష్ణుల ప్రణయఘట్టం"

నృత్య ప్రదర్శన
కళారత్న కె. వి. సత్యనారాయణ బృందం

గిడుగు రామమూర్తి సాహితీ సాంస్కృతిక వేదిక పై

28 డిసెంబరు 2019 శనివారం సాయంత్రం 6-30కు

జీవిత సభ్యులు మరియు ప్రతినిధుల కవిసమ్మేళనం

నిర్వాహకులు :
శ్రీ వి.యస్.ఆర్.యస్. సోమయాజులు, కాకినాడ
డా. వేమూరి సత్యవతి, విజయవాడ
డా. చిలకా అనిత, గుంటూరు
డా॥ ఐందారు జ్యోతి స్వరూపరాణి, తెనాలి
శ్రీమతి కోదూరు సువర్చ, తిరుపతి
శ్రీమతి ఘాలి లలిత ప్రవల్లిక, నెల్లూరు,
శ్రీమతి దేవరకొండ జ్యోత్స్నాదేవి, కర్నూలు
శ్రీమతి ఉండవల్లి సుజాతామూర్తి, విశాఖపట్టణం,
డా॥ యడవల్లి మనోరమ, నరసరావుపేట
శ్రీమతి అమరజ్యోతి, అనకాపల్లి
శ్రీమతి నందనం సరస్వతి, విజయవాడ
శ్రీ గత్తం వెంకటేశ్వరరావు, విజయవాడ
శ్రీ ఖందావు మన్నభరావు, విజయవాడ
శ్రీమతి సాయినేని శైలజ, విజయవాడ
శ్రీ ఎన్ కె. డి. ప్రసాదరావు, నూజివీడు,
శ్రీమతి పోగంబ విజయశ్రీ, గుంటూరు
డా॥ ప్రియ నితిన్ మహేంద్రకర్, పోలూపూర్
శ్రీ పులుభాండం శ్రీనివాసరావు, శ్రీకాకుళం
శ్రీమతి మాదిరాజు శివలక్ష్మి, ఉయ్యూరు
శ్రీ హరాపత్ సీతానాయక్, ఖమ్మం
కళాప్రణతి జంధ్యాల వెంకటరామశాస్త్రి, కాకినాడ
డా॥ శేషుకుమార్, విజయవాడ

---

28 డిసెంబరు, 2019 శనివారం ఉదయం నుండి
సురవరం ప్రతాపరెడ్డి సాహితీ సాంస్కృతిక వేదిక పై జరిగే సదస్సులు

28 డిసెంబరు, 2019 శనివారం ఉదయం 9.00 గంటలకు

'సాంకేతిక తెలుగు'రంగ ప్రతినిధుల సదస్సు

అధ్యక్షులు:
అచార్య గారపాటి ఉమామహేశ్వర రావు, హైదరాబాదు

అతిథులు
శ్రీ కూచిభొట్ల ఆనంద్, సిలికాన్ వ్యాలీ
డా॥ పాలెపు సుబ్బారావు,
సంచాలకులు, ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారం, పరిశోధనా కేంద్రం, హైదరాబాద్

సమన్వయకర్త :
శ్రీ గబ్బిట దుర్గాప్రసాద్, ఉయ్యూరు

పాల్గొనువారు :
డా॥ యస్. రాంబాబు, CIIL, మైసూరు
డా॥ పి మాధ్యూ, నేషనల్ ట్రాన్స్‌లేషన్ మిషన్, మైసూరు
శ్రీ వీవెన్, హైదరాబాద్
శ్రీ పవన్ సంతోష్, హైదరాబాద్
శ్రీ పెద్ది సాంబశివరావు, గుంటూరు
శ్రీ కిరణ్ కుమార్ 'దాసుభాషితం' చెన్నై
డా॥ జె. సీతాపతిరావు, నూజివీడు
డా॥ బి. నాగశేషు, మైసూరు
శ్రీ రహ్మానుద్దీన్, విజయవాడ

నిర్వహణ సహకారం:
శ్రీ చంకాయలపాటి రామకృష్ణ, ఒంగోలు
శ్రీ కోలా శేఖర్, విజయవాడ
శ్రీ యం. అంజయ్య, విజయవాడ
శ్రీ తన్నీరు బాలాజీ, గుర్రం వారి పాలెం

సురవరం ప్రతాపరెడ్డి సాహితీ సాంస్కృతిక వేదిక

28 డిసెంబరు, 2019 శనివారం ఉదయం 11-00కు

**తెలుగు భాషోద్యమ ప్రతినిధుల స

పాలమూరులో పల్లవించిన గజల్ గీతికలు

"రత్నగీతికలు" ఆవిష్కరించిన జెడ్పీ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి

పాలమూరు కవులు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలకు ప్రాణం పోస్తూ సాహిత్యక్షేత్రాన్ని సుసంపన్నం చేస్తున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఉర్దూలో ప్రఖ్యాతగాంచిన సాహిత్యప్రక్రియ గజళ్ళను తెలుగులోకి అనువదించిన డాక్టర్ ఉందేకోడు రత్నయ్య పాలమూరు కీర్తిప్రతిష్టలనుఇనుమడింపచేశారని పేర్కొన్నారు. డిసెంబర్ 22 న పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పాలమూరు జిల్లా ప్రసిద్ధ సాహిత్య పరిశోధకులు డాక్టర్ ఉందేకోడు రత్నయ్య ఉర్దూ నుంచి తెలుగులోకి అనువదించిన "రత్నగీతికలు" గ్రంథాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ ఉందేకోడు రత్నయ్య అనువదించిన ఉర్దూ గజళ్ళు చాలా చక్కగా ఉన్నాయన్నారు. అందరికీ అర్థమైన భాషలో అనువదించడం గొప్ప విశేషమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఉర్దూలో గజళ్ళు అందరినీ ఆకట్టుకుంటాయన్నారు. అర్థం కానివారికి రత్నయ్య తెలుగులోకి అనువదించి సాహిత్యానికి మేలు చేశారన్నారు. గజళ్ళు ఎవ్వరినైనా ఆకట్టుకుని ఆహ్లాదపరుస్తాయన్నారు. కృతికర్త డాక్టర్ ఉందేకోడు రత్నయ్య మాట్లాడుతూ ఉర్దూభాషలోని గజళ్ళను తెలుగువారికి పంచాలనే తపనతో వీటిని అనువాదం చేశానన్నారు. పుస్తకసమీక్షను యువకవి ఇరువెంటి వెంకటేశ్వరశర్మ చేస్తూ రత్నగీతికలులోని పలు గజళ్ళను సభికులకు వినిపించారు. ఆత్మీయ అతిథులు ఉన్నత విద్యాశాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.టి.సురేందర్ రావు, ఆలిండియా స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్యాంసుందర్ రావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ సంయోజకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, గుముడాల చక్రవర్తిగౌడ్, సృజామి, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ ఎం.పుష్పలత, డాక్టర్ ఎం.ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

22న హైదరాబాద్ పద్మారావు నగర్ లో జరిగిన కవి సాయంత్రం నాల్గవ వార్షికోత్సవానికి విశిష్ట అతిథిగా పాల్గొని సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా సత్కారాన్ని పొందుతున్న సినీ గేయ కవి మౌనశ్రీ మల్లిక్.

డిసెంబర్ 22న ప్రముఖ రచయిత్రి శ్రీమతి అనూరాధ బాలల పుస్తకం "పసిమొగ్గలు" ఆవిష్కరణ సందర్భంగా హైదరాబాద్ కళ్యాణ్ నగర్ 3 వెంచర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో (ఎడమ నుంచి కుడికి)శ్రీ వై.యస్. ప్రసాదరావు,కుమారి ఎ. మానస లక్ష్మి,శ్రీ వి. వి. సత్య ప్రసాద్, శ్రీ రామ దుర్గం మధుసూదన రావు ,యలమర్తి అనూరాధ ,శ్రీచొక్కాపు వెంకటరమణ,శ్రీ జె శ్రీనివాస్,శ్రీమతి పత్తెం వసంత, శ్రీమతి షేక్ నసీమా బేగం, శ్రీ మంజుల గౌడ్ గార్లు పాల్గొన్నారు .

కొత్త సంవత్సర వేడుకలకు భారీ బందోబస్తు

మహిళల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

బెంగళూరు,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా బెంగళూరు పోలీసలులు గట్టి ఏర్పాట్లను చేస్తున్నారు. నగరంలో నడిరోడ్డుపైనే అమ్మాయిలను యువకులు లైంగికంగా వేధించిన ఘటన నేపథ్యంలో పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సిసి కెమెరాల ఏర్పాటుకు ఆదేశించారు. భారీగా పోలీసులను మోహరించి బందోబస్తు చేపట్ట బోతున్నారు. కొత్త ఏడాదికి మరో నాలుగైదు రోజులే ఉండడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డిసెంబరు 31 న కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొనే మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కోసం ప్రత్యేకంగా రోడ్డుపై బారికేడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా బెంగళూరు నగరంలోని బ్రిగేడ్ రోడ్డు, ఎంజీరోడ్లపై తమను లైంగికంగా వేధించారని గత ఏడాది పలువురు మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మహిళల కోసం రోడ్లపై ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేయడంతోపాటు మగతోడు లేకుండా ఉత్సవాలకు రావద్దని పోలీసులు సూచించారు. ఈ ఏడాది వేడుకల్లో ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సమావేశాలు నిర్వహించారు. అలాగే ఈయేడు ఎలాంటి ఘటనలు జరిగినా చర్యలు తీసుకుంటామని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.

మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి

నిజామాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటినట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ టిఆర్ఎస్ కార్యకర్తలు కృషిచేయాలని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పారని అయినా ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదన్నారు. పార్టీల నాయకులందరూ కలిసి మహాకూటమిగా ఏర్పడి ఎన్నికల్లో గెలవాలని ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు టీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారని అన్నారు. పంచాయితీ ఎన్నికల్లోనే టీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, అభ్యున్నతి సాధ్యమని నమ్మారని అన్నారు. అదే నమ్మకాన్ని మరోమారు ఈ మున్సిపల్ ఎన్నికల్లోనూ నిజం చేస్తారన్నారు. ఇతర పార్టీల వారికి ఓట్లు పడని పరిస్థితి ఉందని అన్నారు. వారికి ఓట్లు పడవని తెలిసి గ్రామాల్లో కుట్రలు, కుతంత్రాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించేందుకు కృషిచేయాలన్నారు.

జాతీయ జనాభా పట్టిక సవరణ ప్రక్రియ

హైదరాబాద్, డిసెంబర్ 25:2021 జనాభా లెక్కల సేకరణ తొలి విడుత పక్రియతోపాటే వచ్చే ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య ఎన్పీఆర్ పక్రియనూ చేపట్టనున్నారు. వివాదాస్పద జాతీయ పౌర జాబిత, పౌరసత్వ సవరణ చట్టంపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న ప్రస్తుత తరుణంలో కేంద్ర క్యాబినెట్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రతిదీ అనుమానించి ప్రజలను రెచ్చగొడుతున్న విపక్షాలకు ఇది కూడా అనుమానభూతంగా కనిపిస్తుంద నడంలో సందేహం లేదు. అసోం మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జాతీయ జనాభా పట్టికను సవరించనున్నారు. ఎన్పీఆర్ సవరణకు ప్రభుత్వం ప్రజల నుంచి ఎలాంటి పత్రాలు కానీ, బయోమెట్రిక్ వివరాలను కానీ సేకరించబోదని ప్రభుత్వం స్పష్టం చేసింది. స్వీయ ధ్రువీకరణ కింద ప్రజలిచ్చిన సమాచారాన్నే తీసుకుంటారు.

దేశంలోని ప్రతి పౌరుడికి సంబంధించిన సమగ్ర గుర్తింపు డాటాబేస్‌ను రూపొందించడమే ఎన్పీఆర్ ప్రధాన ఉద్దేశమని కూడా ప్రకటించింది. నిజానికి డేటాబేస్ చాలా అసవరం. దీని ద్వారానే ప్రజలకుఅ వసరమైన పథకాలు రూపొందించడం వీలవుతుంది. ఇది ఏ దేశంలో అయినా చేస్తారు. రాజకీయాలకు అలవాటు పడ్డ మనం ఏ కార్యక్రమం చేపట్టినా విమర్శలు చేయడం సర్వసాధారణంగా మారింది. ఈ డాటాబేస్‌లో జనాభా సమాచారంతోపాటు బయోమెట్రిక్ వివరాలు కూడా ఉంటాయి. 2021 జనభా లెక్కల సేకరణ తొలి విడుత పక్రియతోపాటే వచ్చే ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య చేపట్టనున్నారు. గత మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పదేండ్ల తర్వాత దీన్ని ఎన్డీఏ ప్రభుత్వం సవరిస్తున్నది.

వివిధ సంక్షేమ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు తమిళనాడు, బెంగాల్, ఒడిశా, మిజోరం తదితర రాష్ట్రాల ప్రభుత్వాలు ఎన్పీఆర్ డాటాను వినియోగిస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల, సౌభాగ్య వంటి పథకాలకు కూడా ఈ సమాచారాన్ని ఉయోగించనున్నారు. ఎన్పీఆర్ వల్ల దేశంలోని ప్రతి కుటుంబం, వ్యక్తికి సంబంధించిన సమాచారం లభిస్తుందని, జాతీయ భద్రతకు, సామాజిక పథకాలను పారదర్శకంగా, సమర్థంగా అమలు చేసేందుకు ఇది దోహదపడుతుందని కేంద్ర హోం శాఖ అధికారులు తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సమర్థంగా పంపిణీ చేసేందుకు ప్రతి కుటుంబం, వ్యక్తికి సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని రూపొందించడమే ఎన్పీఆర్ ఉద్దేశమని పేర్కొన్నారు. ఎన్పీఆర్‌కు జనన, మరణ ధ్రువీకరణను లింక్ చేయడం ద్వారా భవిష్యత్తులో రిజిస్టర్ ఆధారిత జనగణనకు మార్గం ఏర్పడుతుందని వివరించారు. పౌరసత్వ చట్టం, పౌర జాబితాలమీద ఇప్పటికే ప్రతిపక్షాలు ముస్లింలను తప్పుదోవ పట్టించి ఆందోళనలకు పురిగొల్పాయి. దేశవ్యాప్తంగా ఆందోళనలను ఎగదోస్తున్నాయి. చలిమంటలు కాచుకుంటున్నాయి. ఈ కేంద్రమంత్రివర్గం జాతీయ జనాభా పట్టిక రూపకల్పనకు సంబంధించిన కీలకమైన అడుగువేసింది. నాలుగేళ్ళక్రితం ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన డేటాకు మరిన్ని అదనపు వివరాలు చేర్చడం ద్వారా ఈ నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్పీఆర్)ను ఆధునీకరించబోతున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో దీనిని జనాభాలెక్కల సేకరణ తొలివిడత కార్యక్రమంతో కలిపి ప్రభుత్వం అమలు జరప బోతున్నది. నిజానికి ఇవన్నీ సర్వసాధారణంగా సాగిపోయే కార్యక్రమాలు. అయితే అధికారానికి దూరంగా ఉండలేని కాంగ్రెస్ ఇప్పుడు ప్రతిదీ భూతద్దంలో చూపడం ద్వారా ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నది. దేశంలోని ప్రతీ ఒక్కరి పౌరసత్వాన్నీ నిగ్గుతేల్చే ఎన్పిఆర్ ఆధారంగానే ఎన్నార్సీ రూపొందబోతున్నది. అందుకే ఎన్పిఆర్‌మీద ప్రజలకు ఏ అనుమానాలూ అక్కరలేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. అభివృద్ధికి కొలమానంగా భావిస్తున్న జనాభా లెక్కల మాదిరిగానే, ఎన్పిఆర్‌ను సైతం ఓ పక్రియగా తప్పు బట్టాల్సిం దేమీ ఉండదు. స్థానికంగా నివసించేవారి ఈ డేటా సేకరణ సుదీర్ఘ పత్రాల నింపుడు కార్యక్రమం కాదనీ, సపోర్టింగ్ డాక్యుమెంట్లు ఏమాత్రం అవసరం లేని సాధారణ వివరాలు సరిపోతాయని ప్రభుత్వం చాలా స్పష్టం చేసింది. ఆధునిక సాంకేతికతను అద్భుతంగా వాడుకోవచ్చని హామీ ఇస్తున్నది. తల్లిదండ్రులు పుట్టిన తేదీ, స్థలం, గత నివాస వివరాలు తెలియచేయవలసి ఉంది. ఉంటుంది. అయితే గతంలో బంగ్లాదేశ్ చొరబాటుదారులపై గట్టిగా పోరాడిన మమతా బెనర్జీ ఇప్పుడు బంగ్లాదేశీ చొరబాటు దారులను రక్షించు కోవడానికి ఆమె దేశభద్రతను ప్రమాదంలో పడేస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. దేశభద్రత రీత్యా యూపీఏ ఆమోదించి, ఆచరించిన కార్యక్రమాన్ని ఇప్పుడు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పౌరసత్వంపై కూడా విపక్షాలు కళ్లు తెరవాలి. అనవసరంగా ప్రజల్లో ఆందోళనలు సృష్టించి గందరగోళం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. అన్నింటికి మించి దేశ ప్రయోజనాలు ముఖ్యమని గుర్తించాలి. గతంలో పార్లమెంటులో ఏం మాట్లాడారో వారు గుర్తు చేసుకోవాలి. అవన్నీ మరచి విశాల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన కార్యక్రమాలను అడ్డుకోవడం ద్వారా దేశ ప్రగతిని పణంగా పెట్టొద్దు. ఇలాంటి కుహనా రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారు.

నీటి సద్వినియోగంతోనే సమస్యకు పరిష్కారం

నదుల అనుసంధానం కార్యాచరణ కావాలి

హైదరాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): రాయలసీమలో నీటి సౌకర్యాలు పెంచి రైతాంగాన్ని ఆదుకుంటామని, ఎపి సిఎం జగన్ తన పర్యటనలో హామీ ఇచ్చారు. గత కొన్నాళ్లుగా రాయలసీమ విషయంలో ప్రకటనలే తప్పాచరణ సాధ్యం కావడం లేదు. తాజాగా సిఎం వైఎస్ జగన్ చేసిన ప్రకటన ఆచరణలోకి వస్తే అంతకన్నా భాగ్యం ఉండదు. నదుల అనుసంధానంపై ఆర్భాటంగా ప్రకటన చేసిన ప్రధాని మోడీ దానిపై ఎలాంటి కార్యాచరణా ప్రకటించలేదు. ఈ పరిస్థితికి కారణమెవరన్నది ఆలోచన చేయాలి. దేశంలో జలజగడాలు తీవ్రమవుతున్న తరుణంలో దేశంలో 70వేల టీఎంసీల నీటి లభ్యత ఉందని, కానీ సాగవుతున్న భూమి 40 కోట్ల ఎకరాలు మాత్రమే ఉందని గతంలో సీఎం కేసీఆర్ వెల్లడించిన వివరాలు కార్యాచరణకు పునాది కావాలి. రాష్ట్రాలు, ప్రాంతాలమధ్య జలవివాదాలు తీవ్రం అవుతున్న వేళ నీటి సమస్యలు రాకుండ రాష్ట్రాల మధ్య సయోధ్యకు ప్రయత్నాలు సాగాలి. ఉన్ననీరు వృధాగా సముద్రంలో కలసి పోతోంది. నదుల అనుసంధానంతో నీటిని మళ్లిస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఈ విషయంలో అడుగు ముందుకు వేయలేదు. గంగా కాలుశ్యం ప్రాజెక్ట్ ముందుకు సాగడం లేదు. వ్షాకాలంలో 25-30 కోట్ల ఎకరాల్లోనే మొదటి పంట పండిస్తున్నారని, రెండో పంట సాగువిస్తీర్ణం ఐదారుకోట్ల ఎకరాలకు పరిమితమవుతున్నది. దేశంలో ప్రతి ఎకరాకు నీరు అందించినా.. 30 వేల టీఎంసీల నీరు మిగులుతుందని, అయినా ఏడు దశాబ్దాలుగా సాగునీటి కోసం కష్టపడుతూనే ఉన్నామన్నారు. చైనాలో యాంగ్జీ నది నుంచి 2400 కి.మీ.దూరంలోని ఉత్తర చైనాకు 1600 టీఎంసీల నీటిని తరలించి, ఆ ప్రాంత అవసరాలు తీరుస్తున్నారు. అటువంటి ప్రయత్నం మనదేశంలో ఎందుకు జరుగడంలేదు. ఇదే సందర్భంలో అమెరికా సంస్థ చేసిన హెచ్చరిక మనదేశంలో నీటి కటకటలకు అద్దం పడుతోంది. అంటే పాలకుల వైఫల్యం కారణంగా నీటిని సంరక్షించుకోలేకపోతున్నాం. పర్యావరణ పరిరక్షణ.. నీటి వనరుల పొదుపు పట్ల ప్రజల్లో అవగాహన కోసం నిరంతర ప్రచారోద్యమం సాగుతున్నా.. తాగునీటికి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. తాజాగా ఉపగ్రహాలు పంపిన చిత్రాలు..

అంచనా వేసిన దానికంటే ముందే భారత దేశంలో తాగునీటికి కటకట ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నాయి. భారతదేశంలోని రిజర్వాయర్లు, డ్యామ్‌లు పూర్తిగా అడుగంటడంతోపాటు భూతాపం పెరుగుదలకు కారణమవుతున్నదన్న విమర్శ వినిపిస్తున్నది. గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రవహిస్తున్న నర్మదా నదిపై నిర్మించిన రెండు రిజర్వాయర్ల నుంచి నీటి కేటాయింపుల తీరుపై ఆయా రాష్ట్రాల ప్రజల మధ్య ఉద్రిక్తతలు తలెత్తే ముప్పు పొంచి ఉన్నదని ఈ అధ్యయనం హెచ్చరించింది. గుజరాత్‌లో నిర్మించిన సర్దార్ సరోవర్ డ్యామ్ దిగువన నీటి నిల్వలు పడిపోవడంతో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీని పరిధిలోని మూడు కోట్ల మందికి పైగా ప్రజలకు తాగునీటిని సరఫరా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో సర్దార్ సరోవర్ డ్యామ్ పరిధిలోని రైతులంతా పంటలు సాగు చేయొద్దని కోరిన గుజరాత్ ప్రభుత్వం.. గత నెలలో సాగునీటి సరఫరాను నిలిపివేసింది. వర్షాభావ పరిస్థితులతో మధ్యప్రదేశ్‌లోని ఇందిరాసాగర్ డ్యామ్‌లో నీటి నిల్వలు సీజనల్ స్థాయి కంటే తక్కువగా ఉన్నాయి. మూడేండ్లుగా నెలకొన్న వర్షాభావంతో మొరాకోలో గల రెండో అతిపెద్ద రిజర్వాయర్ అల్ మాస్సిరా రిజర్వాయర్‌లో నీటి నిల్వలు 60 శాతానికి పైగా తగ్గిపోయాయి. అల్ మస్సిరా రిజర్వాయర్ పొరుగున ఉన్న కాసాబ్లాంకా వంటి నగరాల పరిధిలో పంటల సాగు విస్తీర్ణం పెంచడం కూడా ఈ దుస్థితి కారణాల్లో ఒకటి. మరోవైపు ఐదేండ్లుగా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న స్పెయిన్‌లోని బెండి యా డ్యామ్‌లో 60 శాతం నీటి నిల్వలు తగ్గాయి. తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఇరాక్‌లోని మోసుల్ డ్యామ్ 1990 నాటి నీటి నిల్వలతో పోలిస్తే 60 శాతం నీటినిల్వలు తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు మెరుగైన నీటి నిర్వహణ యాజమాన్య పద్ధతులను అమలు పరుచాలని, అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల రిజర్వాయర్లలో నీటి నిల్వలు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మనదేశంలో ఇప్పుడు కావేరీ వివాదం, గోదావరి వివాదం, కృష్ణా వివాదం సాగుతోంది. నీటి లభ్యత ఉన్నా నిర్వహణా లోపం కొట్టొచ్చినట్లుగా ఉంది. సంకల్పం లేకపోవడం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. కెసిఆర్ అన్నట్లుగా వీటిని ఒడిసిపట్టుకునే ప్రయత్నం చేయాలి. భగీరథ ప్రయత్నంతో పాటు నదుల అనుసంధానం జరగాలి. అనుసంధానంతో వృధా నీటిని వాడుకునేలా ప్రయత్నాలు మొదలు పెడితే తప్ప ముందుకు సాగలేం.

సదా చిరునవ్వులోని హాయిని చిలికించే సుమనోహరం - సంస్కారం

సలక్షణమైన లక్ష్యసిద్ధిని అలవరుస్తుంది - సంస్కారం
సమయస్ఫూర్తితో మెలిగేలా చేస్తుంది - సంస్కారం
సంతోషంగా సంచరిస్తూ సమాధి చేసే పన్లు చేయనివ్వదు - సంస్కారం
సద్భావనతో - సాగేలా చేసే సాగరం - సంస్కారం

సమైక్యతతో మమైక్యమయ్యేలా చేస్తుంది - సంస్కారం
స్వచ్ఛమైన సేవాభావంతో సంచరించేలా చేస్తుంది - సంస్కారం
సవినయంగా వుంటూ - సాగతీత పన్లు చేయనివ్వదు - సంస్కారం
సర్వోత్తమ మానవీయతను మారాకు వేయిస్తుంది - సంస్కారం

సమున్నత సంబరాలనందించే సుమహారం - సంస్కారం
సంచలనాలను సృష్టించే సన్మార్గాన్ని అందిస్తుంది - సంస్కారం
సరాగంగా అలరిస్తూ - సర్వనాశనం చేయనివ్వదు - సంస్కారం
సుమగంధపు సమ్మోహనాలను సొంతం చేసుకుంది - సంస్కారం

సముచిత సంకల్ప సిద్ధిని చేకూరుస్తుంది - సంస్కారం
సమస్యలను - సామరస్యంగా పరిష్కరించుకునేలా చేస్తుంది - సంస్కారం
సహకారంగా సంచరిస్తూ - అపకారపు పన్లు చేయనివ్వదు - సంస్కారం
సదా చిరునవ్వులోని హాయిని చిలికించే సుమనోహరం - సంస్కారం

-లంకా వెంకట సుబ్రహ్మణ్యం
సెల్: 94404 48650

ఆశ్రమ పాఠశాలల్లో పౌష్టికాహారం

ఆదిలాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టాక హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు వారంలో ఒక రోజు ఎగ్ ఫ్రైడ్ రైస్, ప్రతి రోజూ కోడిగుడ్డు, ఉదయం అల్పాహారం అందిస్తున్నారు. సాయంత్రం పాలు, బిస్కెట్, అరటి పండ్లు వంటివి అందించి విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు.

పదోతరగతిలో విద్యార్థుల ప్రమాణాలను పెంచడంతో పాటు ఎప్పటికప్పుడు వారిని విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారు. గతంలో ఆశ్రమాల్లో ఫలితాలు చాలా అధ్వానంగా ఉండేవి. కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా పరిస్థితిలో మారుతోంది. ఈ ఏడు విద్యార్థుల్లో ప్రతిభను పెంచేందుకు ఐటీడీఏ అధికారులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలకు ఉన్నతాధికారులు కార్పొరేట్ స్థాయిలో హంగులు కల్పించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారు.

ఆశ్రమాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించి ఉన్నత విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా సౌకర్యాలుకల్పిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన విద్య, వైద్యంపై ప్రత్యేక చొరవ చూపుతున్నదనడానికి ఇదే నిదర్శనం. ఇందులో భాగంగా గిరిజనులు ఉంటున్న ఆశ్రమాల్లో సౌకర్యాలను మెరుగుపర్చడంతో పాటు భోజనం మెనూలో పెను మార్పులు చోటు చేసుకుంటూ కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు అందనున్నాయి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఉన్న 123 ఆశ్రమాల్లో వేలాది మంది గిరిజన విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఇద్దరు పడుకునేందుకు వీలుగా రెండు అంతస్తుల బెడ్స్, పాఠశాలలో బాక్స్ టేబుల్స్, ట్రంక్ బాక్స్‌లు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్ యూనిఫారాల మాదిరిగా మూడు రకాల యూనిఫారాలు, టై, బెల్ట్, ఐడీ కార్డులు సమకూర్చుతున్నారు. స్పోర్ట్స్ విద్యార్థులకు ప్రత్యేక సూట్, షూ, ప్రత్యేక ఆహారం లాంటివి అందనున్నాయి.

విద్యార్థులపై ప్రత్యేక చొరవ చూపిస్తూ స్లిప్ టెస్ట్‌ల ద్వారా పదోతరగతి తుది పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తారు. విద్యార్థుల్లో పదోతరగతి కామన్ పరీక్షలపై ఉన్న భయం పోగొట్టి సబ్జెక్టుల వారీగా మంచి మార్కుల సాధించేందుకు కృషిమొదలయ్యింది. దీంతో వీటి ఏర్పాటు లక్ష్యం ఫలించబోతున్నది.

దేశ ప్రజల హితం కోరే కార్యక్రమాలు రావాలి

అభివృద్ధి రాజకీయాలను ఎవరూ తప్పుపట్టరు

హైదరాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): ఇటీవలి కాలంలో దేశంలో జరుగుతున్న ఆందోళనలు, వివిధ సమస్యలను దృష్టిలో పెట్టుకుని పాలకులు ముందుకు సాగాల్సి ఉంది. ఇటీవలి ఎన్నికల ఫలితాలు అందుకు కనువిప్పుకావాలి. దేశ హితం కోరి పాలకులు అడుగువేయాలి. రాజకీయాలంటే ఎదుటి వారిని ఓడించడమే లక్ష్యం కాదు. జార్ఖండ్‌లో ఫలితాలు ఓ రకంగా బిజెపికి కూడా గుణపాఠం లాంటివి. అభివృదద్ఇని విస్మరించడం వల్లనే గిరిజన ప్రజలు బిజెపిని తిరస్కరించారు. రాజకీయమంటే అంకితభావంతో దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం. ప్రజలను దేశం కోసం ప్రభావితం చేయడం కావాలి. అభివృద్ధి అన్నదే నినాదంగా రాజకీయాలు నడవాలి. అప్పుడే దేశంలో అసమానతలు తొలగిపోతాయి. అలాగే యువతను భాగస్వామ్యం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలి. మెచ్చుకోలు ప్రసంగాలతో కాకుండా పక్కా ప్రణాళిక, అందుకు తగ్గట్లుగా కార్యాచరణ లక్ష్యంగా పాలన సాగాలి. 70 ఏళ్లు దాటినా ఇంకా ఆకలి, అవిద్య, అనారోగ్యాలు, పర్యావరణ సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. వీటికి కారణం ఎవరో పాలకులు గుండెలమీద చేయివేసుకోవాలి. ప్రజలు ఇందుకు కారణం ఎన్నడూ కాదు. అధికారం అప్పగించినప్పుడు సరైన దారిలో పాలకులు నడవకపోవడం వల్లనే ఈ దౌర్భాగ్యం మనలను వెన్నాడుతున్నాయని గుర్తించాలి. భారతదేశంలో గ్రామస్వరాజ్యం రావాలని గాంధీజీ కలలు కన్నప్పటికి ఆయన సారథ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అర్ధ దశాబ్దం పాలించినా అది సాకారం కాలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారానే గ్రామస్వరాజ్యం సిద్ధించగలదు. గ్రామాలు బాగుపడితేనే దేశం ఆర్థికంగా పటిష్టం అవుతుంది. అందుకు పాలకులు నడుం బిగించాలి. ఆ దిశగా కార్యక్రమాలు చేయాలి. అయితే గ్రామాల్లో అలాంటి కార్యక్రమాలు జరుగుతున్న దాఖలాలు కనబడడం లేదు. ప్రజలు ఉపాధి కోసం గ్రామాలను వదిలి పట్టణాలకు వలసలు పోతున్నారు. దీనికి కారణం ఏంటన్నది ఆలోచన చేయాలి. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాకారం చేసుకోవాలంటే కఠిన శ్రమ తప్పదు. తమ కలలు, ఆకాంక్షలు, ఆదర్శాలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యం యువతలో కలిగించాలి. వారిలో నిరాశా నిస్పృహలు వస్తే దేశానికి ప్రమాదం. అలాకాకుండా వారు నిరుద్యోగులగా మిగలకుండా, కనీసం స్వయం ఉపాధి పొందేలా ప్రణాళికను అమలు చేయాలి. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించినా ఇప్పటికీ పౌష్టికాహారలేమి కారణంగా వ్యాధుల బారిన పడుతున్నాం. సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరికీ అందేలా చేయగలగాలి. ఇదే మనముందున్న సవాల్. మన పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి, దేశ భవిష్యత్తుకు ఇది చాలా ముఖ్యం. 2022 నాటికి మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు అవుతుంది. ఇవి రెండూ ప్రత్యేక సందర్భాలు. స్వాతంత్రోద్యమ నేతలు, రాజ్యాంగ నిర్మాతలు కలలుగన్న దేశాన్ని సాధించడానికి మనం పాటుపడదామన్న పిలుపు మేరకు పాలకులు ఇప్పటికైనా తమ పంథా మార్చుకోవాలి. ఎంతకాలం అధికారంలో ఉన్నామన్న దానికన్నా ఎన్ని మంచి పనులతో దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లామన్నది లక్ష్యం కావాలి. అధికారంలో ఉన్న వ్యక్తుల కంటే వ్యవస్థలు చాలా ముఖ్యమనీ, ఇవి నిజాయత

న్యూ ఇయర్ వేడుకల్లో జీరో యాక్సిడెంట్ కోసం కసరత్తు

నిబంధనల మేరకు నడచుకోవాలని సూచన

కఠినంగా నిబంధనల అమలుకు అధికారుల ఆదేశాలు

హైదరాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అపశృతికి తావులేకుండా, జీరో యాక్సిడెంట్ డే కోసం పోలీసులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే అనేక విధాలుగా ప్రచారం చేపట్టారు.

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. డిసెంబర్ 31న రాత్రికి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు వెలువరించారు. నూతన సంవత్సర వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు మూడు కమిషనరేట్ల పోలీస్ ఉన్నతాధికారులు పలు నిబంధనలను రూపొందించారు. న్యూ ఇయర్ ఈవెంట్ పర్మిషన్లకు సంబంధించి ముందస్తుగా కనీసం ఏడు రోజుల ముందు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. డిసెంబర్ 31న రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు మాత్రమే న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి ఉంటుందన్నారు. ఈవెంట్లకు నిర్వాహకులు అనుమతులు ఉన్నవారినే అనుమతించాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ఆంక్షలు ఉంటాయని, డ్రంకెన్ డ్రైవ్ చేయొద్దని కూడా హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు సజావుగా, శాంతియుతంగా సాగడానికి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో కట్టుదిట్టమైన చర్యలకు పూనుకున్నారు. సైబరాబాద్ పరిధిలోని స్టార్ హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, ఫార్మ్ హౌస్‌లు, రిసార్టుల యాజమాన్యలతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సమావేశం అయ్యారు. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏటా మద్యం మత్తులో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమేకాక ఇతరుల ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. సైబరాబాద్ పరిధిలో గతేడాది పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగలేదన్నారు. ఈసారి నూతన సంవత్సర స్వాగత వేడుకల్లో కూడా గతేడాదిలాగానే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో న్యూఇయర్ వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎక్కువగా స్టార్ హోటళ్లు, క్లబ్‌లు, పబ్‌లలో ప్రత్యేక ఈవెంట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈవెంట్లు జరిగే ప్రాంతంలో ప్రతిచోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో... అక్కడ నిర్వహణ బాధ్యతల కోసం ప్రైవేట్ సెక్యూరిటీలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. నిబంధనలు అతిక్రమించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. 31న రాత్రి మహిళల భద్రత కోసం షీటీమ్స్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారిని అరెస్ట్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు. అలాగే ఆ రోజు రాత్రి ఒంటి గంట తర్వాత స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసులు సన్నద్ధమయ్యారు. పేకాటరాయుళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. రేవ్ పార్టీలకు అనుమతి లేదన్నారు. అగ్నిప్రమాదాలకు నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, అవి జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బుధవారం మహబూబ్‌నగర్‌లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో పాలమూరు సాహితీ ఆధ్వర్యంలో "బాలల మొగ్గలు" కవితా సంకలనం ఆవిష్కరణలో బోల యాదయ్య, డా॥ భీంపల్లి శ్రీకాంత్, బూర్గుల శ్రీనాథశర్మ , డా॥ బోగ కోదండపాణి, ప్రముఖ న్యాయవాడి వి. మనోహర్‌రెడ్డి, కోట్ల వెంకటేశ్వర రెడ్డి, ఆవిష్కర్త బైస దేవదాసు, డా॥ఏనుగు నర్సింహారెడ్డి, చిత్తలూరి సత్యనారాయణ, విజేత వెంకటరెడ్డి, డా॥ గుంటి గోపి.

హాస్టళ్లలో వసతుల మెరుగు

నిజామాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు దుప్పట్లు పూర్తిస్థాయిలో పంపిణీ చేశామని జిల్లా బీసీ సంక్షేమాధికారి అన్నారు. ఒక్కో నియోజక వర్గానికి ఒక రెసిడెన్సియల్ పాఠశాలను మంజూరు చేసిందని వీటికి సంబంధిన పూర్తిస్థాయి నివేదికలు ఇంకా రాలేదన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. 5వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రవేశపరీక్ష నిర్వహించి ఈ పాఠశాలల్లో విద్యాభ్యాసం కొనసాగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోబోతుందన్నారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు, స్నానపుగదులు,హాస్టల్ చుట్టు ప్రహరీగోడను నిర్మించేందుకు సంబంధిత శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

సోమవారం దండి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయి 3 నెలలు జైలు జీవితం గడిపిన బలిజేపల్లి లక్ష్మీకాంతకవి మహాత్మాగాంధీ స్ఫూర్తితో సత్యహరిశ్చంద్ర నాటకాన్ని జైల్లోనే రాసారని తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి ఏనుగు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన రచయిత బలిజేపల్లి అని ఆయన అన్నారు. బలిజేపల్లి జయంతి సభ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాజనార్ధనమూర్తి, మల్లాది ఉష, మాణిక్, త్రినాథరావులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

– చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

– శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

న్యూఢిల్లీ, డిసెంబర్25(ఆర్ఎన్ఎ) : దేశవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని రాష్ట్రాల్లో ప్రధాన చర్చిలన్నీ విద్యుద్దీపాలు, ప్రత్యేక అలంకరణలో మెరిసిపోయాయి. క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. మంగళవారం అర్ధరాత్రి గోవా, కేరళలో జరిగిన అర్ధరాత్రి ప్రార్థనలకు జనం భారీగా తరలివచ్చారు. క్రీస్తు పుట్టుకకు సంబంధించిన విశేషాలపై ప్రార్థనల అనంతరం మత పెద్దలు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధాని, ఉపరాష్ట్రపతి సహా కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, సోదరభావం వంటి లక్షణాల్ని పునరుద్ధరించుకోవడానికి క్రిస్మస్ సరైన రోజు అని, అందరికీ సుఖసంతోషాలు కలిగేలా జీసస్ ఆశీర్వదిం చాలని కోరుకుంటున్నామని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు జననం సందర్భంగా ఆయన అందించిన విలువల్ని ఆచరిద్దా మని, ఇతరుల పట్ల కరుణతో వ్యవహరిస్తూ.. శాంతి, సహనం, సామరస్యంతో కూడిన మెరుగైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేద్దామని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు.

పులివెందుల సీఎస్ఐ చర్చిలో సీఎం జగన్ ప్రార్థనలు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గత రెండు రోజులుగా కడప జిల్లాలో పర్యటిస్తున్న సీఎం.. పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుటుంబసభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ, సీఎం సతీమణి వైఎస్ భారతి కూడా క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. జగన్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సీఎం వైఎస్ జగన్, విజయమ్మ కేక్ కట్ చేశారు. అనంతరం న్యూ ఇయర్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రులు ఆదిమూలపు సరేష్, అవంతి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల అనంతరం పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు.

తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలన్నీ విద్యుద్దీపాలతో మెరిసిపోతూ పండగ శోభను సంతరించుకున్నాయి. హైదరాబాద్‌లోనూ క్రిస్మస్ సంబరాలు అంబరాన్నం టాయి. గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జగ్గారెడ్డి తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. నాంపల్లి తెలంగాణ జనసమితి కార్యాలయంలో కోదండరాం ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు జరిగాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా అలంకరించిన ప్రాంతంలో ప్రయాణికులు స్వీయ చిత్రాలు దిగుతూ ఉల్లాసంగా గడిపారు. కూకట్‌పల్లి పినాకిల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌కు చెందిన 50 మంది విద్యార్థులు కలిసి భారీ కేకును తయారు చేశారు. అదేవిధంగా టిడిపి అధినేత చంద్రబాబు నగరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ప్రత్యేక పార్థనలో పాల్గొన్న ఆయన కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచమానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త క్రీస్తు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం. ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గుంటూరు జిల్లా కేంద్రంలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. లోకేశ్ వెంట మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పాస్టర్ల నుంచి ఆశీర్వాదం పొంది.. క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ... క్రీస్తు చూపించిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు. మన కుటుంబంతోపాటు సమాజం అంతా సంతోషంగా ఉండాలని దేవుడిని ప్రార్థించాలని కోరారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే శక్తిని ఏసు మనకిచ్చారని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా పేదవారికి తోచినంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులు అందరూ ఆనందంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని లోకేశ్ ఆకాంక్షించారు. రాజధాని విషయంలో జగన్ ఆలోచన మారాలని.. అమరావతిలో రాజధాని కొనసాగించాలని ఏసును ప్రార్థించినట్లు సక్కా తెలిపారు. కృష్ణా జిల్లాలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి కొడాలి నాని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నెల్లూరులోని సెయింట్ జోసెఫ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. మంత్రి అనిల్ కుమార్ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..

ప్రేమ, శాంతి, సంతోషాలతో కూడిన వెలుగులను ప్రజల జీవితాల్లో నింపేదే క్రిస్మస్ పండగని తెలిపారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే భక్తులకు, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పండగ సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. గుంటూరు, ఫిరంగిపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు పాల్గొన్నారు. విశాఖ పట్నం జగదాంబ జంక్షన్ సెయింట్ అంథోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనలు, క్రైస్తవ భక్తిగీతలతో ప్రార్థన మందిరం కళకళలాడుతుంది. ఈ పార్థనల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియాకు ఉల్లి దిగుమతులు ఆపేసిన టర్కీ

■ మళ్లీ ఉల్లి ధరలకు రెక్కలు?

■ 10 నుంచి 15శాతం ధరలు పెరిగే అవకాశం

■ ఫిబ్రవరిలో మార్కెట్‌లోకి దేశీయ ఉల్లి

■ అప్పటి వరకు ఇబ్బందులు తప్పవంటున్న వ్యాపారులు

న్యూఢిల్లీ, డిసెంబర్25(ఆర్ఎన్ఎ) : మళ్లీ ఉల్లి ధరలకు రెక్కలు రానున్నాయి. 10నుంచి 15శాతం ధరలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. దీనికి కారణం ఇండియాకు ఉల్లి ఎగుమతులు ఆగిపోవటమేనని తెలుస్తుంది. దేశంలో గత కొద్ది రోజుల వరకు ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. ధరలతో కొనడానికే సామాన్య ప్రజలను కన్నీళ్లు పెట్టించిన ఉల్లి. ఇటీవల కాస్త దిగి రావడంతో సామాన్యులు ఊపిరిపీల్చుకుంటున్నారు. అయితే ఈ ఆనందం మళ్లీ ఆవిరయ్యేలా కన్పిస్తోంది. దేశంలో ఉల్లి ధరలను తగ్గించేందుకు భారత్ ప్రభుత్వం టర్కీ నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుంది. కాగా సగం మేర మాత్రమే దిగుమతులు చేసి టర్కీ తరువాత నిలిపివేసింది. దీంతో మళ్లీ ఉల్లి ధరలకు రెక్కలు రానున్నట్లు తెలుస్తుంది.

టర్కీలో ఆందోళనతో..

దేశంలో ఉల్లి దిగుబడి తగ్గిపోవడంతో ఇటీవల ధరలు అమాంతం పెరిగాయి. దీంతో ధరలను నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది కేంద్ర ప్రభుత్వం. దీనిలో భాగంగానే టర్కీ, ఈజిప్టు లాంటి దేశాల నుంచి పెద్ద ఎత్తున ఉల్లి దిగుమతులు చేపట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు భారత్ 7,070 టన్నుల ఉల్లిని దిగుమతి చేసుకోగా.. దీనిలో 50శాతం టర్కీ నుంచి వచ్చిందేనని వ్యాపార వర్గాలు వెల్లడించాయి. అయితే, ఎగుమతుల కారణంగా టర్కీలో కూడా ఉల్లి ధరలు విపరీతంగా పెరిగాయట. దీంతో భారత్‌కు ఉల్లి ఎగుమతులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆ దేశం నిర్ణయించినట్లు తెలుస్తోంది. 'మనలాగే టర్కీ కూడా ధరల నియంత్రణ కోసం ఉల్లి ఎగుమతులను నిలిపివేసిందని మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన హోల్‌సేల్ ఏజెంట్ తెలిపారు. దీంతో ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడే అవకాశముంది. ఎందుకంటే దేశీయంగా పండించిన ఉల్లి ఇప్పుడే మార్కెట్లోకి రాదు. అప్పటిదాకా ధరలు పెరిగే అవకాశమున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఒకసారి దేశీయ దిగుబడులు వచ్చిన తర్వాత ధరలు మళ్లీ అందుబాటులోకి వస్తాయంటున్నారు. ఏదేమైనా సామాన్యులకు 'ఉల్లి'భారం ఇప్పట్లో తప్పేలా కన్పించట్లేదు. అయితే, ఫిబ్రవరిలో ఒకేసారి మార్కెట్లోకి ఉల్లి ఇబ్బడిముబ్బడిగా వచ్చి, ధరలు దిగివస్తాయని, అప్పటివరకూ భారం భరించాల్సిందేనని వ్యాపారులు అంటున్నారు.

సమస్యలపై స్పందించాలి: సిపిఎం

ఆదిలాబాద్,డిసెంబర్25(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఉద్యమంలోను, తరవాత అధికారం చేపట్టిన తరవాత సిఎం కెసిఆర్ అనేకానేక హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాజకీయ పునరేకీకరణతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో రాజకీయ పునరేకీరణ సాగుతోందని అన్నారు. సిపిఎం ఎప్పటికప్పుడు ప్రస్తావించిన అంశాలపై ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికే అధికార పార్టీ ఉలిక్కిపడితే ఎలా అన్నారు. సామాజిక న్యాయం-తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధన కోసం సిపిఎం పోరాడుతోందని అన్నారు. ప్రభుత్వంపై రాష్ట్రంలో వ్యతిరేకత ఎక్కువ అవుతుందన్నారు. జిల్లాలో మూతపడ్డ పరిశ్రమలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుంది

■ 60డివిజన్‌లలో పోటీ చేస్తాం

■ విజయావకాశాలున్న వారికే టికెట్లు

■ ఎఐఎంతో పొత్తు ఉంటుంది

■ 27న మున్సిపల్ ఎన్నికల శంఖారావం పూరిస్తాం

– మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, డిసెంబర్25(ఆర్ఎన్ఎ) : మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుందని, టీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి అని బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

బుధవరాం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. మున్సిపల్ ఎన్నికలకు రెడీగా ఉన్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో వేరే పార్టీ వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా తాము మాత్రమే గెలుస్తామని చెప్పారు. అభివృద్ధి చేసే పార్టీ టీఆర్ఎస్ అని, ఆటంకాలు చేసే పార్టీ బీజేపీ అని ఆయన అన్నారు. ఈసారి ఒక్క బీజేపీ కార్పొరేటర్ ను గెలిపించినా స్థానికంగా జరుగుతున్న పనులన్నింటినీ ఆపుతారని కమలాకర్ అన్నారు.

ఐటీ టవర్ ఓపెన్ కాకుండా ఆపుతారని చెప్పారు. అభివృద్ధి నిరోధకులను ఓడించండని మంత్రి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నే గెలిపించాలని కోరారు. గ్రానైట్ విషయంలో బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతంచేసి ఫేయిలయ్యారని చెప్పారు. ఆర్టీసీ డ్రైవర్ బాబు మృతిని కూడా రాజకీయం చేశారని అన్నారు. ఐటీ టవర్ లో శాఖల ఏర్పాటుకు 18 కంపెనీలు ముందుకు వచ్చాయని కమలాకర్ తెలిపారు. ఈనెల 30న జరగాల్సిన ఐటీ టవర్ ప్రారంభోత్సవం ఎన్నికల కోడ్ వల్ల వాయిదా పడిందని చెప్పారు. అయినా కంపెనీలకు కావాల్సిన సదుపాయాల కల్పన, ఇతర పనులు జరుగుతున్నాయని తెలిపారు. నగరంలో స్మార్ట్ సిటీ పనులుకూడా వేగంగా సాగుతున్నాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ పై పోలీసు కేసులు పెట్టి బీజేపీ నేతలు భయభ్రాంతులకు గురిచేసినా అభివృద్ధి ఆగదని చెప్పారు. 27వ తారీఖున మున్సిపల్ ఎన్నికల శంఖారావం పూరిస్తున్నామని కమలాకర్ తెలిపారు. త్రీమెన్ కమిటీ ద్వారా పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ వ్యతిరేకులకు టికెట్లు ఇవ్వొద్దని త్రీమెన్ కమిటీకి సూచిస్తామని చెప్పారు. ప్రజలు కోరుకునే నీతివంతమైన పాలన అందిస్తామని? ఆశీర్వదించండి టీఆర్ఎస్ కూ ఓటేయాలని కోరారు. పార్టీకి విధేయత, విజయావకాశాలు ఉన్న వారికే మున్సిపల్ టికెట్లు ఇస్తామని చెప్పారు. 60 డివిజన్లలో పోటీ చేస్తామని ఎంఐఎం తో పొత్తు ఉంటుందని అన్నారు. వారికి డిప్యూటీ మేయర్ ఇస్తామాలేదా అనేది తెలువదని మంత్రి కమలాకర్ తెలిపారు.

మంగళహృదయమే ' అమృతధార'

–శ్రీనివాస్ కృషికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశంస.

హైదరాబాద్; డిసెంబర్ :25:మంగళ హృదయంతో చేసే ప్రతీ భగవత్కార్యం విజయం సాధించి జైత్రయాత్రలో ప్రయాణిస్తుందని కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి జి .కిషన్ రెడ్డి అన్నారు.

ప్రముఖ రచయిత, శ్రీశైలదేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అపురూప మంత్రవిశేష గ్రంధం ' అమృతధార'ను ఆదివారం ఉదయం త్యాగరాయగానసభలో ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పురాణపండ శ్రీనివాస్ చేస్తున్న అపూర్వ రచనా,ప్రచురణల ఆధ్యాత్మిక భావజాల కృషి అప్రతిహతంగా సాగుతూ దేశంలోనే అగ్రస్థానానికి చేరుతుండటం తిరుమల శ్రీవారి అనుగ్రహమేనని చెప్పారు.పరమ రహస్యమైన పరమాత్మ పరతత్వాలను తెలుగులో ఘనాఘనంగా అందించడంలో పురాణపండ శ్రీనివాస్ విలక్షణత చాలా ఆకర్షణీయంగా ఉంటుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.సభకు అధ్యక్షత వహించిన త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా వి.ఎస్. జనార్ధన మూర్తి మాట్లాడుతూ తెలుగునాట భక్తి ప్రచురణల, రచనలలో పవిత్ర సొగసును ప్రదర్శించే పురాణపండ శ్రీనివాస్ నిస్వార్థ తను అభినందించారు.అమృతధార తొలిప్ర తిని విఖ్యాత చారిత్రిక నవలా రచయిత ముదిగొండ శివప్రసాద్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆకృతి సుధాకర్ , వై.ఎస్.రామకృష్ణ, కె.రామచంద్రమూర్తి, , నగరప్రముఖులు బండి శ్రీనివాస రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి కవిత